TARAJYOTHI TELUGU DAILY
తారాజ్యోతి
తెలుగుదిన పత్రిక
చీఫ్ ఎడిటర్ : డాక్టర్ జె.బి.ఎల్

మంగళవారం, జూలై 22, 2025 | సంపుటి - 20 | సంచిక 191 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## బెట్టింగ్ యాప్ కేసు
# దర్యాప్తు ముమ్మరం

**రానా, విజయ్ దేవరకొండ, ప్రకాశ్ రాజ్, మంచు లక్ష్మిలకు నోటీసులు**

**విచారణకు రావాలని ఆదేశించి ఇడి**



హైదరాబాద్ : బెట్టింగ్ యాప్ కేసులో ఈడీ అధికారులు సినీ సెలబ్రిటీలకు షాక్ ఇచ్చారు. ఈ కేసులో ముమ్మరంగా విచారణ చేస్తున్న క్రమంలో బెట్టింగ్ యాప్ కేసులో నిందితులుగా ఉన్న 2లో



# ఆదివాసీల ఆందోళనతో దిగొచ్చిన ప్రభుత్వం

జివో 49ని నిలిపివేస్తూ సిఎం రేవంత్ నిర్ణయం

సిఎంను కలసిన మంత్రి సీతక్క తదితరులు

హైదరాబాద్ :

ఆదిలాబాద్ జిల్లాలో కుమురం భీం కన్జర్వేషన్ కారిడార్ కోసం ఇచ్చిన జీవో 49ని రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేసింది. ఆదివాసీల అనుమానాలు, ఆందోళనల నేపథ్యంలో జీవో 49 నిలిపివేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. తడోబా –టైగర్ రిజర్వ్, కవ్వాల్ –టైగర్ రిజర్వ్‌లను కలుపుతూ మధ్యలో ఉన్న ప్రాంతంలో కుమురంభీం కన్జర్వేషన్ కారిడార్ ఏర్పాటు– చేస్తూ గత నెల 30న ప్రభుత్వం జీవో 49 విడుదల చేసింది. ఆసిఫాబాద్, కెరమెరి, రెబ్బెన, తిర్యాణి, కాగజ్‌నగర్, సిర్పూర్, కర్జెల్లి, బెజ్జూర్, పెంచికల్‌పేట్ రేంజ్‌లలో లక్షా 49 వేల హెక్టార్లను టైగర్ రిజర్వులోకి మారుస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. అయితే, జీవో 49ను రద్దు చేయాలని ఆదివాసీ ప్రజలతో పాటు– మంత్రి సీతక్క, ఆదివాసీ ఎమ్మెల్యేలు కోరారు. మంత్రి సీతక్క, ఆదిలాబాద్ జిల్లా ఇంఛార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ వివిధ అంశాలు చర్చించి.. జీవో 49 అమలును నిలిపివేయాలని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో జీవో 49ను నిలిపివేస్తూ ప్రభుత్వం సోమవారం మెమో జారీ చేసింది. మంత్రి సీతక్క, ఆదివాసీ ఎమ్మెల్యేలు, నేతలు సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఇదిలావుంటే జీవోకు నిరసనగా జిల్లా బంద్‌ను కూడా నిర్వహించారు. పెద్ద ఎత్తున నిరసనలు రావడంతో సిఎం కూడా సానుకూలంగా స్పందించారు.

## భారీ వర్షాల నేపథ్యంలో
# అప్రమత్తంగా ఉండండి

ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలి

అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలి

హైదరాబాద్‌లో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడండి


అంటువ్యాధులు ప్రబలకుండా గిరిజన ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి

యూరియా కొరత లేకున్నా కొందరు అసత్య ప్రచారాలు

25 నుంచి కొత్త రేషన్ కార్డుల పంపిణీకి చర్యలు

కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్ రెడ్డి

**భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్లను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అన్ని విభాగాల అధికారులను అప్రమత్తం చేయాలని వారికి సూచించారు. సోమవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో అన్ని జిల్లాల కలెక్టర్లతో సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జూన్ నుంచి ఇప్పటి వరకు 21 శాతం వర్షపాతం నమోదు అయ్యిందని.. ఇది తక్కువ వర్షపాతమని సీఎం పేర్కొన్నారు. అయితే గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయని.. అన్ని విభాగాలను అప్రమత్తం చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని ఆదేశించారు.భారీ వర్షాల నేపథ్యంలో హైదరాబాద్ నగరంలో ఇప్పటికే 150 బృందాలను ఏర్పాటు– చేశామని ముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. వాతావరణ సూచనలకు అనుగుణంగా కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి సమన్వయం చేసుకుని ముందుగానే బృందాలను పంపిస్తున్నామని చెప్పారు. పోలీస్ కమిషనరేట్లల్లోని ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో ఉండాలని ఆదేశించారు.**



హైదరాబాద్ :

హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో పని చేయాలని సూచించారు. జిల్లాల్లో పిడుగుపాటు– కారణంగా జరిగే నష్టాల వివరాలు నమోదు చేయాలని వారికి వివరించారు. గిరిజనులు అంటువ్యాధుల బారిన పడకుండా ఐటీడీఏ ప్రాంతాల అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటు–లో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే పశువులకు సంబంధించి వెటర్నరీ విభాగం సైతం అప్రమత్తంగా ఉండాలని హుకుం జారీ చేశారు. ఆ క్రమంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్లను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అజాగ్రత్తగా ఉంటే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు. మిగతా 2లో



## అత్యాధునికంగా ఖమ్మం మార్కెట్ అభివృద్ధి

**పనులను పరిశీలించిన మంత్రి తుమ్మల**

ఖమ్మం :

రాష్ట్రంలో ఖమ్మం మార్కెట్‌ను మోడల్ మార్కెటింగ్‌గా తీర్చిదిద్దనున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. నాణ్యతలో రాజీ పడకుండా పనులు చేయాలని అధికారులకు ఆదేశించారు. ఖమ్మం వ్యవసాయ మార్కెట్ ఆధునికీకరణ పనులను పరిశీలించారు. 2లో

# 42శాతం రిజర్వేషన్లపై కాంగ్రెస్ మోసం

సాధ్యం కాదని తెలిసీ బిసీ ఓట్ల రాజకీయం

రిజర్వేషన్లను తొమ్మిదో షెడ్యూల్‌లో ఎలా పెడతారు

ఢిల్లీలో మీడియా సమావేశంలో బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు



న్యూఢిల్లీ :

బీసీ రిజర్వేషన్ల విషయంలో కేంద్ర ప్రభుత్వం, భాజపాపై నిందలు వేస్తే ఊరుకోబోమని ఆ పార్టీ తెలంగాణ అధ్యక్షుడు రామచంద్రరావు అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని మోసం చేశారని.. సాధ్యం కాదని తెలిసినా బిల్లు తీసుకొచ్చారని విమర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధ్యం కాదని తెలిసినా.. ఓటు– బ్యాంకు పాలిటిక్స్ కోసం మోసం చేస్తున్నారని మండిపడ్డారు. దిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో రామచంద్రరావు మాట్లాడారు. అసాధ్యమైన పనిని కేంద్రంపైకి నెట్టివేస్తున్నారన్నారు. భాజపా, కేంద్ర ప్రభుత్వంపై నిందలు వస్తే ఊరుకోం. మీకు న్యాయ సలహాదారులు లేరా?ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్ తీసివేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలి. ముస్లింలకు ఇచ్చినవి రాజకీయ రిజర్వేషన్లు.. అందుకే వ్యతిరేకిస్తున్నాం. 42 శాతం బీసీ రిజర్వేషన్లను తొమ్మిదో షెడ్యూల్‌లోకి తీసుకురాలేం. దానికి సుప్రీంకోర్టు అనుమతించదు. తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చాలని అసెంబ్లీలో ఎందుకు చెప్పలేదని రామచంద్రరావు ప్రశ్నించారు. పార్టీని ఎలా నడిపించాలనే విషయంపై పెద్దల మార్గదర్శనం తీసుకునేందుకు ఢిల్లీకి వచ్చానని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రామచందర్ రావు అన్నారు. మిగతా 2లో

## నిష్పక్షపాతంగా అహ్మదాబాద్ విమాన ప్రమాద దర్యాప్తు

తుది నివేదికలో పూర్తి వివరాలు వెల్లడవుతాయి

విదేశీ మీడియా తప్పుడు ప్రచారాలు నమ్మవద్దు

లోక్‌సభలో మంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడి




2

## కేరళ మాజీ సిఎం విఎస్ అచ్యుతానందన్ కన్నుమూత

101 ఏళ్ల వయసులో గుండెపోటుతో మృతి

సిపిఎం ఏర్పాటు, ఉద్యమాల్లో కీలక భూమిక

భూస్వాములపై పోరాటంలో అలుపెరగని నేతగా గుర్తింపు



తిరువనంతపురం :

కమ్యూనిస్టు కురువృద్ధుడు, కేరళ మాజీ ముఖ్యమంత్రి వి.ఎస్.అచ్యుతానందన్ (101) కన్నుమూశారు. గత నెల 23న గుండెపోటుతో ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేరగా.. ఆయన ఆరోగ్య పరిస్థితి మరింతగా క్షీణించడంతో సోమవారం తుదిశ్వాస విడిచారు. 2006 నుంచి 2011 వరకు ఆయన కేరళకు సీఎంగా పనిచేసారు. అవిభక్త వామపక్ష పార్టీలో చీలిక తర్వాత సీపీఎంను స్థాపించిన వ్యక్తుల్లో అచ్యుతానందన్ కూడా ఒకరు. 2లో

# పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు

లోక్‌సభలో నినాదాలతో తొలిరోజు వాయిదా

రాజ్యసభలో నలుగురు కొత్త సభ్యుల ప్రమాణం



పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఉదయం 11 గంటలకు లోక్‌సభ, రాజ్యసభ సమావేశమయ్యాయి. తొలుత పహల్గాం ఉగ్రదాడి, ఎయిరిండియా విమాన ప్రమాద మృతులకు ఉభయ సభలు నివాళులర్పించాయి. రాజ్యసభలో కొత్తగా ఎంపికైన నలుగురు ఎంపీలు ప్రమాణస్వీకారం చేశారు. అటు– లోక్‌సభలో విపక్షాలు నిరసనకు దిగాయి.

న్యూఢిల్లీ :

ఆపరేషన్ సిందూర్'తో పాటు పలు అంశాలపై చర్చకు పట్టుబడుతూ లోక్‌సభలో విపక్షాలు ఆందోళన చేపట్టాయి. తామిచ్చిన వాయిదా తీర్మానాలపై చర్చించాలని పట్టుబట్టాయి. అయితే ప్రశ్నోత్తరాలు కొనసాగుతున్నాయి, మీరు చర్చక్రమంలో వస్తే సమాధానం ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పీకర్ ప్రకటించారు. పోడియంలోకి రావడం, నిలబడి నినాదాలు చేయడం తగదని అన్నారు. వారి నినాదాల నడుమ స్పీకర్ ఓం బిర్లా ప్రశ్నోత్తరాలను చేపట్టారు. ప్రతిపక్ష ఎంపీలు నిరసన విరమించాలని సభాపతి పలుమార్లు విజ్ఞప్తి చేశారు. 2లో

## ఆపరేషన్ సిందూర్‌పై చర్చించాలి

ట్రంప్ వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలి

రాజ్యసభలో విపక్షనేత ఖర్గే డిమాండ్

న్యూఢిల్లీ : వర్షాకాల పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఉభయ సభల కార్యకలాపాలు ప్రారంభమయ్యాయి. ఈ క్రమంలో రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే ఇటీవలి మిగతా 2లో




# విజయోత్సవ వేళ పార్లమెంట్ సమావేశాలు

ఉగ్రవాదం, నక్సలిజం నుంచి విముక్తి

ఆపరేషన్ సిందూర్‌తో పాక్ ఉగ్రమూకల ధ్వంసం

మైన సైనిక శక్తిని ప్రపంచం గుర్తించింది

అంతరిక్షంలో త్రివరణ పతాకం ఎగరేసిన శుభాంశు శుక్లా

పార్లమెంట్ ముందు మీడియాతో ప్రధాని మోడీ

న్యూఢిల్లీ :

స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి భారతదేశం ఉగ్రవాదం, నక్సలిజం వంటి సమస్యలను ఎదుర్కొంటోందని ప్రధాని మోడీ అన్నారు. నేడు నక్సలిజం, మావోయిజం ప్రభావం వేగంగా తగ్గుతోందని చెప్పారు. దేశ భద్రతా దళాలు ఉత్సాహంతో విజయం వైపు పయనిస్తు న్నాయని, వందలాది జిల్లాలు నక్సలిజం ప్రభావం నుంచి విముక్తి పొందాయని ఆయన తెలిపారు. గతంలో రెడ్ కారిడార్‌గా పిలిచే ప్రాంతాలు ఇప్పుడు గ్రీన్ జోన్‌లుగా మారుతున్నాయని, ఇది దేశ ఉజ్వల భవిష్యత్తుకు నిదర్శనమని ఆయన అన్నారు. 2లో

## ఆపరేషన్ సిందూర్‌పై 16 గంటల చర్చ

లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ప్రకటన


2

## లోక్‌సభలో గొంతు నొక్కారు

మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదు

ఏక పక్షంగా సమావేశాలు తీరు

విపక్షనేత రాహుల్ గాంధీ ఆరోపణ



న్యూఢిల్లీ : లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా ఉన్న తనకు లోక్‌సభ సమావేశాల్లో మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. పార్లమెంట్ సమావేశాల్లో అధికార పక్షం సభ్యులు

# పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు

అయినప్పటికీ వారు వినిపించుకోకపోవడంతో సభను మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత పార్లమెంటు సమావేశాలు జరగడం ఇదే తొలిసారి. ఆగస్టు 21 వరకు 21 రోజుల పాటు జరగనున్నాయి. ఈ సమావేశాల్లో ఆపరేషన్ సిందూర్ సహా అనేక అంశాలపై ప్రశ్నల్ని సంధించడానికి విపక్షాలు మూకుమ్మడిగా సిద్ధమయ్యాయి. తాము లేవనెత్తే అంశాలపై ప్రధాని స్పందించాల్సిందేనని డిమాండ్ చేస్తున్నాయి. అయితే, పార్లమెంటు- నియమాలు, సంప్రదాయాలకు అనుగుణంగా 'ఆపరేషన్ సిందూర్' సహా అన్ని అంశాలు చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఇప్పటికే స్పష్టం చేశారు.

## బెట్టింగ్ యాప్ కేసు దర్యాప్తు ముమ్మరం

సినీ సెలబ్రెటీలకు సోమవారం నోటీసులు జారీ చేశారు. ఇప్పటికే పలువురిని పోలీసులు విచారించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో దగ్గుబాటి రానా, ప్రకాష్‌రాజ్, విజయ్ దేవరకొండ, మంచు లక్ష్మీప్రసన్న విచారణకి హాజరవ్వాలని ఈడీ అధికారులు నోటీసులు పంపించారు. జులై 23న దగ్గుబాటి రానా, జులై30న ప్రకాష్‌రాజ్, ఆగస్ట్6న విజయ్ దేవరకొండ, ఆగస్ట్ 13న మంచు లక్ష్మీప్రసన్న విచారణకి హాజరవ్వాలని నోటీసులో తెలిపారు. విదేశీ బెట్టింగ్ యాప్‌లను వీరు ప్రమోట్ చేసినట్లు- ఈడీ అధికారులు గుర్తించారు. ఈ క్రమంలో వీరిని మనీ లాండరింగ్ కోణంలో ఈడీ అధికారులు విచారణ చేయనున్నట్లు- తెలుస్తోంది. బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసినందుకు ఆయా కంపెనీల నుంచి సినీ సెలబ్రెటీలకు నగదు ఎక్కడి నుంచి వచ్చిందనే విషయంపై విచారణ చేయనున్నారు. ఇప్పటికే హైదరాబాద్, సైబరాబాద్ పోలీసులు వీరిపై కేసులు నమోదు చేశారు. ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ఈడీ అధికారులు కేసు నమోదు చేశారు. సినీ సెలబ్రెటీలు బెట్టింగ్ యాప్‌లని ప్రమోట్ చేయడంతోనే పలువురు ఆకర్షితులు అయ్యారని ఈడీ అధికారులు, పోలీసులు చెబుతున్నారు. బెట్టింగ్ యాప్‌లలో పెట్టుబడి పెట్టి అమాయకులు మోసపోయినట్లు అధికారులకి ఫిర్యాదులు అందాయి. ఈ క్రమంలో ఈడీ అధికారులు, పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు జరుపుతున్నారు. ఎంతోమంది బెట్టింగ్ యాప్‌ల బారిన పడి ఆత్మహత్యలు చేసుకోవడంతో ఈడీ అధికారులు, పోలీసులు ఈ కేసుని సీరియస్‌గా తీసుకుని విచారణ జరుపుతున్నారు.

## ఆపరేషన్ సిందూర్‌పై చర్చించాలి

భారత్-పాకిస్తాన్ సంఘర్షణ సమయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన శాంతి ఒప్పందం వాదనలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఏప్రిల్ 22న జరిగిన పెహల్గామ్ దాడి గురించి మాట్లాడుతూ, ఖర్గే ఆందోళన వ్యక్తం చేశారు. ఈ దాడి జరిగి నెలలు గడిచినా, ఆ ఉగ్రవాదులను ఇప్పటి వరకు పట్టుకోలేదు, వారి గురించి సమాచారం కూడా లేదన్నారు. మా పార్టీ మాత్రమే కాదు, అన్ని పార్టీలు దేశాన్ని బలోపేతం చేయడానికి, సైన్యానికి ధైర్యం నింపడానికి మద్దతు ఇస్తున్నట్లు- తెలిపారు. కానీ, ఇప్పుడు అసలు పెహల్గామ్ దాడి జరిగిన దాని గురించి స్పష్టమైన సమాచారం కావాలని ఖర్గే డిమాండ్ చేశారు. ఇం-టె-లిజెన్స్ విషయంలో లోపం జరిగిందని లెఫ్టినెంట్ గవర్నర్ చెప్పారు. ఆ క్రమంలో ఆపరేషన్ సిందూర్ గురించి ప్రభుత్వం ప్రపంచానికి, భారత ప్రజలకు చెప్పింది. కానీ, ఆ తర్వాత ఏమైంది, ఏం జరిగిందో సమాచారం ఇవ్వాలని ఖర్గే కోరారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్, భారత్-పాకిస్తాన్ మధ్య శాంతి ఒప్పందం కుదిరిందని 24 సార్లు పేర్కొన్నారని ఖర్గే గుర్తు చేశారు. ట్రంప్ ఈ విషయాన్ని ఎందుకు చెబుతున్నారు? శాంతి ఒప్పందం జరిగిందా? ఒకవేళ జరిగితే, దాని వివరాలు ఏంటి? ప్రభుత్వం ఈ విషయంలో స్పష్టత ఇవ్వాలన్నారు. దేశ ప్రజలకు, పార్లమెంటుకు సమాచారం అందించడం ప్రభుత్వం బాధ్యత అని ఈ సందర్భంగా ఖర్గే గుర్తు చేశారు. ఈ దాడి వెనుక ఉన్న ఉగ్రవాదులను పట్టుకోవడంలో జాప్యం జరగడం, ఇం-టె-లిజెన్స్ వైఫల్యం గురించి ఖర్గే ఆందోళన వ్యక్తం చేశారు. మన సైన్యం ధైర్యంగా పోరాడుతోంది. కానీ, ఇటు-వంటి సంఘటనలు మన భద్రతా వ్యవస్థలోని లోపాలను బయటపెడుతున్నాయి. ప్రభుత్వం ఈ విషయంలో చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.విపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే చేసిన వ్యాఖ్యలకు ప్రతిస్పందనగా ప్రభుత్వం మాట్లాడేందుకు సిద్ధంగా ఉందని, అన్ని వివరాలనూ దేశ ప్రజలకు తెలియజేస్తామని బీజేపీ నేత, రాజ్యసభలో లీడర్ ఆఫ్ ది హౌస్ జేపీ నడ్డా స్పష్టం చేశారు. అయితే ప్రభుత్వం ఈ ప్రశ్నలకు ఎలా సమాధానం ఇస్తుంది, ఏంటనేది ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది.

## ఆపరేషన్ సిందూర్‌పై 16 గంటల చర్చ

న్యూఢిల్లీ : పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. మొదటి రోజే హాట్‌హాట్‌గా సమావేశాలు మొదలయ్యాయి. ఆపరేషన్ సిందూర్, బీహార్ ఎన్నికల పక్రియ, పలు అంశాలపై విపక్ష పార్టీలు ఆందోళన చేపట్టాయి. దీంతో పలుమార్లు ఉభయ సభలు వాయిదా పడ్డాయి. తొలి రోజంతా వాయిదాల పర్వమే కొనసాగింది. పహల్గామ్ ఉగ్ర దాడి, ఆపరేషన్ సిందూర్‌పై చర్చించాలని పార్లమెంట్ ఉభయ సభల్లో కాంగ్రెస్ వాయిదా తీర్మానం ఇచ్చింది. ఆపరేషన్ సిందూర్‌పై చర్చ జరగాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేయడంతో పాటు- పాకిస్థాన్‌తో కాల్పుల విరమణకు మధ్యవర్తిత్వం వహించినట్లు- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పదే పదే చెప్పడంపై సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశాయి. అయితే చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపింది. అయినా కూడా ఆందోళనలు జరగడంతో సభ వాయిదాలు పడింది. తాజాగా ఆపరేషన్ సిందూర్‌పై చర్చకు స్పీకర్ ఓం బిర్లా సమయం కేటాయించారు. 16 గంటల పాటు- చర్చకు అనుమతిచ్చారు. లోక్‌సభలో 16 గంటలు, రాజ్యసభలో తొమ్మిది గంటలు చర్చించనున్నారు. అలాగే కొత్త పన్ను బిల్లుకు 12 గంటల సమయం కేటాయించారు. రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లిఖార్జున ఖర్గే మాట్లాడుతూ.. పహల్గామ్‌లో దాడి చేసిన ఉగ్రవాదుల్ని ఎందుకు అరెస్ట్ చేయలేదని నిలదీశారు. కాల్పుల విరమణకు మధ్వర్తిత్వం వహించింది తానేనని పదే పదే ట్రంప్ ఎందుకు చెబుతున్నారని ప్రశ్నించారు. ఇం-టె-లిజెన్స్ వైఫల్యం జరిగిందని లెఫ్టినెంట్ గవర్నర్ ప్రకటన చేశారని గుర్తుచేశారు. ఇక ప్రతిపక్షాల సహకారం కోరుతూ ఆపరేషన్ సిందూర్ గురించి చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. ఏ అంశం నుంచి కూడా ప్రభుత్వం దూరంగా ఉండదని చెప్పారు.

## అత్యాధునికంగా ఖమ్మం మార్కెట్ అభివృద్ధి

ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..రూ.150 కోట్లతో ఖమ్మం వ్యవసాయ మార్కెట్ ఆధునికీకరణ పనులు చేపట్టారు. మార్కెట్ చుట్టూ 6 గేట్లు ఏర్పాటు- చేయాలని తుమ్మల అధికారులకు సూచించారు. ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో అన్ని వసతులూ ఏర్పాటు- చేస్తున్నామని, సంక్రాంతి నాటికి మార్కెట్ పనులు పూర్తి చేస్తామని తెలియజేశారు. మార్కెట్ విస్తరణలో స్థలాలు కోల్పోయిన వారికి స్థలాలు ఇస్తామని, మార్కెట్ చుట్టూ ఆహ్లాదకరమైన పరిస్థితి ఉండేలా చూస్తామని తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## ఎపి లిక్కర్ కేసులో కీలక పరిణామం

### ఎంపి మిథున్ రెడ్డిని అరెస్ట్ చేసిన సిట్

విజయవాడ : ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డి అరెస్ట్ అయ్యారు. మిథున్‌రెడ్డికి నోటీసులు ఇచ్చి అరెస్ట్ చేశారు పోలీసులు. అరెస్ట్‌పై ఎంపీ కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చిన సిట్ అధికారులు.. కోర్టుకు హాజరుపరిచే అంశంపై నిర్ణయం తీసుకోనున్నారు. ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో మిథున్‌రెడ్డి ఏ-4 నిందితుడిగా ఉన్నారు. కాగా, ఈ కేసుకు సంబంధించి సిట్ అధికారులు శనివారం మిథున్ రెడ్డిని విచారణకు పిలిచి దాదాపు ఐదు గంటలకు పైగా విచారించారు. డొల్ల కంపెనీల నుంచి అంతిమ లబ్ధిదారునికి ముడుపులు చేర్చడంపై మిథున్ రెడ్డిని ఎక్కువగా ప్రశ్నించినట్లు- తెలుస్తోంది. మిథున్‌రెడ్డి విచారణ ఈ కేసులో కీలకంగా భావిస్తున్న పోలీసులు.. లిక్కర్ కేసు ప్రాథమిక చార్జ్‌షీట్లను కోర్టుకు తీసుకెళ్లారు. 300 పేజీలతో కూడిన ఈ చార్జ్‌షీట్‌లో 100కు పైగా నివేదికలు పొందిపరిచినట్టు- సమాచారం. రూ.62 కోట్లు- సీజ్ చేసినట్టు- సిట్ అధికారులు చార్జ్‌షీట్‌లో పేర్కొన్నట్టు- తెలుస్తోంది. ఈ కేసుకు సంబంధించి ఇప్పటివరకూ 268 మంది సాక్షులను సిట్ విచారించినట్లు- తెలుస్తోంది. ఇలా ఉండగా, ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కాం కేసుకు సంబంధించి, 2019-2024 మధ్య -ూఈ ప్రభుత్వ హయాంలో జరిగిన రూ. 3,200 కోట్ల అక్రమాలకు స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ ఎంపీ మిథున్ రెడ్డితో కలిపి ఇప్పటి వరకు 12 మంది అరెస్ట్ చేసింది.

## విజయోత్సవ వేళ పార్లమెంట్ సమావేశాలు

బాంబులు, తుపాకుల ముందు భారత రాజ్యాంగం విజయం సాధిస్తోందని ఆయన ఉద్ఘాటించారు. దేశ భద్రత, సైనిక శక్తి, ఆర్థిక వ్యవస్థ, సైన్స్ అండ్ టెక్నాలజీ, వ్యవసాయ రంగంలో జరుగుతున్న అభివృద్ధిని గురించి ఆయన మాట్లాడారు. పార్లమెట్ సమావేశాలను పురస్కరించుకుని ఆయన పార్లమెంట్ ముందు మీడియాతో మాట్లాడారు. వర్షాకాలం సమావేశాలకు మీ అందరికీ స్వాగతం అని ప్రధాన మంత్రి మోదీ అన్నారు. ఈ సమావేశం దేశానికి గర్వకారణమైన విజయోత్సవంగా ఆయన అభివర్ణించారు. మోదీ తన ప్రసంగంలో దేశం ఎదుర్కొంటున్న హింసాత్మక ఘటనల గురించి మాట్లాడారు. ప్రధాని మోదీ భారత సైనిక శక్తి గురించి మాట్లాడుతూ, దేశం సైనిక రంగంలో గొప్ప పురోగతి సాధిస్తోందని తెలిపారు. సైనిక రంగంలో పరిశోధన, తయారీ, మేక్ ఇన్ ఇండియా ఆయుధాల ఉత్పత్తి బలపడుతోందన్నారు. ఇది యువతకు కొత్త ఉపాధి అవకాశాలను సృష్టిస్తోందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఆపరేషన్ సిందూర్‌లో భారత సైన్యం 100 శాతం లక్ష్యాలను సాధించిందని, కేవలం 22 నిమిషాల్లోనే శత్రువుల ఇళ్లలోకి వెళ్లి వారి స్థావరాలను నాశనం చేసిందని పేర్కొన్నారు. ఈ విజయం దేశానికి గర్వకారణమని మోదీ అన్నారు. సైన్స్, టెక్నాలజీ రంగంలో భారతదేశం సాధిస్తున్న విజయాల గురించి మోదీ మాట్లాడారు. ఈ రంగంలో దేశం కొత్త ఉత్సాహంతో ముందుకు సాగుతోందని, అంతరిక్ష రంగంలో భారత్ కొత్త శిఖరాలను అధిరోహిస్తోందని ఆయన తెలిపారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో భారత త్రివర్ణ పతాకం ఎగిరిన సందర్భాన్ని ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ క్షణం దేశ ప్రజలందరికీ గర్వకారణమని, పార్లమెంట్ లోక్‌సభ, రాజ్యసభ రెండూ ఒకే సమయంలో ఈ విజయాన్ని కొనియాడాయని మోదీ అన్నారు. ఈ విజయాలు భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలకు ప్రేరణగా నిలుస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. దేశంలో వాతావరణం చాలా బాగా అభివృద్ధి చెందుతోందన్నారు. వ్యవసాయ రంగంలో అభివృద్ధిని కూడా ప్రస్తావించారు. ఈ ఏడాది వర్షాకాలం వ్యవసాయానికి అనుకూలంగా ఉందని, నీటి నిల్వలు గత దశాబ్దంతో పోలిస్తే దాదాపు మూడు రెట్లు- పెరిగాయని తెలిపారు. ఇది రైతుల ఆర్థిక వ్యవస్థ, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటు-ందని ఆయన చెప్పారు. ఈ అభివృద్ధి దేశ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుందని మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ వర్షాకాల సమావేశాన్ని ప్రధాని మోదీ జాతీయ గర్వంతో నిండిన విజయోత్సవ సమావేశంగా అభివర్ణించారు. ఈ వర్షాకాల సమావేశాలు ఫలప్రదం కావాలని ఆకాక్షించారు. ఈ సందర్భంగా భారత వ్యోమగామి శుభాంశు శుక్లా రోదసి యాత్ర, 'ఆపరేషన్ సిందూర్' గురించి ప్రధాని ప్రస్తావించారు. ఆపరేషన్ సిందూర్‌లో మన దేశ సైనికుల సత్తా చూశాం. అందులో వందశాతం లక్ష్యాలను సాధించాం. కచ్చితమైన లక్ష్యంతో కేవలం 22 నిమిషాల్లోనే ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేశాం. ఈ ఆపరేషన్‌తో మేడిన్ ఇండియా సైనిక సామర్థ్యం, గొప్పతనం ఏంటో ప్రపంచం చూసింది. ఈ మధ్య కాలంలో నేను ఎవరిని కలిసినా మేడిన్ ఇండియా ఆయుధాల గురించే మాట్లాడు తున్నారు. మన ఆయుధాలపై ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి పెరుగుతోంది దేశ ప్రగతి కోసం అందరూ కలిసి నడవాల్సిన సమయమిది. ఉగ్రవాదం, నక్సలిజాన్ని తుదముట్టించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. మావోయిస్టు ప్రభావిత జిల్లాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని మోదీ వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్‌పై మన ఎంపీలు ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో పర్యటించి వివరించారని ప్రధాని గుర్తు చేశారు. పాక్ దుష్ట చర్యలను అంతర్జాతీయ సమాజం ముందు ఎండగట్టారని అన్నారు. తుపాకులు, బాంబుల ముందు మన రాజ్యాంగం బలంగా నిలబడిందని తెలిపారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లో ఆపరేషన్ సిందూర్ విజయాన్ని వేడుక చేసుకోవాలన్నారు. దేశ ప్రయోజనాలకు సంబంధించిన విషయాల్లో ఐక్యత చాలా అవసరమని.. ఎంపీలు, రాజకీయ పార్టీలకు పిలుపునిచ్చారు. ఈ పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు దేశానికి చాలా గర్వకారణంగా నిలవబోతున్నాయి. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో మన మువ్వనన్నెల జెండా ఎగరడం దేశ ప్రజలందరికీ గర్వకారణం. అంతరిక్ష యాత్రలో ఇదో ప్రేరణ. ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తుందని మోదీ ప్రశంసించారు. దేశవ్యాప్తంగా వర్షాలు బాగా కురుస్తున్నాయని, ఇది రైతులకు లాభదాయకమని ప్రధాని ఆనందం వ్యక్తం చేశారు. రైతుల జీవితాలు, ఆర్థిక వ్యవస్థ వర్షాలపై ఆధార పడ్డాయని తెలిపారు. ఈసారి పడిన వర్షాలు వ్యవసాయానికి ఊతమిస్తాయి. రైతుల జీవితాలు, ఆర్థిక వ్యవస్థ వర్షాలపై ఆధారపడి ఉన్నాయి. ఈ వర్షాకాల సమావేశాలు ఫలప్రదం కావాలని కోరుకుంటున్నానని అన్నారు. అంతరిక్షంలో కొత్త చరిత్ర సృష్టించామని.. ఐఎస్ఎస్ లో మువ్వన్నెల జెండా ఎగరడం దేశ ప్రజలకు గర్వకారణం అని అన్నారు. భారత సైనిక పాటవాలను ప్రపంచ దేశాలు ప్రత్యక్షంగా చూసాయి. పహల్గాం ఊచకోతను చూసి ప్రపంచ దేశాలు నివ్వెరపోయాయని, పాక్ నిజస్వరూపాన్ని ఎంపీల బృందం ప్రపంచ దేశాలకు వివరించిందన్నారు. పార్టీలకు అతీతంగా పలు పార్టీలు, పలు రాష్ట్రాల ప్రతినిధులు దేశహితం కోసం పని చేశారు.. వివిధ దేశాల్లో పర్యటించి పాక్ ఉగ్రవాదంపై ఎంపీలు ప్రచారం చేసారని, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత్ ది మూడో స్థానమని అన్నారు. 25 కోట్ల మందిని దారిద్య రేఖ నుంచి బయటకు తీసుకొచ్చామని మోడీ వ్యాఖ్యానించారు.

## నిష్పక్షపాతంగా అహ్మదాబాద్ విమాన ప్రమాద దర్యాప్తు

న్యూఢిల్లీ : ఇటీవల జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై నిష్పక్షపాతంగా దర్యాప్తు సాగుతోందని కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. విదేశీ మీడియా కావాలనే ప్రమాదంపై అనుచిత వార్తలు ప్రచారం చేస్తోందని అన్నారు. లోక్‌సభలో ప్రతిపక్షాలు ప్రశ్నించిన నేపథ్యంలో.. అందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమానం ప్రమాదంపై దర్యాప్తు అంతర్జాతీయ ప్రోటోకాల్‌లకు అనుగుణంగా జరుగుతోందని ఆయన తెలిపారు. ఈ దర్యాప్తును ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బోర్డ్ నిర్వహిస్తోందన్నారు. ప్రమాదం ఎలా, ఎందుకు జరిగిందనే దానిపై సమగ్ర దర్యాప్తు కొనసాగుతోందని, తుది నివేదికలో పూర్తి వివరాలు వెల్లడవుతాయని మంత్రి అన్నారు. మొదటి దశ దర్యాప్తు ఇప్పటికే పూర్తయింది. ఈ దశలో ప్రాథమిక నివేదికను విడుదల చేసింది. విమానంలోని బ్లాక్ బాక్స్‌కు కొంత నష్టం జరిగినట్లు- తెలిసింది. సాధారణంగా, బ్లాక్ బాక్స్‌కు నష్టం జరిగినప్పుడు దానిని విశ్లేషణ కోసం తయారీదారుకు పంపడం ఆనవాయితీ. అయితే, ఈ సారి భారతదేశంలోనే మొదటిసారిగా బ్లాక్ బాక్స్ డీకోడింగ్ పక్రియ విజయవంతంగా జరిగిందని మంత్రి రామ్ మోహన్ నాయుడు వెల్లడించారు. ఇది భారతదేశ పౌర విమానయాన రంగంలో ఒక ముఖ్యమైన విజయంగా ఆయన అభివర్ణించారు. దర్యాప్తు పక్రియలో నిష్పాక్షికతను మంత్రి సమర్థించారు. కొన్ని విదేశీ మీడియా సంస్థలు ఈ ప్రమాదంపై తమ సొంత కథనాలను రూపొందించి తప్పుడు ప్రచారం చేస్తున్నాయన్నారు. అలాంటి కథనాలను తాను గమనించానని, వాటిని నమ్మొద్దన్నారు. ఈ సందర్భంగా, ఎయిర్ ఇండియా లేదా బోయింగ్ వంటి సంస్థలకు మద్దతు ఇవ్వడం కాదని, తమ లక్ష్యం కేవలం సత్యాన్ని వెలికితీసేందుకేనని రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. దర్యాప్తు పక్రియను అందరూ గౌరవించాలని, నిజమైన సమాచారం తుది నివేదిక ద్వారా బయటకు వస్తుందని ఆయన వెల్లడించారు. ఇలాంటి విమాన ప్రమాద దర్యాప్తులు అంతర్జాతీయంగా ఒక నిర్దిష్ట పక్రియను అనుసరిస్తాయని మంత్రి వివరించారు. భారతదేశం కూడా ఈ అంతర్జాతీయ ప్రమాణాలకు కట్టుబడి ఉందని, ఈ దర్యాప్తు ఆ దిశగా సాగుతోందని ఆయన పేర్కొన్నారు. ప్రమాద కారణాలను గుర్తించేందుకు సమగ్ర విశ్లేషణ జరుగుతోందని, తుది నివేదికలో అన్ని వివరాలు స్పష్టమవుతాయని ఆయన హామీ ఇచ్చారు. ఈ విషయంపై లోక్‌సభలో జరిగిన చర్చల సందర్భంగా, కార్యకలాపాలు మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా పడ్డాయి.



## భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండండి

ప్రతీరోజు జిల్లా కలెక్టర్ల కార్యాచరణకు సంబంధించి ప్రభుత్వానికి పూర్తి నివేదికను అందించాలని సీఎస్ రామకృష్ణారావును ఈ సందర్భంగా సిఎం ఆదేశించారు. భారీ వర్షాలను దృష్టిలో పెట్టుకుని.. సాగునీటికి సంబంధించి వాటర్ మేనేజ్‌మెంట్ ఉండాలని సీఎం రేవంత్ రెడ్డిగ అభిప్రాయపడ్డారు. 2 కోట్ల 85 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి చేయడం ద్వారా దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్ స్థానంలో నిలిచిందని ఆయన గుర్తు చేశారు. యూరియా స్టాక్‌కు సంబంధించి ప్రతీ ఎరువుల దుకాణం వద్ద స్టాక్ వివరాలను బోర్డుపై ప్రదర్శించాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. స్టాక్ డిటైల్స్ ఆన్‌లైన్‌లో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎరువుల కొరత ఉన్నట్లు- కొందరు కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. రాష్ట్రంలో కావాల్సినంత యూరియా స్టాక్ ఉందని ఆయన స్పష్టం చేశారు. ఇతర వ్యాపార అవసరాలకు యూరియా ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకోండంటూ అధికారులను ఆదేశించారు. రైతుల కంటే ఏదీ ముఖ్యం కాదని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఎరువులకు సంబంధించి ఫిర్యాదులకు ప్రత్యేక డెస్క్ ఏర్పాటు- చేయాలని ఉన్నతాధికారులను ఈ సందర్భంగా సీఎం రేవత్ రెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 96 లక్షల 95 వేల 299 రేషన్ కార్డులు ఉన్నాయన్నారు. గతంలో రేషన్ షాపులపై ఆసక్తి ఉండేది కాదని.. సన్న బియ్యంతో రేషన్ కార్డులకు డిమాండ్ పెరిగిందన్నారు. అంతేకాదు రేషన్ కార్డు విలువ, రేషన్ షాపు విలువ పెరిగిందన్నారు. జులై 25 నుంచి ఆగస్టు 10వ తేదీ వరకు అన్ని మండల కేంద్రాల్లో అధికారికంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరపాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఇన్‌చార్జి మంత్రులు రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్లు కో-ఆర్డినేట్ చేసుకోవాలని.. అలాగే ప్రతీ మండలంలో జిల్లా కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లు పాల్గొనాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. జిల్లాల పరిధిలోని ఐఏఎస్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని, రోజూ కలెక్టర్లు ఏ పనిచేశారో తనకు తెలియజేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. వారి కార్యాచరణ రిపోర్టు రోజూ తనకు పంపించాలన్నారు. వర్షాలు, వానాకాలం పంటసాగు, సీజనల్ వ్యాధులు, రేషన్‌కార్డుల పంపిణీ తదితర అంశాలపై చర్చించారు. రాయితీ ఎరువులను ఇతర అవసరాలకు వాడితే కఠిన చర్యలు తీసుకోవాలి. కలెక్టర్లు వాటర్ మేనేజ్‌మెంట్‌పై దృష్టి పెట్టాలి. అత్యవసర పరిస్థితుల్లో కలెక్టర్లు ఖర్చు చేసేందుకు ఒక్కొక్కరికి రూ.కోటి కేటాయించాలి. రేషన్ కార్డుల పంపిణీ నిరంతర పక్రియ.. ఆందోళన అవసరం లేదని సీఎం అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో వివిధ శాఖల మంత్రులు, ఉన్నతాధికారులు, కలెక్టర్లు పాల్గొన్నారు.

## లోక్‌సభలో గొంతు నొక్కారు

ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కేంద్ర రక్షణ మంత్రి, ప్రభుత్వం లోని ఇతర మంత్రులకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చి.. తనకు మాత్రం అభిప్రాయాలను తెలియజేసే అవకాశం ఇవ్వడం లేదని మండిపడ్డారు. ప్రతిపక్ష నేతగా లోక్‌సభలో మాట్లాడే హక్కు తనకు ఉన్నప్పటికీ.. వారు ఈ విధంగా చేయడం ప్రతిపక్షాల హక్కులను కాలరాయడమే అవుతుందని ఆగ్రహం వ్యక్తంచేశారు. లోక్‌సభలో చర్చలు మొదలవగానే ప్రధాని మోదీ అక్కడినుంచి వెళ్లిపోయారన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం అన్ని విషయాల్లో తమకు అనుకూలంగా ఉండే కొత్త విధానాలను సృష్టించుకుంటోందని దుయ్యబట్టారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. లోక్‌సభ, రాజ్యసభ సమావేశమయిన అనంతరం ఆపరేషన్ సిందూర్'తో పాటు- పలు అంశాలపై చర్చకు పట్టుబడుతూ లోక్‌సభ లో విపక్షాలు ఆందోళన చేపట్టాయి. ప్రతిపక్ష ఎంపీలు నిరసనను విరమించాలని సభాపతి పలుమార్లు విజ్ఞప్తి చేశారు. అయినప్పటికీ వారు వినిపించుకోకపోవడంతో సభను కొంతసేపు వాయిదా వేశారు. రాజ్యసభలో చర్చలు కొనసాగాయి. ఈ సందర్భంగా లోక్ సభలో తీవ్ర గందరగోళం కొనసాగింది. పహల్గాం దాడి, ఆపరేషన్ సిందూర్‌పై చర్చకు కాంగ్రెస్ పార్టీ ఎంపీలు డిమాండ్ చేశారు. అలాగే, వాయిదా తీర్మానాలపై చర్చించాలని కోరారు. దానికి స్పీకర్ ఒప్పుకోకపోవడంతో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా విపక్షాలు లోక్ సభలో నిరసన వ్యక్తం చేశాయి. దీంతో రెండుసార్లు లోక్ సభ వాయిదా పడింది. ఈ సందర్భంగా లోక్ సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ మీడియాతో మాట్లాడుతూ.. లోక్ సభలో విపక్షాలకు కూడా మాట్లాడ టానికి అవకాశం ఉండాలి అని డిమాండ్ చేశారు. సభలో నేను రెండు విషయాలు చెప్పాలనుకున్నాను.. రక్షణ మంత్రి, ఇతరులు మాట్లాడతారు.. కానీ, విపక్ష నేతగా నాకు అవకాశం ఇవ్వలేదని మండిపడ్డారు. మరోవైపు, వయనాడ్ కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్‌పై చర్చకు సిద్ధమా అని సవాల్ చేసారు. కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ సిందూర్ పై చర్చకు సిద్ధంగా ఉంటే, సభలో మాట్లాడటానికి మాకెందుకు అవకాశం ఇవ్వలేదు అని ప్రశ్నించింది. విపక్ష నేతగా రాహుల్‌కు అవకాశం ఇచ్చి ఉండాల్సింది అని పేర్కొన్నారు. చర్చ జరపడానికి సిద్ధంగా ఉంటే విపక్షాల గొంతు ఎందుకు నొక్కుతున్నారని ప్రియాంక గాంధీ అడిగారు.

## 42శాతం రిజర్వేషన్లపై కాంగ్రెస్ మోసం

46 సార్లు ఢిల్లీకి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ దక్కలేదన్నారు. కానీ ప్రధానమంత్రి సహా కేంద్ర మంత్రులందరూ ఎప్పుడు అడిగితే అప్పుడు రేవంత్ రెడ్డికి సమయం ఇచ్చారని, మీ పార్టీ ముఖ్యమంత్రికి మీరే ఎందుకు సమయం ఇవ్వడం లేదు చెప్పాలన్నారు రామచందర్ రావు. మతపరమైన రిజర్వేషన్లను మేము వ్యతిరేకిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. తొమ్మిదో షెడ్యూల్లో పెట్టడం కేంద్రం బాధ్యత అని అని అంటున్నారని, లీగల్ ఒపీనియన్ లేకుండా ఆర్డినెన్స్ తీసుకువచ్చారన్నారు. తొమ్మిదో షెడ్యూల్లో పెట్టే అంశాలు కూడా న్యాయ సమీక్షకు లోబడి ఉంటాయని కేశవనంద భారతి కేసులో సుప్రీంకోర్టు స్పష్టం చేసిందని, 2006లో అయ్యర్ కోహ్లీ కేసులో .. సుప్రీంకోర్టు మరోసారి కేశవనంద భారతి కేసు తీర్పు ను దగ్గర మరోసారి పునరుద్ఘాటించిం దన్నారు. తెలంగాణ బీసీలను తప్పుదోవ పట్టించేందుకు ముఖ్యమంత్రి ఆర్డినెన్స్ తెచ్చారని, న్యాయపర మైన చిక్కులు తెలిసి ...బీసీలను మోసం చేస్తున్నందుకు ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలన్నారు. బీసీ బిల్లుకు, ఆర్డినెన్స్ కు మద్దతు ఇచ్చాం.. వాటిని అమలు చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీదేనని ఆయన వ్యాఖ్యానించారు. అంతేకాకుండా.. ఎన్నికలు జరగకుండా ఉండేందుకు జరిగే ఎత్తుగడే ఈ మోసమని ఆయన ఆరోపించారు. తమిళనాడు తీర్పు నేపథ్యంలో ...తొమ్మిదో షెడ్యూల్ లో పెట్టే పరిస్థితి లేదని, పార్టీ క్రమశిక్షణ దాటితే ఊరుకునే ప్రసక్తి లేదన్నారు రామచందర్‌రావు. నాయకులందరూ పార్టీ విధానాలకు లోబడే పని చేయాలని, ఈ అంశాన్ని అధిష్టానం దృష్టికి తీసుకెళ్లామన్నారు. కాంగ్రెస్‌లో రేవంత్ రాజగోపాల్ రెడ్డి మధ్య సమస్యలు.. బీఆర్ఎస్ లో కవితకు పార్టీకి మధ్య గొడవలు ఉన్నాయన్నారు. ప్రతి పార్టీలోనూ గొడవలు ఉన్నాయి వాటిని అంతర్గతంగా పరిష్కరించుకుంటామన్నారు.

## కేరళ మాజీ సిఎం విఎస్ అచ్యుతానందన్ కన్నుమూత

1923 అక్టోబరు 20న కేరళలో వెనకబడిన ఓ నిరుపేద కుటుంబంలో జన్మించిన అచ్యుతానందన్.. లెనిన్, స్టాలిన్, మావోల జీవితాలతో పాటు-.. ప్రపంచ కమ్యూనిస్టు చరిత్రలో అనేక కీలకఘట్టాలను చూసిన అత్యంత అరుదైన నేత. బాల్యంలో పేదరికం కారణంగా ప్రాథమిక స్థాయిలోనే చదువు ఆపేసి... దర్జీ దుకాణంలో, కొబ్బరి పీచు ఫ్యాక్టరీల్లో పనిచేస్తూ.. జీవనం సాగించిన అచ్యుతానందన్ కార్మిక ఉద్యమంలో అడుగుపెట్టారు. 1940లో కమ్యూనిస్టు పార్టీ సభ్యుడయ్యారు. స్వాతంత్ర్యానికి ముందున్న ట్రావెన్‌కోర్ సంస్థానంలో భూస్వాములపై పోరాటంలో భాగంగా జైలుకెళ్లటంతో ఆరంభమైన ఆయన రాజకీయ ప్రస్థానం అంచెలంచెలుగా ప్రజా నేతగా ముఖ్యమంత్రి స్థాయికి చేరింది. 1964లో సీపీఐ జాతీయ కౌన్సిల్‌ను వదిలేసి.. సీపీఎం ఏర్పాటులో కీలకపాత్ర పోషించారు. 1967 నుంచి 2016 దాకా కేరళ అసెంబ్లీకి ఎన్నికైన ఆయన ఒకసారి (2006-2011) ముఖ్యమంత్రిగా, మూడుసార్లు విపక్షనేతగా వ్యవహరించారు. అవినీతికి వ్యతిరేకంగా పోరాటంలో ఎన్నడూ వెనకంజ వేయని అచ్యుతానందన్... రాష్ట్రంలో భూ ఆక్రమణదారులపైనా ముఖ్యమంత్రిగా ఉక్కుపాదం మోపారు. ఈ చర్యలతో అనేకమంది వ్యతిరేకమైనా ఆయన వెరవలేదు. ప్రజలు.. పార్టీ మధ్య అంతరం వచ్చినప్పుడు మార్క్సిస్టు పార్టీ క్రమశిక్షణనూ పక్కనబెట్టి ప్రజల పక్షాన నిలబడటానికే పెద్దపీట వేశారు. ఈ క్రమంలో అవమానాలు ఎదురైనా తన నిజాయితీబాటను, నిరాడంబరతను ఏనాడూ వీడలేదు. పుట్టింది 1923లో అయినా... ఆధునిక అవసరాలను కూడా అర్థం చేసుకున్న నిత్య అధ్యయనశీలి. పాతతరంలో భూమి కొంతమంది చేతుల్లో కేంద్రీకృతమైనట్లుగా... సాంకేతిక ప్రపంచంలో సాఫ్ట్‌వేర్‌ల రూపంలో కొన్ని కంపెనీల గుత్తాధిపత్యం సాగుతోందని గుర్తించిన ఆయన... అందరికీ అందుబాటులో ఉండే ఓపెన్ సోర్స్ సాఫ్ట్‌వేర్ కోసం ఉద్యమించారు. 2016లో తన 93వ ఏట కూడా కమ్యూనిస్టులకు వీఎస్ విజయవీచిక అయ్యారు.



# సింగరేణి కార్మికుల గుండెల్లో టిబిజికెఎస్ యూనియన్

**తెలంగాణ రాష్ట్ర సాధనోద్యమంలో గని కార్మికుల పాత్ర కీలకం**

**సింగరేణి కార్మికులంటే కేసీఆర్ కి అమితమైన అభిమానం**

**సింగరేణిని జాతీయ సంఘాలు సర్వనాశనం చేసేందుకు కుట్ర చేస్తున్నాయి**

**కార్మికుల హక్కుల సాధన టిబిజికెఎస్ తోనే సాధ్యం**

**మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**





గోదావరిఖని ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్)తెలంగాణ రాష్ట్ర సాధనోద్యమంలో గని కార్మికుల పాత్ర కీలకమని సింగరేణి కార్మికులంటే కేసీఆర్ కి అమితమైన అభిమానని, సింగరేణి ని జాతీయ సంఘాలు సర్వనాశనం చేసేందుకు కుట్ర చేస్తున్నాయని మాజీ మంత్రి టి.బి.జి.కె.ఎస్ యూనియన్ ఇంచార్జ్ కొప్పుల ఈశ్వర్ అన్నారు. సోమవారం గోదావరిఖని పట్టణంలోని రాజ్యలక్ష్మి గార్డెన్స్ లో కొప్పుల ఈశ్వర్ కి ఆత్మీయ సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ సింగరేణి ప్రైవేటు పరం చేసేందుకు కేంద్ర లోని బిజెపి పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ కక్ష సాధింపు రాజకీయలు చేస్తుందని నిర్బందాల మధ్య ఈ సమావేశం నడుస్తుందని మీటింగ్ కు రాకుండా కార్మికులను,కార్యకర్తలు పోలీసులు బెదిరింపులు,వేదింపులకు గురి చేస్తున్నారని నాయకులకు హెచ్చరించిన, టిబిజికెఎస్ నాయకులను ట్రాన్సఫర్ లకు చేస్తే బెదిరేదిలేదన్నారు. అక్రమ ట్రాన్సఫర్ లపై త్వరలో కోల్ బెల్ట్ మాజీ ఎమ్మెల్యేల ఆద్వర్యంలో సి.ఎండి.ని కలుస్తామన్నారు. స్థానిక కాంగ్రెస్ నాయకులకు పోలీసులు వత్తాసు పలుకు తున్నరని ఇది మంచిది కాదని హెచ్చరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కుట్రలు తిప్పి కొట్టెందుకు , సింగరేణి కాపాడేందుకు టిబిజికెఎస్, టిఆర్ఎస్ ఆద్వర్యంలో ఉద్యమాలు ఉదృతం చేస్తామన్నారు. కార్మికులకు ఇచ్చిన హామిలు అమలు చేయకుండా , సింగరేణి తొొత్తులుగా మారిన గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలకు కార్మికులే బుద్ది చేబుతారన్నారు. యూనియన్ నాయకుల అక్రమ బదిలిలపై ఈ నెల 23 న కోల్ బెల్ట్ మాజీ ఎమ్మెల్యేలు, ఎంపిల ఆద్వర్యంలో సియండి ని కలవనున్నని త్వరలోనే కెటిఆర్ ఆద్వర్యంలో బారీ సభ ఏర్పాటు చేస్తామన్నారని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ మాట్లాడుతూ సింగరేణి లో చరిత్ర సృష్టించింది కేసీఆర్ దన్నారు. కార్మికులకు కారుణ్యనియామాకాల అందించి వారసులు జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. ఇక్కడ జాఫర్ జామానా నడుస్తుందని కాంగ్రెస్ ఐఎన్టియుసి యూనియన్ కక్షసాధింపులకు చేస్తున్నారన్నారు. టి.బి.జి.కె.ఎస్ యూనియన్ కు రామగుండం మట్టిబిడ్డ కొప్పుల ఈశ్వర్ ఇంచార్జ్ గా నియమితులు కావడం సంతోషకరమని రాబోవు కాలంలో యూనియన్ గెలవడం ఖాయం అన్నారు. మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట.మధుకర్ మాట్లాడుతూ సింగరేణి అదికారులు కాంగ్రెస్ కనుసన్నలో నడుస్తూ ,కార్మిక నాయకులను అక్రమ బదిలీలు చేస్తూ వేదింపులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. రాబోవు రోజుల్లో అధికారులు తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. అదికారుల వేదింపులు అక్రమ బదిలీలకు బయపడేది లేదని రాబోయో రోజుల్లో మా ప్రభుత్వం ఎర్పడ్డాక అధికారులు,పోలీసులు తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. టిబిజికె ఎస్ అధ్యక్షులు మిర్యాల రాజి రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు టిబిజికె.ఎస్ నాయకులయ మాదాసు రామమూర్తి రమణ రావు పి.టి స్వామి కౌశికహరి నూనే కోంరయ్య సురేందర్ రెడ్డి పర్లపల్లి రవి అయిలి శ్రీనివాస్ వడ్డెపల్లి శంకర్ వెంకటేష్ పెంట రాజేష్ జేవి రాజు బాదె అంజలి తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో పలుచోట్ల భారీ వర్షం

హైదరాబాద్,జూలై21 : హైదరాబాద్ మహానగరంలోని వివిధ ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. సోమవారం సాయంత్రం భారీ వర్షం కురిసే అవకాశముందని ఇప్పటికే ట్రాఫిక్ పోలీసులు ఎక్స్ ఖాతా వేదికగా వెల్లడించారు. అత్యవసరమైతే తప్ప.. అనవసరంగా ప్రయాణాలు చేయవద్దని ఈ సందర్భంగా ప్రజలకు సూచించారు. ట్రాఫిక్ పోలీసులు, హైదరాబాద్ నగర పాలక సంస్థ, డీఆర్ఎఫ్ అందించే సమాచారాన్ని తెలుసుకుని.. వారి సూచనలు పాటించాలని విజ్ఞప్తిచేశారు. తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో పలు చోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్న సంగతి తెలిసిందే. హైదరాబాద్ నగరంలో సైతం ఇటీ-వల పలు రోజులపాటు- వరుసగా వర్షాలు కురిసిన విషయం విదితమే. భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలంటూ ప్రజలకు ప్రభుత్వం ఇప్పటికే సూచించింది. అలాగే ఉన్నతాధికారులకు సైతం ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు భారీ వర్షాల నేపథ్యంలో.. జీహెచ్ఎంసీ, డీఆర్ఎఫ్ సిబ్బందిని ప్రభుత్వం అప్రమత్తం చేసింది. మరోవైపు జులై 21, 22 తేదీల్లో హైదరాబాద్‌లో భారీ వర్షాలు కురుస్తాయని ఇప్పటికే భారత వాతావరణ విభాగం వెల్లడించిన సంగతి తెలిసిందే. అలాగే తెలంగాణలోని వివిధ జిల్లాల్లో సైతం భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఈ నేపథ్యంలో తెలంగాణలోని వివిధ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. ఈ వర్షాలు.. సోమ, మంగళవారాలే కాకుండా.. మరో రెండు రోజులు వరకు కురిసే అవకాశముందని భారత వాతావరణ విభాగం తెలిపింది. మరి ముఖ్యంగా తూర్పు, దక్షిణ, మధ్య తెలంగాణలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. అలాగే ఉదయం, సాయంత్రమే కాకుండా రాత్రి సమయాల్లో సైతం భారీ వర్షం కురుస్తుందని వివరించింది.

# ఉద్దేశ్యపూర్వకంగానే తనపై దాడి

**పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు**

**పార్టీకి చెందిన వారే దాడికి పాల్పడ్డారు**

**కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్ ఆరోపణ**

హైదరాబాద్,జూలై21 : ఆదివారం రాత్రి తనపై జరిగిన దాడి యత్నంపై సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేశ్ స్పందించారు. తనపై ఉద్దేశ్యపూర్వకంగానే దాడి ప్రయత్నం జరిగిందని, తనకు కొందరిపై అనుమానం ఉందని తెలిపారు. తన నియోజకవర్గంలో తన పార్టీకి చెందిన ఓ నేత టార్గెట్ చేశారని స్పష్టం చేశారు. సదరు నేత రౌడీయిజం చేస్తాడని, గతంలో అతనిపై హత్య కేసులు ఉన్నాయని పేర్కొన్నారు. తనపై దాడికి ప్రయత్నం చేసిన వారంతా బయట నియోజకవర్గానికి చెందిన వారే అని, అందులో కొందరిని తాను గుర్తు పడుతా అని ఎమ్మెల్యే శ్రీ గణేశ్ చెప్పారు. ఈరోజు ఉదయం సికింద్రాబాద్ ఎమ్మెల్యే ఎన్టీవీతో ప్రత్యేకంగా మాట్లాడారు. తనపైన ఉద్దేశ్యపూర్వకంగానే నిన్న రాత్రి దాడి ప్రయత్నం జరిగింది. నాకు కొందరిపై అనుమానం ఉంది. నా నియోజకవర్గంలో మా పార్టీకి చెందిన ఓ నేత నన్ను టార్గెట్ చేశారు. అతను రౌడీయిజం చేస్తాడు, గతంలో అతనిపై హత్య కేసులు ఉన్నాయి. గత శు క్రవారం నార్త్ జోన్ డీసీపీని కలసి ఫిర్యాదు చేశానని,నా సన్నిహితులను బయభ్రాంతులకు గురి చేస్తున్నారు. నిన్న దాడికి ప్రయత్నం చేసిన వారంతా బయట నియోజకవర్గానికి చెందిన వారేనని గణేశ్ అన్నారు. అందులో నేను కొందరిని గుర్తుపడుతా. మళ్లీ పోలీసులను కలిసి అన్ని వివరాలు రెండు రోజులో చెప్తా. పోలీసులు కేసు పారదర్శకంగా దర్యాప్తు చేయకపోతే నేనే వారి పేర్లు బయటపెడతా' అని ఎమ్మెల్యే శ్రీ గణేశ్ తెలిపారు. మా గన్‌మెన్‌ల గన్స్ లాక్కున్నారా లేదా అని నేను చూడలేదు. నేను పోలీసులకు ఫిర్యాదు చేశాను. సీసీ కెమెరాల ద్వారా కేసు దర్యాప్తు చేస్తున్నారు. తాను రోడ్డుపై కారులో వెళ్తున్నాను. మా కార్ సైరన్ కొట్టిన మాట వాస్తవమే. సైరన్ కొడితే డ్రైవర్ దగ్గరికి రావాలి, డ్రైవర్ పైన అటాక్ జరగాలి. కానీ నన్ను ఎందుకు టార్గెట్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, మా ప్రభుత్వంపై పూర్తి నమ్మకం ఉంది. మా ప్రభుత్వం ఇలాంటి రౌడీయిజాన్ని చూస్తూ ఊరుకోదని ఎమ్మెల్యే శ్రీ గణేశ్ హెచ్చరించారు. మాణికేశ్వర్ నగర్‌లో ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమానికి వెళ్తున్న ఎమ్మెల్యేపై ఆదివారం రాత్రి దుండగులు దాడికి యత్నించారు.

# వేసవిలోనూ సాగునీరిచ్చిన ఘనత మనది

**హల్దీవాగులో లిఫ్ట్ ద్వారా నీరిచ్చి ఆదుకున్నాం**

**కాంగ్రెస్ రాకతో పడిపోయిన భూముల ధరలు**

**గజ్వేల్ కార్యకర్తల సమావేశంలో హరీశ్ రావు విమర్శలు**




గజ్వేల్ : భారత రాష్ట్ర సమితి హయాంలో వేసవిలోనూ పంటల సాగుకు తగినంత నీరు ఇచ్చామని సిదిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. గతంలో హల్దీ వాగులో లిఫ్ట్ పెట్టి గద్దర్ వాళ్ల ఊరికి నీళ్లు వచ్చేలా చేశామని చెప్పారు. కేసీఆర్ పాలనను గద్దర్ కూడా మెచ్చుకున్నారని పేర్కొన్నారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం నీళ్లు ఇవ్వలేని దుస్థితిలో ఉందన్నారు. కాళేశ్వరంలను కావాలనే పండబెట్టారని అన్నారు. సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపుర్‌లో నిర్వహించిన పార్టీ కార్యకర్తల ముఖ్య సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి మద్దతుదారులను గెలిపించుకోవాలన్నారు. అన్ని మండలాల్లో విజయకేతనం ఎగురవేయాలన్నారు. కాంగ్రెస్ పాలనలో భూముల ధరలు తగ్గిపోయా యని చెప్పారు. ఒకప్పుడు తెలంగాణలో ఎకరా భూమి అమ్మితే ఏపీలో పదేకరాల భూమి వచ్చేదని.. రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక సీన్ రివర్స్ హరీష్ రావు ఎద్దేవా చేశారు. ఏపీలో ఎకరా అమ్మితే ఇప్పుడు తెలంగాణలో రెండెకరాల భూమి వస్తుందని.. సీఎం రేవంత్ రెడ్డికి పాలన చేతకాక మన దగ్గర ఇలాంటి పరిస్థితి వచ్చిందని మండిపడ్డారు. తెలంగాణలో మళ్ళీ కేసీఆర్ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటు న్నారన్నారు. సిద్దిపేట జిల్లాపై కాంగ్రెస్ పార్టీ పగపట్టిందని హరీష్ రావు పేరొన్నారు. కాంగ్రెస్ 20 నెలల పాలనలో రాష్ట్రం అధోగతి పాలైంది. కాంగ్రెస్ పాలనలో ప్రజలు స్వీయ అనుభవం చెందారు. రేవంత్ రెడ్డి చేసిన మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. ఏడాదికి 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగుల ను కాంగ్రెస్ పార్టీ రెచ్చగొట్టింది. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా ఒక్కరికి కూడా పెన్షన్ ఇవ్వలేదు కానీ 2 లక్షల పెన్షన్లు తీసేశారు. కాంగ్రెస్ పాలనలో ఎరువుల కోసం చెప్పులు క్యూలైన్లో పెట్టాల్సిన పరిస్థితి వచ్చింది. కేసీఆర్ హయాంలో నాట్లకు, నాట్లకు రైతు బంధు వచ్చేది. రేవంత్ రెడ్డి హయాంలో ఓట్లకు, ఓట్లకు మధ్య రైతు భరోసా వస్తుంది. కాంగ్రెస్ వచ్చాక బోరు బావుల మోటర్ల మెకానిక్లు మాత్రమే బాగుపడ్డారని ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. గజ్వేల్ లో కాంగ్రెస్ నేతలు వసూళ్లకు పాల్పడుతున్నారు. గజ్వేల్‌లో అన్ని మండలాల్లో గులాబీ జెండా ఎగరాలి. అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ గజ్వేల్. స్థానిక సంస్థల ఎన్నికలను ఆషామాషీగా తీసుకోవద్దు. సిద్దిపేట జిల్లాపై కాంగ్రెస్ పార్టీ పగపట్టింది. నాయకులు ఎవరు గ్రూపుల జోలికి పోవొద్దు. రిజర్వేషన్లు వచ్చినప్పుడు ఎవరు పోటీలో ఉంటారనేది చర్చించి నిర్ణయం తీసుకుందాం అని ఎమ్మెల్యే హరీష్ రావు నేతలకు సూచించారు. యాసంగికి సంబంధించి సన్న వడ్లకు బోనస్ రాలేదని విమర్శించారు. రుణమాఫీ చేసింది 30 పైసలు అయితే, ఎగ్గొట్టింది 70 పైసలు అని ఎద్దేవా చేశారు. తమ పార్టీ నేతలు, కార్యకర్తలపై అక్రమంగా కేసులు పెడుతున్నారని హరీశ్‌రావు దుయ్యబట్టారు. ప్రభుత్వ వ్యతిరేక చర్యలను నిలదీయాలని సూచించారు.

# గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ అమరావతి డిక్లరేషన్

**క్యాంపు కార్యాలయంలో సిఎం చంద్రబాబు విడుదల**

అమరావతి,జూలై21 : గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ-అమరావతి డిక్లరేషన్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు విడుదల చేశారు. ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో చీఫ్ సెక్రటరీ విజయానంద్, నెడ్ క్యాప్ ఎండీ కమలాకర్ బాబు సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. 2030 నాటికి ఏపీని గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా మార్చేందుకు అవసరమైన కార్యాచరణ ప్రకటిస్తూ డిక్లరేషన్‌ను రూపొందించారు. ఇటీవల అమరావతిలో గ్రీన్ హైడ్రోజన్‌పై రెండు రోజుల పాటు- జరిగిన సమ్మిట్‌లో గ్రీన్ హైడ్రోజన్ కంపెనీల సీఈఓలు, సీఓఓలు, ఎండీలు, ఇండస్ట్రీ రంగ నిపుణులు పాల్గొన్నారు. రెండు రోజుల పాటు- జరిగిన సమ్మిట్‌లో చర్చించిన అంశాల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం డిక్లరేషన్ ప్రకటించింది. రాష్ట్రంలో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి అనుకూల పరిస్థితులు కల్పించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి దేశంలోనే అతిపెద్ద ఎకో సిస్టంను రాష్ట్రంలో నెలకొల్పటమే ఈ డిక్లరేషన్ ఉద్దేశమన్నారు. ఇటీవల అమరావతిలో జరిగిన రెండు రోజుల గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్‌లో చర్చించిన అంశాల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ డిక్లరేషన్ ప్రకటించింది. అమరావతిలో జరిగిన సమ్మిట్‌లో 600 మంది ప్రతినిధులు, ఇండస్ట్రీ రంగ నిపుణులు పాల్గొన్నారు. 7 సెషన్స్‌గా జరిగిన ఈ సమ్మిట్‌లో గ్రీన్ హైడ్రోజన్ కంపెనీల సీఈఓలు, సీఓఓలు, ఎండిలు పాల్గొన్నారు. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి సంబంధించి ప్రయోగాలు, సాంకేతికత, పెట్టు-బడులపై చర్చలు సాగాయి. భారత్‌లో స్వచ్ఛమైన ఇంధనాల ఉత్పత్తి, గ్రీన్ హైడ్రోజన్ మాన్యుఫ్యాక్చరింగ్‌కు విధివిధానాలు రూపొందించేలా ఈ డిక్లరేషన్ ప్రకటించారు. రాష్ట్రంలో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి అనుకూల పరిస్థితులు కల్పించాలని కూటమి ప్రభుత్వం లక్షయం చేసుకుంది. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి దేశంలోనే అతిపెద్ద ఎకో సిస్టంను రాష్ట్రంలో నెలకొల్పటమే డిక్లరేషన్ ముఖ్య ఉద్దేశ్యం.2027 నాటికి 2 గిగావాట్లు-, 2029కి 5 గిగావాట్ల ఎలక్ట్రోలైజర్ల తయారీ లక్ష్యంగా చేసుకున్నారు. 2029 నాటికి ఏడాదికి 1.5 మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయాలని, కిలో హైడ్రోజన్ గ్యాస్ రూ. 460 నుంచి రూ.160కి తగ్గించేలా కార్యాచరణ రూపొందించారు. 2029 నాటికి 25 గిగావాట్ల రెన్యువబుల్ ఎనర్జీ పంపిణీకి ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు-చేయాలని ప్రణాళిక చేశారు. గ్రీన్ హైడ్రోజన్ రంగంలో పరిశోధనల కోసం ప్రభుత్వం రూ. 500 కోట్ల నిధులు వెచ్చించనున్నట్లు- సీఎం చంద్రబాబు ప్రకటించారు. అలాగే ఈ రంగంలో ముందడుగు వేసే 50 స్టార్టప్‌లకు ప్రోత్సాహం కల్పించనున్నట్లు- డిక్లరేషన్‌లో పేర్కొన్నారు. ఈ డిక్లరేషన్ ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గ్లోబల్ గ్రీన్ ఎనర్జీ మ్యాప్‌పై ప్రత్యేక గుర్తింపు పొందే అవకాశముందని పరిశ్రమ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఇది దేశవ్యాప్తంగా గ్రీన్ హైడ్రోజన్ మాన్యుఫ్యాక్చరింగ్‌కు దారితీసే మోడల్ స్టేట్‌గా ఏపీని నిలిపేందుకు బలమైన అడుగు అని విశ్లేషకులు భావిస్తున్నారు.



# రియల్ విభేదాలే అనిల్ హత్యకు కారణం

**సొంత స్నేహితులే మట్టుబెట్టినట్లు నిర్ధారణ**

మెదక్,జూలై21 : మెదక్ జిల్లా కాంగ్రెస్ నేత అనిల్ హత్య కేసును పోలీసులు చేధించారు. ఆస్తి,పాతకక్షల వల్లే అనిల్ ను హత్య చేసినట్లు పోలీసులు తేల్చారు. ఈ హత్య కేసులో ప్రధాన నిందితుడు కాంగ్రెస్ నేత రవీందర్ రెడ్డిగా గుర్తించారు. హత్యకు గురైన అనిల్ గతంలో రవీందర్ రెడ్డి అనుచరుడిగా ఉండేవాడు. ఇద్దరూ ఒకే గ్రామానికి చెందిన వారు. ఈ కేసులో ఏ 1 కాంగ్రెస్ నేత రవీందర్ రెడ్డి. ఏ2 నాగరాజు, ఏ 3 నాగభూషణంగా పోలీసులు చేర్చారు. మెదక్ ఎస్పీ శ్రీనివాస రావు చెప్పిన వివరాల ప్రకారం.. జులై 14న రాత్రి కాంగ్రెస్ నేత అనిల్ ను మెదక్, సంగారెడ్డి రూట్లో కొల్చారం మండల పరిధిలోని వరిగుంతం విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో కాల్పులు జరిపి హత్య చేశారు. ఈ కేసులో ఏ 1 కాంగ్రెస్ నేత రవీందర్ రెడ్డి. ఏ2 నాగరాజు, ఏ 3 నాగభూషణం చేర్చారు పోలీసులు. ఈ ముగ్గురికి అనిల్ అంటే ద్వేషం ఉంది. అనిల్ హైదరాబాద్ సహా పలుచోట్ల ల్యాండ్ సెటిల్ మెంట్లు చేశాడు. కాంగ్రెస్ నేత రవీందర్ రెడ్డి అతని భార్య లక్ష్మి లకు అనిల్ అనుచరుడిగా ఉన్నారు. లక్ష్మి మరణం తర్వాత రవీందర్ రెడ్డికి, అనిల్ కు విభేదాలు వచ్చాయి. పెట్రోల్ బంకు విషయంలో ఇద్దరికి గొడవలు జరుగుతున్నాయి. రవీందర్ రెడ్డి కి సంబంధించిన 12 ఎకరాల భూమి విషయంలో ఇద్దరి మధ్య వివాదం ఉంది. గ్రామంలోనూ తనపై అనిల్ దుష్ప్రచారం చేస్తున్నారని రవీందర్ రెడ్డి కోపం పెంచుకున్నాడు. మరో ఇద్దరు నాగభూషణం, నాగరాజులకు కూడా అనిల్ తో గొడవలు ఉన్నాయి. అనిల్ తో పాటు- శేఖర్, నాగభూషణం అనే వ్యక్తి జులై14న గాంధీ భవన్ కి వెళ్లారు. హైదరాబాద్ లో ఓ సెటిల్ మెంట్ కోసం ముగ్గురు కలిసి వెళ్లారు. హత్య జరిగే వరకు నిందితులు అనిల్ తోనే ఉన్నారు. ఓ ఆల్టో కారు, మరో కారులో అప్పటికే అనిల్ ని హత్య చేయాలని ప్లాన్ చేసుకున్నారు. వరిగుంతం వద్ద షాబుద్దిన్ అనే వ్యక్తి అనిల్ పై కాల్పులు జరిపి హత్య చేశారు. అనిల్ హత్యకు ప్రధాన కారణం పాత కక్షలు, విబేధాలు. ఒకప్పుడు అనిల్ స్నేహితులే శత్రువులయ్యారు. ఈ కేసులో ఐదుగురు నిందితులని అరెస్ట్ చేశాం. ఇద్దరు పరారీలో ఉన్నారు.

# చీదరించుకునేలా రాజకీయ నేతల భాష

**హుందాగా మాట్లాడడం నేర్చుకోవాలి**

**అభివృద్దిని దెబ్బతీస్తున్న ఉచిత పథకాలు**

**మండలిచైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి**



నల్లగొండ,జూలై21 : రాజకీయ నాయకులు మాట్లాడే భాష వింటున్న ప్రజలు చీదరించు కుంటున్నారని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. రాజకీయాల్లో భాషా వ్యవహారం పూర్తిగా దిగజారిందని అసహనం వ్యక్తం చేశారు. ప్రతి నాయకుడు ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా నాయకులు మాట్లాడే భాష మార్చుకోవాలని సూచించారు. తద్వారా తమ గౌరవాన్ని నిలుపుకోవాలని చెప్పారు. నల్లగొండలోని తన క్యాంప్ కార్యాలయంలో గుత్తా మీడియాతో మాట్లాడారు. నాయకులు ఇప్పటికైనా తమ భాషను మార్చుకోవాలన్నారు. ఇటీవలి కాలంలో రాజకీయ నాయకులు మాట్లాడే భాషపై గుత్తా సుఖేందర్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. రాజకీయాల్లో భాషా వ్యవహారం పూర్తిగా దిగజారిందని, ప్రతి నాయకుడు ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. పార్టీలకు అతీతంగా రాజకీయ నాయకులు మాట్లాడే భాష మార్చుకోవాలని, మాటల ద్వారా గౌరవాన్ని నిలుపు కోవాలని సూచించారు. నాయకులు మాట్లాడే భాష వింటున్న ప్రజలు చీదరించుకుంటున్నారని, అందువల్ల నాయకులు భాష మార్చుకోవాలని గుత్తా సుఖేందర్ రెడ్డి పేర్కొన్నారు. మీడియా సమావేశంలో రాజకీయ నాయకుల భాషపై మాత్రమే కాదు ఉచిత పథకాలు, అవినీతి, బనకచర్ల ప్రాజెక్టు, సాగర్ ఎడమ కాలువ లాంటి తదితర విషయాలపై స్పందించారు. ఉచిత పథకాలు రాష్ట్ర, దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తున్నాయి. ఉచితాలను నియంత్రించాల్సిన అవసరం ఉంది. లేకపోతే దేశ ఆర్థిక వ్యవస్థ నలిగిపోతుంది. అధికారుల అవినీతి పెరిగిపోయింది. ముఖ్యంగా ఇరిగేషన్ శాఖలో పెరిగిన అవినీతిని నియంత్రించాలని గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. దేశవ్యాప్తంగా అవినీతి రోజురోజుకు పెరిగిపోతోంది. ఎన్నికల ఖర్చుల నియంత్రణ లేకపోవడమే ఈ అవినీతి పెరుగుదలకు ప్రధాన కారణం. ఈ విషయంలో సుప్రీంకోర్టు, ఎన్నికల కమిషన్ జోక్యం చేసుకోవాలి. బనకచర్ల ప్రాజెక్టు వల్ల తెలంగాణ రాష్ట్రానికి నష్టం జరుగుతుంది. ఈ విషయంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి. నేతల మధ్య పరస్పర దాడులు సరికాదు. సభ బయట సభ్యుల మధ్య జరిగే దాడులపై చట్టం తన పని తాను చేసుకుపోతుంది. సాగర్ ఎడమ కాలువ ద్వారా తాగు నీటిని ముందుగానే విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నానని గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు.

# సంపాదకీయం

## విపక్షంగా విఫలం అవుతోన్న కాంగ్రెస్ !

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం అయ్యాయి. యధావిధిగానే వాయిదాలతో సమావేశాలు స్వాగతం పలికాయి. ప్రతి సమావేశంలోనూ ఇలాగే జరుగుతోంది. పార్లమెంట్ ప్రజల కోసం ఉద్దేశించిందిన్న ఇంగితం అధికార, విపక్షాలకు ఉండడం లేదు. మొక్కుబడిగా సమావేశాలకు హాజరు కావడం, బత్తా పుచ్చుకోవడం, ప్రజల నెత్తిన పన్నులు రుద్దడం అన్న తంతు కొన్నేళ్లుగా సాగుతోంది. నిజంగానే మనం ప్రజలకు న్యాయం చేస్తున్నామా అన్న ఆలోచన ఏ నాయకుడూ చేయడంలేదు. తొలిరోజే వాయిదా తీర్మానాలు ఇవ్వడం, గొడవ చేయడం వంటి చర్యలు ఈ సమావేశాల్లోనూ కనిపించాయి. దీంతో వాయిదాతో స్పీకర్ ఓం బిర్లా సమావేశాలకు శ్రీకారం చుట్టారు. గొడవ చేస్తేనే ప్రతిపక్షం అన్న రూఢి నాటుకుపోయింది. ఓ రకంగా చెప్పాలంటే ప్రధాన ప్రతిపక్షంగా కాంగ్రెస్ ఎప్పుడూ విఫలం అవుతూనే ఉంది. పార్లమెంటులో సమస్యలపై చర్చించేందుకు కొన్ని పద్దతులు ,రూల్స్ ఉన్నాయి. ఏ సమస్యనైనా చర్చించి, జవాబు రాబట్టడం ద్వారా ప్రభుత్వాన్ని నిలదీయవచ్చు. కానీ కాంగ్రెస్ అలా చేయడం లేదు. ఇండియా కూటమిగా జట్టు కట్టినా పార్లమెంట్ అంటే అధికార బిజెపికి భయం లేకుండా పోతోంది. ఎందు కంటే బలహీనమైన ప్రతిపక్షం, పేలవమైన తీరు కారణంఅని చెప్పవచ్చు. పార్లమెంట్ సమావేశాలు ఆగస్ట్ 21 వరకు అంటే దాదాపు నెలరోజుల పాటు కొనసాగనున్నాయి. ఆగస్టు12 నుంచి 18 వరకు సమావేశాలకు సెలవులు ఉంటాయి. ఈ సమావేశాల్లో మొత్తం 7 పెండింగ్ బిల్లులతో పాటు మరో 8 బిల్లులను కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టనుంది. ఇక, దేశ భద్రతకు సంబంధించిన పలు కీలక విషయాలను పార్లమెంటులో చర్చించాలని ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ వంటి వాటిపై చర్చించాలని ఇండియా కూటమి పట్టుపట్టాలని కోరుకుంటోంది. తానే యుద్ధం ఆపించానని ట్రంప్ పదేపదే చెప్పడం, దేశ ఆంతరంగిక విషయాలలో ప్రమేయం అయిందని కాంగ్రెస్ విమర్శిస్తోంది. ట్రంప్ వ్యాఖ్యలపై మోడీ పార్లమెంట్‌లో ప్రకటన చేయాలని, ఇంతకు అమెరికా పట్ల ఎటువంటి వైఖరి ఉందనేది తెలియచేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేయనున్నాయి. ఈ నేపథ్యంలో పార్లమెంట్ సమావేశాలు వాడీ వేడీగా జరగ నున్నాయి. అయితే, ఆపరేషన్ సింధూర్‌పై చర్చించేందుకు సిద్ధమేనని ఇప్పటికే కేంద్రం స్పష్టం చేసింది. నిజానికి ఈ సమస్యలను ఏదో ఒకరూపంలో చర్చించి, సమాధానాలు రాబట్టవచ్చు. ప్రశ్నోత్తరాల సమయంలో వాటిని కొనసాగించడం ద్వారాను సమస్యలకు పరిష్కారం కనుగొనవచ్చు. కానీ ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ అలా చేయడం లేదు. కేవలం రచ్చచేయడం ద్వారా వార్తల్లోకి ఎక్కాలని చూస్తోంది. ప్రజలు ఆశిస్తున్నది ఏమిటో గుర్తించి అందుకు అనుగుణంగా ఎజెండాను రూపొందించుకోవడంలో కాంగ్రెస్ ప్రతిసారీ విఫలం అవుతోంది. పార్లెంట్ లోపలా,బయటా విధానాల రూపకల్పనలో కాంగ్రెస్ నాయకత్వం విఫలమవుతోంది. 75 ఏళ్లకు చేరువలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పోటీపడటంలో 50 ఏళ్లు పైబడిన రాహుల్‌గాంధీ వెనుకబడుతున్నారు. దీనికి కారణం స్పష్టమైన విధానాలు. నాయకత్వ లోపాలే కారణంగా చెప్పాలి. పార్లమెంట్ సమావేశాలు అనగానే ప్రజలు ఏమి కోరుకుంటున్నారన్న ఆలోచనలు చేయాలి. పార్లమెంటులో ఎలా చర్చిస్తే ప్రభుత్వాన్ని నిలదీయవచ్చన్న వ్యూహం ఉండాలి. ఇలాంటి వ్యూహాలు లేకపోవడం వల్లనే కాంగ్రెస్ కాలక్రమంలో మెజారిటీ ప్రజలకు దూరమవుతోంది. అలాగే యువతరానికి పూర్తిగా దూరమయ్యారు. సమస్యలు ఎదురైనప్పుడు సత్తా చాటాలి. అందుకు పార్లమెంట్ మంచి వేదిక. ముందుతరం కాంగ్రెస్ నాయకత్వం అనుసరించిన విధానాలు ఏమిటి? ఇప్పుడు ఆ పార్టీ యువ నాయకత్వం అనుసరిస్తున్న విధానాలు ఏమిటి? అని ప్రశ్నించుకుంటే జవాబు లభించగలదు. ప్రధానంగా ఓ 20 రోజుల పాటు జరిగే పార్లమెంటులో ఏయే అంశాలు చర్చించాలి, ఎలా చర్చించాలి అనే ప్రణాళిక ఉండాలి.  కానీ అలా జరగడంలేదు. రాహుల్‌కు నాయకత్వ లక్షణాలు ఎలాగూ లేవు. కనీసం ఇతర సీనియర్ నేతలతో చర్చించి, పార్లమెంట్ వ్యూహం అనుసరించాలి. అదీ చేయడం లేదు. ఈ కారణంగా మెజారిటీ ప్రజలు క్రమంగా ఆ పార్టీకి దూరమవుతూ వచ్చారు. నెహ్రూ,ఇందిరాగాంధీ అనుసరించిన విధానాలను కూడా రాహుల్‌గాంధీ అధ్యయనం చేయకపోవడం ఆశ్చర్యంగా ఉంది. సామాజిక, రాజకీయ, ఆర్థిక పరిస్థితులను, పోకడలను ఆకళింపు చేసుకొని అందుకు అనుగుణంగా పార్టీకి దిశానిర్దేశం చేయడంలో  రాహుల్‌గాంధీ విఫలం అవుతున్నారు. మరోవైపు ప్రధాని నరేంద్ర మోదీ ప్రజల మనోభావాలకు అనుగుణం గా వ్యూహ రచన చేస్తూ పార్లమెంటులో తన వాగ్ధాటిని వినిపిస్తున్నారు. సమస్య ఏదైనా సమాధానం చెప్పడానికి ప్రభుత్వం సిద్దంగా ఉందని స్పీకర్ ఓంబిర్లా ప్రకటించారు. అలాంటప్పుడు సమస్యను ఎలా, ఎప్పుడు చర్చించాలన్న వివేచన చేసుకోవాలి. అదేపనిగా వాయిదా తీర్మానాలు ఇవ్వడం, వాటిని స్పీకర్ తిరస్కరించడం షరామామూలుగా జరిగే ప్రక్రియ. అలాకాకుండా సమస్యలను గుర్తించి, వాటిపై అధ్యయనం చేసి, నోటీసులు ఇచ్చి చర్చకు పట్టుబట్టాలి. అలా చేయడంలో కాంగ్రెస్, దానిని అనుసరిస్తున్న ఇతర పార్టీలుకూడా విఫలం అవుతున్నాయి. తక్షణ చర్చ అన్నది దేశంలో కొంపలు అంటుకుంటే తప్ప జరగదు. ఈ మాత్రం కూడా తెలియని వారు మన నేతులగా ఉండడం దేశం చేసుకున్న దౌర్భాగ్యం. పార్లమెంట్ సమయాన్ని వృధా చేయకుండా సమస్యలను చర్చించేలా చేస్తు తప్ప ప్రజలు నమ్మరు. ప్రధాని మోదీ అనుసరిస్తున్న విధానాలు ఏమిటి? ఎన్నికల్లో ఆయన విజయాలు అందుకోవడానికి కారణం ఏమిటి? అని అధ్యయనం చేయకుండా కాలం చెల్లిన నినాదాలను అందిపుచ్చుకోవడం అవివేకం అవుతుంది. అందుకే భారతీయ జనతా పార్టీ మెజారిటీ ప్రజలకు చేరువ అవుతుండగా, కాంగ్రెస్ పార్టీ దూరమవుతోంది. ఈ వాస్తవాన్ని గుర్తించ కుండా, యువతరం మనోభావాలతో పొంతన లేకుండా రాహుల్‌గాంధీ ఆలోచనలు ఉండటం కాంగ్రెస్ పార్టీకి శాపంగా పరిణమిస్తోంది. అలాగే పార్లమెంట్ సమావేశాల్లో అర్థవంతమైన చర్చలకు ఆస్కారం లేకుండా పోతోంది. ప్రజల సమస్యలపై చర్చకు అవకాశం లేకుండా పోతోంది. దీనికి ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్‌దే బాధ్యత అని చెప్పక తప్పదు.

# లిక్కర్ మాఫియా గుప్పిట్లో ప్రభుత్వం



### కల్లు కాంపౌడ్‌లను ఎత్తేసే కుట్ర
### కులవృత్తులను అగౌరవపరుస్తున్న కాంగ్రెస్
### మండిపడ్డ మాజీమంత్రి శ్రీనివాసగౌడ్

హైదరాబాద్,జూలై21 :  కుల వృత్తులను కాపాడుతామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు వాటిని నాశనం చేయాలని చూస్తుందని మాజీ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఏ కుల వృత్తిపై ప్రభుత్వం దృష్టి సారించడం లేదన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు. ఆదాయం వచ్చే కుల వృత్తులను ప్రభుత్వం నాశనం చేయాలని చూస్తోందన్నారు. గీత కార్మికులకు ఐదు ఎకరాల పొలం ఇస్తామని చెప్పారు. గీత కార్మికులు చెట్లపై నుంచి పడి చనిపోతే రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇస్తామని ప్రభుత్వం చెప్పింది. లిక్కర్ మాఫియాకు తలొగ్గి కల్లుగీత వృత్తిని బంద్ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది. కల్లు కంపౌండ్ ద్వారా పది కులాలు బ్రతుకుతున్నాయి. ఉప్పల్‌లో తాటి చెట్లు- కొట్టి గీత కార్మికులకు నష్టం చేశారు. కల్లు కంపౌండ్‌ను నిషేధిస్తామని ప్రభుత్వం లీకులు ఇస్తోంది. లిక్కర్ కంపెనీలు, డిస్టలరీలన్నీ ఒకరిద్దరి చేతుల్లో నడుస్తున్నాయి. లిక్కర్ కంపెనీల కమీషన్లకు కక్కుర్తిపడి, లిక్కర్ మాఫియాకు తలొగ్గి కల్లు కాంపౌండ్ బంద్ చేయాలని చూస్తున్నారని మండిపడ్డరు. కల్లులో మీరే ఏదో కలిపి కుట్ర చేస్తూ ఓఆర్ఆర్ లోపల కల్లుపై నిషేధం విధించాలని చూస్తున్నారు. కుల వృత్తిని అవమానించే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోంది. రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయిని నిషేధించడంలో ప్రభుత్వం ఎందుకు విఫలం అవుతుంది. కల్తీ పాలు అరికట్టడంపై ప్రభుత్వం ఎందుకు దృష్టి పెట్టడం లేదు. రాష్ట్రంలో విచ్చలవిడిగా ఫార్మా కంపెనీలకు పర్మిషన్లు ఇస్తున్నారు. ఇతర రాష్ట్రాల్లో నిషేధించిన బీర్లను తెలంగాణలో అమ్ముతున్నారని అన్నారు. నియోజకవర్గంలో ఒక్కో ఎమ్మెల్యేకు 10 నుంచి 15 లక్షలు ఇస్తున్నారు. దాదాపు 35 మంది ఎమ్మెల్యేలు నెలవారీ డబ్బులు తీసుకుంటు-న్నారు. కల్తీ కల్లును ప్రోత్సహిస్తున్నది ఎవరనేది ప్రభుత్వం తేల్చాలి. గీత సంఘాల నుంచి ఎమ్మెల్యేలు డబ్బులు తీసుకుంటూ కల్తీ కల్లును ప్రోత్సహిస్తున్నారా? బిఆర్ఎస్ హయాంలో జిల్లాకో నీరా కేంద్రం పెట్టాలని భావించాం. హైదరాబాద్ నగర నడిబొడ్డున నీరా కేఫ్ పెట్టి కులవృత్తిని కాపాడాం. కల్లు కంపౌండ్ దమ్ముంటే బంద్ చేసి చూడండి. కల్లు కంపౌండ్ బంద్ చేస్తే ప్రభుత్వాన్ని నడవనీయం. మళ్లీ కేసీఆర్ సీఎం కాగానే కల్లు దుకాణాలను తెరిపిస్తాం. వైన్ షాపులు కల్లుగీత కార్మికుల కుటుంబాలకు ఇస్తాం అని ప్రకటించారు. నిజామాబాద్ జిల్లాలో గౌడ కులస్తులపై నిషేధం విధించారు. 60 మంది గౌడ కుల స్త్రీలు గుడికి వెళ్తే గుళ్లోకి రావద్దని వెనక్కి పంపారు. లక్షలు, లక్షలు మామూళ్లు తీసుకుని కల్లు దుకాణాలు బంద్ చేస్తామంటే చూస్తూ ఊరుకోం. కల్లు దుకాణాలు బంద్ పెడితే బల్కంపేట ఎల్లమ్మ తల్లి ఆలయం వద్ద మామూళ్లు తీసుకుంటున్న ఎమ్మెల్యేల పేర్లు బయటపెడతాం. హైదరాబాద్ నగర శివారు ప్రాంతంలో గీత చెట్లు- ఉన్నాయి. కల్లు కంపౌండ్ పేదోళ్లకు రిక్రియేషన్ సెంటర్ లాగా ఉంటు-ంది. తాము అధికారంలోకి వచ్చాక లిక్కర్ మాఫియా నుంచి, కల్లు కంపౌండ్ నుంచి డబ్బులు వసూలు చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. అలాగే తాటి చెట్లు- నరికిన వారిపై కేసులు పెట్టాల్సిందిగా ఆయన డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ మాట్లాడుతూ.. దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేస్తోందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి బీసీల పట్ల వివక్ష చూపుతున్నారన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ కాంగ్రెస్ పార్టీకి గుర్తుకు రాలేదా అని ఆయన ప్రశ్నించారు. 34 శాతం రిజర్వేషన్లపై 2013లో కాంగ్రెస్ పార్టీ కోర్టుకు అఫిడవిట్ ఇచ్చి, ఈసారికి మాత్రమే బీసీ రిజర్వేషన్లు అని చెప్పిందన్నారు. కాంగ్రెస్ పార్టీ మూలంగానే ఏపీ, తెలంగాణలో బీసీలకు 23 శాతం రిజర్వేషన్లు అమలు అవుతున్నట్లు- తెలిపారు. బీసీలకు రేవంత్ రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీసీల పట్ల రేవంత్ రెడ్డి. ఎప్పుడూ సానుకూలంగా లేరన్నారు. 2018లో మహారాష్ట్రలో ఆర్డినెన్స్ ఇచ్చి ఎన్నికలకు వెళ్తే నామినేషన్లు తర్వాత కోర్టు తీర్పు ద్వారా ఎన్నికలు ఆగిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ కోర్టుకు వెళ్లడంతోనే బీసీలకు గతంలో రిజర్వేషన్లు రాలేదన్నారు. బీసీ రిజర్వేషన్లపై రాహుల్ గాంధీ వద్దకు తీసుకువెళ్లి కేంద్రంపై పోరాటం చేస్తామని రేవంత్ రెడ్డి అబద్ధాలు చెప్తున్నారన్నారు. బీసీ రిజర్వేషన్లను 9వ షెడ్యూల్‌లో చేర్చి ఎన్నికలు నిర్వహించాలని భిక్షమయ్య గౌడ్ చెప్పారు. తుంగతుర్తి నియోజకవర్గం పర్యటన సందర్భంగా గౌడన్నలకు ఇస్తామన్న హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేసిన శ్రీకాంత్ అనే యువకుడిని కొట్టించారన్నారు. జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న జిల్లాగా నామకరణం చేస్తామని చెప్పి రేవంత్ రెడ్డి మాట తప్పారన్నారు. శ్రీకాంత్‌పై జరిగిన దాడికి సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని పేర్కొన్నారు. కల్లు అనేది ప్రకృతి పానీయమని, అలాంటి కల్లుని నిషేధించాలని ప్రభుత్వం చూస్తోందని కల్లుగీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ అన్నారు. కల్తీ కల్లును కచ్చితంగా అరికట్టాలి. కానీ ఆ పేరుతో కల్లును నిషేదిస్తే ఖబడ్దార్ రేవంత్ రెడ్డి అని ఆయన హెచ్చరిం చారు. కల్లు మండువాలు, కల్లు గీత కార్మికుల జోలికి వస్తే రాజకీయంగా సంగతి తెలుస్తా మన్నారు. కల్లుగీత కార్మికులకు 25 శాతం వైన్ షాపులు కేటాయిస్తామని హామీ ఇచ్చి మాట తప్పారని దుయ్యబట్టారు. కల్లుగీత కార్మికులను దొంగల్లా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని, గీత కార్మికుల ఉసురు ప్రభుత్వానికి కచ్చితంగా తగులుతుందన్నారు. నీరా కేఫ్‌ను హైదరాబాద్ నగరంలో పెడితే కాంగ్రెస్ వచ్చాక ఆగం చేసిందన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నేతలు గట్టు- రాంచందర్ రావు, నాగేందర్ గౌడ్ పాల్గొన్నారు.

# గురుకులాల్లో ఫుడ్ పాయిజనింగ్‌లు

### వందమంది పిల్లలు ప్రాణాలు పోయినా లెక్కలేదు
### సిఎం రేవంత్ తీరుపై మండిపడ్డ హరీష్ రావు

హైదరాబాద్,జూలై21 : ఢిల్లీకి చక్కర్లు కొట్టడం తప్ప, రాష్ట్రంలో పరిపాలనను చక్కదిద్దడం చేతగాదా సిఎం రేవంత్ రెడ్డిపై బిఆర్ఎస్ ఎమ్మెల్యే  హరీశ్ రావు మండిపడ్డారు. గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు.20నెలల కాంగ్రెస్ పాలనలో పాము కాట్లు, ఆత్మహత్యలు, ఫుడ్ పాయిజనింగ్ లతో 100కు పైగా గురుకుల విద్యార్థులు ప్రాణాలు కోల్పోతే ఎందుకు సీరియస్ గా తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కేసీఆర్ గురుకులాల ఖ్యాతిని ఎవరెస్ట్ శిఖరం ఎత్తున నిలబెడితే.. రేవంత్ రెడ్డి అధఃపాతాళానికి దిగజార్చాడని విమర్శించారు. ఇంకెంత మంది ప్రాణాలు కోల్పోతే మీ రాతి గుండె కరుగుతుందని ప్రశ్నించారు. ఇప్పటికైనా స్పందించి ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని బిఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేశారు. సంగారెడ్డి జిల్లా, నారాయణ్ ఖేడ్, నాగల్ గిద్ద మోడల్ పాఠశాలలో ఫుడ్ పాయిజన్.. నాగర్ కర్నూల్ జిల్లా పెద్ద కొత్తపల్లి గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్.. జగిత్యాల రూరల్ మండలం లక్ష్మిపూర్ గ్రామం గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలం గురుకుల కళాశాలలో ఫుడ్ పాయిజన్.. ఇలా 48 గంటల్లో జరిగిన ఈ ఫుడ్ పాయిజన్ ఘటనలు కాంగ్రెస్ అసమర్థ పాలనకు నిదర్శనాలు అని విమర్శించారు. ప్రతిపక్షాలపై నోరు పారేసుకునే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రోజురోజుకీ దిగజారుతున్న గురుకులాల దీనస్థితి కనిపించడం లేదా అని హరీశ్ రావు ప్రశ్నించారు.

# నిజాంను నిగ్గదీసిన కవి దాశరథి

### నేడు దాశరథి కృష్ణమాచార్య  జయంతి


వరంగల్,జూలై21 : నిజాం అరాచకాలకు నిలదీసిన కవి దాశరథి కృష్ణమాచార్య. ఓ నిజాం పిశాచమా అంటూ ప్రజల్లో చైతన్యం కలిగించారు. దాశరథి కృష్ణమాచార్య ఉమ్మడి వరంగల్ జిల్లా మానుకోట తాలూకా చిన్నగూడూరు గ్రామంలో జూలై 22, 1925న జన్మించాడు. వెంకటమ్మ, వెంకటాచార్యులు ఆయన తల్లిదండ్రులు. తల్లి నుండి మానవత్వం, తండ్రి నుండి పాండిత్యం అతనికి చిన్ననాటి నుంచే ఒంటబట్టాయి... 'ఓ నిజాము పిశాచమా! కానరాడు..నిన్ను బోలిన రాజు మాకెన్నడేని..తీగలను తెంపి అగ్నిలోకి దింపినావు.. నా తెలంగాణ కోటి రత్నాల వీణ.. ఈ పద్యం వినని, తెలియని తెలంగాణావారుండరు.  ఒక్కోసారి అన్పిస్తుంది ఇలాంటి పద్యాలే కవులు రాయకపోతే తెలంగాణ ప్రాంతీయ స్పృహ అందరిలో పుట్టేదా? అని. అటువంటి పద్యాలు, వచనాలు ఎన్నో ఈనేలన పురుడు పోసుకున్నాయి. మానులై ఎన్నో విజయాలూ అందించుటలో సహకరించాయి. అలాంటి ఉద్యమ సాహిత్యం, అభ్యుదయ సాహిత్యంలో తెలంగాణా అనగానే సాధారణంగా గుర్తొచ్చే కవి దాశరథి కృష్ణమాచార్యులు.నిజాం నిరంకుశ పాలనను, భూస్వామ్య వ్యవస్థను, పెట్టుబడిదారి వ్యవస్థను, అన్యాయం, అధర్మం ఉన్న ప్రతి చోటా కవితాశక్తి ధిరోదాత్తుడై కనిపించినవాడు దాశరథి. ఆయనలోని కవితాధార ఎందరో పీడించేవారిని గజగజ వణికించింది. అది అగ్నిధారై ప్రవహించింది. రుద్రవీణై వినిపించింది. అమృతాభిషేకం కురిపించి కవితా పుష్పకంలో వికసించింది. అట్లాంటి తెలంగాణా వైతాళికుడు దాశరథి. దగాకోరు



బడాచోరురజాకారు పోషకుడవువూళ్ల కూళ్లు అగ్గివెట్టిఇళ్లన్ని కొల్లగొట్టిపెద్దరికం చేస్తావాదిగి పొమ్మని- దిగి పొమ్మని పదేపదే అనేస్తానుదిగిపోవోరు-తెగిపోవోరు' అంటూ నిజాంను నిలదీశాడు. తర్వాత అరెస్టయి నిజామాబాద్ జైల్లో బంధించబడినాడు. అయిననూ ఎక్కడా వెనుదిరగక అనేకానేక రచనలు చేశారు. నిజాం నిరంకుశ పాలనను వ్యతిరేకిస్తూ జైలు గోడలపై బొగ్గుతో రాసి మన తెలంగాణ మట్టి పౌరుషాన్ని అడుగడుగునా ప్రదర్శించిన అసలైన, నిఖార్సయిన తెలంగాణా కవి దాశరథి కృష్ణమాచార్యులు.

# ఆశనే మనిషిని ముందుకు నడిపిస్తుంది!

తిరుమల : రేపటి రోజున సంతోషం పొంచి ఉందన్న ఆశతో జీవించాలి. అదే జీవన రహస్యం. అర్ధరాత్రి వేళ... భయానకంగా ఉరుముతూ మెరుస్తూ ఉంది. వాతావరణం. గాలీ, వాన! అప్పుడప్పుడూ మెరిసే వెలుగులో మాత్రమే పరిసరాలు కనిపిస్తున్నాయి. ఎక్కడో పిడుగు పడింది. క్షేమంగా క్షణం గడిస్తే చాలు, అన్నట్లుంది వాతావరణం.బిక్కుబిక్కుమంటూ ఓ పాకలో తల దాచుకున్నాడో ఒంటరి యాత్రికుడు. అయినా అతడి మస్తిష్కం వట్టిపోలేదు. ఆశాకిరణాలతో ప్రకాశమానంగా ఉంది. ఎందుకంటే ప్రస్తుత వాతావరణం భీతిగొల్పు తున్నప్పటికీ... అది శాశ్వతం కాదు! కాసేపట్లో గాలివాన వెలుస్తుంది. ఇంకా కొన్ని ఘడియల్లో అలముకున్న కారుచీకటి సైతం వీడిపోతుంది. భానూదయం అవుతుంది. ప్రపంచం తేటపడుతుంది. దైనందిన వ్యాపకాలు ఊపందుకుంటాయి. అదే ప్రపంచ, జీవిత పోకడ! అదే ఆ యాత్రికుడికి తెలిసిన జీవన రహస్యం! అందుకే భవిష్యత్‌పై ఆశతో ఏకాగ్రతతో ఏదైనా పనిచేయాలి. ముందుగా దానిపై ఇష్టం పెంచుకోవాలి. దృఢమైన సంకల్ప ంతో మనిషి ఎప్పుడైతే సర్వశక్తుల్ని ఒక పనిమీద కేంద్రీకరిస్తాడో దాన్ని అప్పుడే అతడు విజయవంతంగా పూర్తి చేయగలు గుతాడు.  ఏకాగ్రతకు ఎనలేని ప్రాధాన్యం ఉంది. భక్తుడు ఎప్పుడైతే భగవంతుడి పట్ల ప్రేమను పెంచు కుంటాడో అప్పుడు అతడి మనసు భగవంతుడి గురించి ఆలోచించడం ప్రారంభిస్తుంది. ఎందు కంటే, మనం దేన్ని ప్రేమిస్తామో సహజ ంగా దానిమీదే మనసును ఏకాగ్రం చేస్తాం. మనసు దేనిపై ఏకాగ్రమవు తుందో దాని లక్షణాలే పుణికిపుచ్చు కొంటాం. భగవంతుడిపై మనసును ఏకాగ్రం చేసినప్పుడు భగవం తుడి లక్షణాలే జీర్ణించుకుంటాం. భగవద్గీత వాటినే దైవీ సంపద అని పేర్కొంది.



ఆధ్యాత్మికం

## గ్రంధాలయ చైర్మన్‌ను సన్మానించిన యూత్ కాంగ్రెస్ నాయకులు



**కాటారం, జూన్ 21,( హైదరాబాద్ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంధాలయ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన కోట రాజబాబు గౌడ్ కు కాటారం యూత్ కాంగ్రెస్ నాయకుడు మొగిలి రాజ్ కుమార్ యాదవ్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కాటారం సబ్ డివిజన్ లో గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. సన్మానించిన వారిలో మొగిలి రాజ్ కుమార్ యాదవ్, ఆత్మకూరి స్వామి యాదవ్, బండం రాజశేఖర్ రెడ్డి, కాత్రేవుల నవీన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన స్నేహితులు



**కాటారం, జూన్ 21,( హైదరాబాద్ న్యూస్):** కాటారం మండలం ధన్వాడ గ్రామానికి చెందిన బోడ శ్రీధర్ కూతురు గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతుండగా హైదరాబాద్ హాస్పటల్లో చికిత్స పొందుతుంది. శ్రీధర్ ఆర్థిక స్తోమత లేక చికిత్స కోసం డబ్బులు లేక ఇబ్బందులు పడుతూ ఉండడంతో వారికి అండగా ఉందామని సోషల్ మీడియా వేదికగా వారి క్రికెట్ స్నేహితుడైన కుంభం మహేష్ రెడ్డి, కృష్ణ, తేజ పటేల్, సంకల్పించుకొని చేయి చేయి కలిపి చేతనైనంత సహాయాన్ని చేయాలని, సోషల్ మీడియా ద్వారా మిత్రులందరికీ సమాచారం అందించి ఫోన్ పే ద్వారా ఆర్థిక సహాయం పంపించారు. దీని ద్వారా వచ్చిన మొత్తం డబ్బులు రూ.70000 సోమవారం రోజున మిత్రులు హాస్పటల్ కు వెళ్లి అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మహేష్ రెడ్డి మాట్లాడుతూ ఆర్థిక సాయం చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటిన డిఎస్పి సూర్యనారాయణ



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి జులై 21,( హైదరాబాద్ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశాల మేరకు మారుమూల మండలం అయినటువంటి పలిమెల పోలీస్ స్టేషన్ ఆవరణలో మహాదేవపూర్ సిఐ రామచంద్ర రావుతో కలిసి కాటారం డిఎస్పి సూర్యనారాయణ మొక్కలు నాటారు. మొక్కలు నాటి 2025 వనమహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలిమెల ఎస్సై జె.రమేష్, ఆర్ఎస్సై వినోద్, సివిల్, టిజీ ఎస్పీ పోలీసులు పాల్గొన్నారు.

## గణప సముద్రం సరస్సు వద్ద గుర్తుతెలియని మృతదేహం లభ్యం





**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి జులై 21,( హైదరాబాద్ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండల కేంద్రంలోని గణప సముద్రం సరస్సు వద్ద సోమవారం కుళ్ళిన మృతదేహం లభ్యమైంది. గత రెండు రోజులుగా దుర్గంధం వస్తుండడంతో స్థానికులు గణపురం పోలీసులకు సమాచారం ఇచ్చారు. విషయం తెలుసుకున్న గణపురం ఎస్ఐ రేఖ అశోక్ ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతిచెందిన వ్యక్తి సుమారు 34 ఏళ్ల వయస్సు ఉంటుందని ఎలాంటి వివరాలు తెలియలేదని కేసు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# యువతకు ఉపాధి కల్పనలో అండగా ప్రజా ప్రభుత్వం





**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి జులై 21,( హైదరాబాద్ న్యూస్):** యువతకు ఉపాధి కల్పనలో అండగా ఉండాలన్నదే ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. సోమవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో టాస్క్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వృత్తి శిక్షణా కేంద్రాన్ని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే, టాస్క్ సీఈఓ శ్రీకాంత్, సింగరేణి జీఎం రాజేశ్వర రెడ్డి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, డిగ్రీ, పీజీ, ఇంజినీరింగ్, ఎంబీఏ తదితర ఉన్నత విద్యనభ్యసించిన నిరుద్యోగ యువతకు స్కిల్ శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. భూపాలపల్లి జిల్లా యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. నైపుణ్యం కలిగిన యువతకు బహుళ జాతి సంస్థలు ప్రాధాన్యత ఇస్తున్నాయని, టాస్క్ ద్వారా 50 పరిశ్రమలతో భాగస్వామ్యం ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు వివరించారు. శిక్షణ పొందిన అభ్యర్థులకు సింగరేణి, విద్యుత్ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు. రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, యువతలో నైపుణ్యాలను వెలికితీసేందుకు, వారికి స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా వృత్తి శిక్షణా కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని తెలిపారు. ఈ కేంద్రాలు యువత తమపై తాము ఆధారపడేలా చేయడం లక్ష్యంగా పనిచేస్తాయని పేర్కొన్నారు. అలాగే, శిక్షణా కేంద్రంలో ఫాకల్టీ ఉత్తమంగా ఉండేలా చూసుకోవాలని, కేవలం నామమాత్రంగా కాకుండా ప్రాక్టికల్ శిక్షణ ఇవ్వాలన్నారు. ఈ కేంద్రాన్ని ఉత్తమ శిక్షణా కేంద్రంగా అభివృద్ధి చేయాలని సూచించారు. సింగరేణి, జెన్కో వంటి ప్రాంతాలలో ఉపాధి అవకాశాల కోసం నిరుద్యోగ యువతకు ఈ కేంద్రాలు ఉపాధి కల్పన వేదికగా నిలవాలని ఆయన స్పష్టం చేశారు. అంతకు ముందు జిల్లా కేంద్రంలోని భాస్కర గడ్డలో రెండు పడక గదుల ఇళ్ళు మంజూరు అయిన లబ్ధిదారులకు నూతన బట్టలు పెట్టి శుభాకాంక్షలు తెలిపారు. అన్ని సౌకర్యాలు కల్పిస్తామని స్పష్టం చేశారు. అనంతరం జిల్లా కేంద్రంలో కోటి రూపాయల వ్యయంతో నిర్మించిన నూతన గ్రంధాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు తదితరులు పాల్గొన్నారు,

# శాంతి భద్రతల పర్యవేక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత

**◆ మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిల్ల శ్రీధర్ బాబు ◆ కొత్తపల్లి గోరి నూతన పోలీస్ స్టేషన్ ప్రారంభించిన మంత్రులు**





**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి జులై 21,( హైదరాబాద్ న్యూస్):** శాంతిభద్రతల పర్యవేక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, సమాచార, పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఐటీ, పరిశ్రమలద శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. సోమవారం గోరి కొత్తపల్లి మండలంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన భవనంలో పోలీస్ స్టేషన్‌ను భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరేలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు సభలో మంత్రులు మాట్లాడుతూ సమాజంలో శాంతి భద్రతలు, చట్టవ్యవస్థ పటిష్టంగా ఉండేలా పోలీస్ వ్యవస్థను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలందించేందుకు గోరి కొత్తపల్లిలో నూతన పోలీస్ స్టేషన్ ఏర్పాటైనందుకు హర్షం వ్యక్తం చేశారు. ఇది స్థానిక ప్రజలకు రక్షణకు భాసటగా నిలుస్తుందని తెలిపారు. అంతకుముందు మంత్రులు పీఎస్ నూతన భవనంలో నూతన ఎస్సై దివ్యను, కుర్చీలో కూర్చోబెట్టి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ సోమవారం నుంచి కొత్తపల్లి గోరి పోలీస్ స్టేషన్ సేవలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చాయని ప్రజలు ఏ సమస్య ఉన్న పోలీసులను ఆశ్రయించి, తమ సమస్యలు పరిష్కరించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అశోక్ కుమార్, అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, అదనపు ఎస్పీ నరేష్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, భూపాలపల్లి డిఎస్పీ సంపత్ రావు, జిల్లా అధికార యంత్రాంగం, వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజలు పాల్గొన్నారు, కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూపాలపల్లిలో జర్నలిస్టుల ధర్నా, రాస్తారోకో..

**- దుర్భాషలాడిన ఎమ్మెల్యే తీరును ఖండిస్తూ నల్ల బ్యాడ్జీలతో నిరసన..- క్షమాపణ చెప్పాలని జర్నలిస్టుల డిమాండ్..**



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి జులై 21,( హైదరాబాద్ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సోమవారం స్థానిక కాకతీయ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. విలేకరులనుద్దేశించి దుర్భాషలాడిన ఎమ్మెల్యే తీరును ఖండిస్తూ నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. వెంటనే ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి ముందు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు విలేకరుల పట్ల అసభ్యకర వ్యాఖ్యలు చేశారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని కాకతీయ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం జర్నలిస్టులందరు ఏకమై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకుని తగు నిర్ణయాలను ఏకగ్రీవంగా నిర్ణయించారు. ఈ మేరకు జిల్లాలో జరిగిన మంత్రుల పర్యటన కార్యక్రమాలను ముకుమ్మడిగా బహిష్కరించారు. ఎమ్మెల్యే అసభ్యకర వ్యాఖ్యలను ఖండిస్తూ స్థానిక కాకతీయ ప్రెస్ క్లబ్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు నల్ల బ్యాడ్జీలు ధరించి, ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా, రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ విలేకరులను ఉద్దేశించి అసభ్యకరంగా మాట్లాడిన స్థానిక ఎమ్మెల్యే సత్యనారాయణ రావు ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు, ధర్నా సందర్భంగా ట్రాఫిక్ నిలిచిపోవడంతో స్థానిక సిఐ నరేష్ కుమార్, ఎస్సై సాంబమూర్తిలు చేరుకొని విలేకరు లకు నచ్చజెప్పి ధర్నాను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 80 మంది జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బహిరంగ క్షమాపణ చెప్పాలి




**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి జులై 21,( హైదరాబాద్ న్యూస్):** భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జర్నలిస్టు సోదరులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు కొత్తూరి రవీందర్ డిమాండ్ చేశారు. భూపాలపల్లి కాకతీయ ప్రెస్ క్లబ్లో లో పత్రిక సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గం లో రాజకీయ నాయకులకు, అధికారుల కంటే భిన్నంగా ఎటువంటి ఆశ లేకుండా వేతనాలు లేకుండా ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి నాయకుల దృష్టికి తీసుకుపోతున్న పత్రిక ,మీడియా సోదరులపై స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తూన్న . ఈరోజు మీరు అధికారంలోకి రావడానికి అదే అవమానించబడ్డ మీడియా కారణమని మీకు తెలియజేస్తున్నా . జర్నలిస్టు సోదరులు లేకుంటే మీరు చేసిన ప్రోగ్రాములు మీరు చేసిన కార్యక్రమాలు ప్రజల్లోకి వెళ్లేవా అని అడుగుతా ఉన్నా మరి ఏ ఆశ లేకుండా ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు వానైనా ఎండైనా ఏ సమయంలోనైనా వెనకకుంట జనకకుండా ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలను అధికారుల దృష్టిలకు నాయకుల దృష్టికి తీసుకువచ్చి అట్టి సమస్యలను పరిష్కార దిశగా ఈరోజు జర్నలిస్ట్ సోదరులు చేస్తా ఉన్నారు మీ ఎమ్మెల్యే పదవి కంటే ఎక్కువ సేవ ఈరోజు మీడియా సోదరులు చేస్తా ఉన్నారు. కాబట్టి తక్షణమే స్థానిక ఎమ్మెల్యే గండ్ల సత్యనారాయణ రావు జర్నలిస్టు సోదరులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కోశాధికారి బొజ్జాపెల్లి మహర్షి, రేణుకుంట్ల అరవింద్, బచ్చల చిరంజీవి, గుర్రం నాగరాజ్ లు పాల్గొన్నారు.

# బెండకాయలో ఉన్న ఆరోగ్య ప్రయోజనాలు తెలుసా..?

# ఖాళీ కడుపుతో ఇలా వాడితే బోలెడు లాభాలు..



బెండకాయ చాలా మందికి ఇష్టమైన కూరగాయ. దీంతో ఎన్నో రకాల వంటకాలు తయారుచేస్తాం. బెండకాయ ఫ్రై, బెండకాయ మసాలా, కర్రీ, చారు ఇలా ఎన్నో వంటకాలు. అయితే, రోజూ ఖాళీ కడుపుతో బెండకాయ నీళ్లు తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయని నిపుణులు చెబుతున్నారు. బెండాకాయను రాత్రంతా నీళ్లలో నానబెట్టి మర్నాడు ఉదయం ఈ నీటిని తాగాలని చెబుతున్నారు. బెండకాయ నీటి కోసం ముందుగా లేత బెండకాయలను నాలుగు తీసుకుని శుభ్రంగా వాష్ చేసుకోవాలి. ఆ తర్వాత వాటిని నిలువునా, అడ్డంగా ముక్కలుగా కట్ చేసుకోవాలి. ఒక బౌల్‌లో డ్రింకింగ్ వాటర్ పోసి అందులో కట్ చేసుకున్న బెండకాయ ముక్కలు వేయాలి. రాత్రంతా అవి నీటిలో బాగా నానిపోతాయి. ఆ మర్నాడు బెండకాయ నీటిని వడకట్టి నీటిని తాగండి. ఇక దీంతో కలిగే లాభాలు తెలిస్తే ఆశ్చర్యపోతారు.. బెండకాయలో ప్రోటీన్, కార్బోహైడ్రేట్లు, ఫైబర్, మాంగనీస్, విటమిన్ సి కలిగి




ఉంటాయని చెప్పారు. ఇందులో విటమిన్ బి, సి, ఫోలిక్ యాసిడ్, ఫైబర్ పుష్కలంగా ఉన్నాయి. ఇది ఆకలిని తగ్గిస్తుంది. తద్వారా బరువు తగ్గడానికి సహాయపడుతుంది. అలాగే, ఫెన్నెల్ వాటర్ శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచడానికి, జీవక్రియను పెంచడానికి సహాయపడుతుంది. బెండకాయలో మాంగనీస్ ఉంటుంది. ఇది జీవక్రియ, రక్తంలో చక్కెర నియంత్రణకు కీలకమైన ఖనిజం. బెండకాయలో కరిగే, కరగని ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. రక్తంలో చక్కెరను నియంత్రించడంలో ఇది ప్రభావవంతంగా ఉంటుంది. ఇది శరీరం నుండి కార్బోహైడ్రేట్ల శోషణను నెమ్మదిస్తుంది. జీర్ణక్రియను ఆలస్యం చేస్తుంది. బెండకాయలో విటమిన్ ఎ, సి మరియు యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇది రక్తాన్ని శుద్ధి చేయడంతోపాటు టాక్సిన్స్‌ను బయటకు పంపుతుంది. ఇది చర్మం వృద్ధాప్య ప్రక్రియను ఆలస్యం చేయడంలో, మచ్చలు ఇతర చర్మ సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. బెండకాయలో ఫైబర్, ప్రోటీన్, కార్బోహైడ్రేట్లు, కాల్షియం, ఫాస్పరస్ పుష్కలంగా లభిస్తాయి. ఐరన్, పొటాషియం, మెగ్నీషియం, సోడియం, కాపర్ వంటి పోషకాలు ఉన్నాయి. బెండకాయ రోగనిరోధక వ్యవస్థపై సానుకూల ప్రభావాన్ని చూపుతుంది. బెండకాయలో ఫ్లేవనాయిడ్స్, పాలీఫెనాల్స్ వంటి యాంటీఆక్సిడెంట్లు అధికం. కళ్లకు , ఎముకలకు బెండకాయ చాలా మంచిది. మధుమేహ వ్యాధిగ్రస్తులకు బెండకాయ చాలా మంచిది. ఉదయాన్నే ఖాళీ కడుపుతో బెండకాయ నానబెట్టిన నీటిని తాగితే రక్తంలో చక్కెర స్థాయి అదుపులో ఉంటుంది. కొలెస్ట్రాల్ స్థాయిలను అదుపులో ఉంచడంలో సహాయపడుతుంది. గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. బెండకాయలో క్యాన్సర్ నిరోధక గుణాలు ఉన్నాయి. పేగు క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని తగ్గిస్తుంది. కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుచడంలో బెండకాయ సహాయపడుతుంది. బరువు తగ్గడానికి, రక్తపోటు నియంత్రణలో బెండకాయ సహాయపడుతుంది. బెండకాయను ఉడికించేటప్పుడు నూనె తక్కువ వాడితే ఆరోగ్యానికి మంచిది.

# ఆరు గంటల కంటే తక్కువగా నిద్రపోతున్నారా.. అయితే మీ బాడీ ఇక షెడ్డుకే, లేటెస్ట్ సర్వేలో షాకింగ్ నిజాలు

నిద్ర లేమి చాలా మందికి జీవితంలో ఒక భాగమైపోయింది. డిజిటల్ క్రియేటర్స్ అవార్డ్‌లో ఇటీవల జరిగిన ఇంటరాక్షన్ సందర్భంగా, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కూడా మనిషి నిద్ర ప్రాముఖ్యతను హైలైట్ చేశారు. చాలామంది తమ నిద్ర దినచర్యకు సంబంధించి క్రమశిక్షణతో లేరని నొక్కి చెప్పాడు. ప్రపంచ నిద్ర దినోత్సవం సందర్భంగా లోకల్ సర్కిల్స్ నిర్వహించిన తాజా సర్వేలో గత రెండేళ్లలో, రోజుకు 7 గంటలు కూడా నిరంతరాయంగా నిద్రపోవడంలో అనేక మంది పౌరులు సమస్యలు ఎదుర్కొంటున్నారని వెల్లడించింది. సర్వే ప్రకారం, 61 శాతం మంది భారతీయులు గత 12 నెలల్లో రాత్రిపూట 6 గంటల కంటే తక్కువ నిరంతరాయంగా నిద్రపోగా, 38 శాతం మంది రాత్రిపూట 4 నుండి 6 గంటల నిరంతరాయ నిద్రను పొందుతున్నారు. వారిలో దాదాపు 23 శాతం మంది పౌరులు 4 గంటల వరకు నిద్రపోవడం లేదట. అయితే 50 శాతం మంది ప్రజలు రోజుకు 6 గంటల కంటే తక్కువ నిద్రపోతున్నారట. సర్వేలో అత్యంత ఆందోళనకరమైన విషయం ఏమిటంటే, ఇంతకు ముందు నిర్వహించిన సర్వేలతో పోల్చినప్పుడు, ప్రతిరోజూ 6 గంటల కంటే తక్కువ నిద్రపోయే భారతీయ పౌరుల శాతం 2022లో 50 శాతం నుండి 2023లో 55 శాతానికి పెరిగింది. 2024లో నిద్ర లేమి ఫిర్యాదులతో ప్రతివాదులు 61 శాతానికి నిరంతరంగా పెరుగుతున్నారని సర్వే పేర్కొంది. 72 శాతం మంది ప్రతివాదులు నిద్రలో ఒకటి లేదా అంతకంటే ఎక్కువ సార్లు వాష్‌రూమ్‌ని ఉపయోగించడం కోసం మేల్కొంటారని చెప్పారు. అంతరాయం లేని నిద్ర వెనుక మానసిక ఆరోగ్య సమస్యల నుండి శారీరక ఆరోగ్య సమస్యల వరకు ఉండవచ్చు. ఇక దాదాపు 72 శాతం మంది తమ నిద్రలో ఒకసారి లేదా అంతకంటే ఎక్కువ సార్లు వాష్‌రూమ్‌ని ఉపయోగించారు. సర్వేలో దాదాపు 43 శాతం మంది వ్యక్తులు నిద్రపోవడానికి చాలా సమయం తీసుకుంటున్నారని, ఇక ఉదయాన్నే ఇంటి కార్యకలాపాలకు దూరంగా ఉంటారని చెప్పారు. -19 మహమ్మారి సమయంలో వారి నిద్ర నాణ్యత క్షీణించిందని సర్వేలో పాల్గొన్న 26 శాతం మంది వ్యక్తులు గుర్తించారు. యోగ, ధ్యానం నిద్ర నాణ్యతను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. మంచి నిద్ర కోసం కొన్ని చిట్కాలు రోజూ నడవడం, గంటపాటు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల నిద్ర మెరుగుపడుతుంది. ఆరోగ్యంగా తినండి లేదా తేలికపాటి రాత్రి భోజనం చేయండి. రాత్రి భోజనం, నిద్రవేళ మధ్య 3 గంటల గ్యాప్ ఉంచండి. నిద్రకు 3 గంటల ముందు టీ లేదా కాఫీకి దూరంగా ఉండండి. మంచి నిద్ర కోసం మీరు పుస్తకాన్ని చదవవచ్చు. ధ్యానం చేయవచ్చు

# తెలంగాణలో ఫారెస్ట్ పోలీస్ స్టేషన్లు..!

- రాష్ట్ర వ్యాప్తంగా 300 ఏర్పాటుకు కసరత్తు
- బీఆర్ఎస్ హయాంలో ప్రతిపాదనలు
- సాధ్యాసాధ్యాలపై కాంగ్రెస్ ప్రభుత్వం సమాలోచనలు
- తరచూ అటవీ శాఖ అధికారులపై దాడులు
- భూముల ఆక్రమణ కాకుండా పకడందీ ప్లాన్
- ఆయుధాల ప్రతిపాదనపై పరిశీలన



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి జూలై 21( హైదరాబాద్ న్యూస్ ):** త్వరలోనే రాష్ట్రంలో ఫారెస్ట్ పోలీస్ స్టేషన్లు రాబోతున్నాయి. అటవీ శాఖ అధికారులకు ఇవి ఎంతగానో దోహదపడనున్నాయి. గత బీఆర్ఎస్ పాలనలోనే అటవీ శాఖ అధికారులు ప్రతిపాదనలు పంపగా ఆ ఫైల్కుమోక్షం లభించలేదు. ఈ మధ్య కాలంలో అటవీ శాఖ అధికారులపై దాడులు పెరిగి పోతుండడంతో ప్రభుత్వం పోలీస్ స్టేషన్ల ఏర్పాటుపై కసరత్తుచేస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారుల రక్షణ కోసం ఆయుధాలు ఇస్తామని ప్రకటించింది. దానిపై ఇంకా ప్రభుత్వం నుంచి అధికారికంగా ఉత్తర్వులు వెలువడలేదు.సమాలోచనలు చేస్తున్నట్లుసమాచారం.

**అటవీ భూమి అన్యాక్రాంతం:** రాష్ట్రవ్యాప్తంగా అటవీ శాఖకు చెందిన భూమి అన్యాక్రాంతం అవుతున్నది. నానాటికి అటవీ విస్తీర్ణం తగ్గుతున్నది. దానిని పెంచేందుకు, భవిష్యత్ తరాలను కాపాడేందుకు వన మహోత్సవ కార్య క్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నది. అయినప్పటికీ ఆశించిన స్థాయిలో అటవీ విస్తీర్ణం పెరగడం లేదని అధికారిక లెక్కలే చెబుతున్నాయి. అటవీ భూములను రక్షించేందుకు అధికారులు కృషి చేస్తున్న తరుణంలో వారిపై గిరిజన, గిరిజనేతరుల మధ్య తరచూ గొడవలు చోటు చేసుకుంటున్నాయి. అంతేకాదు అధికారులపై దాడులు జరుగుతున్నాయి. దీంతో వారు భూ ఆక్రమణను అడ్డుకునేందుకు ఆలోచించాల్సిన పరిస్థితి నెలకొన్న ది. తమకు రక్షణ కల్పించాలని అధికారు లు ప్రభుత్వానికి పలుమార్లు విన్నవించు కున్నారు. అయితే, ప్రభుత్వం సైతం ఈ అంశాన్ని సీరియస్ గా తీసుకొని ఫారెస్ట్ పోలీస్ స్టేషన్ల అంశాన్ని పరిశీలన చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. పోలీస్ స్టేషన్ల మాదిరిగా అటవీశాఖ పరిధిలో





## గతంలో భూపాలపల్లి ఫారెస్ట్ అధికారులపై దాడులు

ఫారెస్ట్ స్టేషన్ల ఏర్పాటు సాధ్యాసాధ్యాలపై ఉన్నతాధికారులతో సైతం చర్చించినట్లు తెలిసింది. త్వరలోనే స్టేషన్ల అంశం కొలిక్కి రాబోతుందని సమాచారం. **బీఆర్ఎస్ హయాంలో నిర్లక్ష్యం:** భద్రాద్రి జిల్లా ఎర్రబోడు అటవీ ప్రాంతంలో ఎఫ్ఆర్వో శ్రీనివాసరావు 2022లో దారుణ హత్యకు గురయ్యారు. దీనిని గత బీఆర్ఎ స్ ప్రభుత్వం సీరియస్ గా తీసుకుంది. అధి కారులపై దాడులు చేస్తే సహించేది లేదని స్పష్టం చేసింది. ఆ సమయంలో రాష్ట్రంలో 300 ఫారెస్ట్ పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని అటవీ శాఖ ప్రతిపాదనలు పంపింది. తొలి విడుతలో 30. ఒక్కో స్టేషన్కు 18 మంది సిబ్బందిని నియమిం చాలని కోరింది. అటవీ శాఖలో చురుగ్గా విధులు నిర్వర్తిస్తున్న యువతకు ఈ స్టేషన్ల లో అవకాశం కల్పించాలని భావించింది. కానీ, గత ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ప్రతిపాదనలు కాగితాలకే పరిమితమయ్యాయి. **త్వరలోనే నిర్ణయం** ఈ మధ్యకాలంలో పోడు భూముల వ్యవహారంలో అటవీ అధికారులకు, గిరిజన, గిరిజనేతరుల మధ్య వివాదాలు జరుగుతున్నాయి. కొత్తగూడెం జిల్లాలోని చంద్రుగొండ మండలంలో పలుమా రు అధికారులపై దాడులు జరిగాయి. ఇచ్చోడమండలంలో, కన్నాయిగూడెంలో, తాడ్వాయి రేంజ్ పరిధిలోని దామరవాయి గ్రామ శివారులో పోడు చేస్తున్నారనే సమాచారం మేరకు వెళ్లిన సిబ్బందిపై దాడి చేసిన ఘటనలు ఉన్నాయి. తాజాగా ఆదివారం ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలోని కేశవపట్నంలో కవ్వాల్ రిజర్వ్ పరిధిలోని 71, 72 కంపార్ట్మెంట్లో మొక్కలు నాటేందుకు వెళ్లిన అటవీ అది కారులపై పోడు రైతులు, ముల్తానీలు దాడి చేశారు. దీంతో మళ్లీ ఫారెస్ట్ స్టేషన్ల ప్రతి పాదన తెరపైకి వచ్చినట్లు విశ్వసనీయ సమాచారం అటవీ అధికారులు, సిబ్బంది రక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటు న్నది. అయితే, ఆయుధాల అంశంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం కావడంతో ప్రభుత్వం మళ్లీ పునరాలోచిస్తున్నట్లు సమాచారం. అటవీ అధికారులు తమ రక్షణకు ఆయుధాలు కావాలని ఇప్పటికే పలుమార్లు విజ్ఞప్తులు చేశారు. ప్రభుత్వం మాత్రం సమగ్రంగా ఆలోచించి త్వరలోనే నిర్ణయం తీసుకోబోతున్నట్లు సమాచారం.

## ప్రైవేట్ పాఠశాలల జిల్లా అధ్యక్షునిగా శశిధర్ రావు



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి 21( హైదరాబాద్ న్యూస్ ):** భూపాల్ పల్లి జిల్లా ప్రైవేట్ పాఠశాలల జిల్లా అధ్యక్షునిగా వాల శశిధరరావును సోమవారం రోజు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాటారం లో జరిగిన కార్యక్రమంలో మలహర్ మండలం బ్రిలియంట్ పాఠశాల కరస్పాండెంట్ శశిధర్ రావును జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నట్లు ఎన్నికల పరిశీలకులు కొట్టి శ్రీశైలం తెలిపారు. పాఠశాలల సమస్యలు తీర్చడానికి కృషి చేస్తాననీ శశిధర్ రావు అన్నారు. త్వరలో జిల్లా పూర్తిస్థాయి కమిటీ నియమిస్తామని ఆయన సందర్భంగా తెలిపారు.

## గ్రంధాలయ చైర్మన్‌ను సన్మానించిన ముస్లిం నాయకులు



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి జులై 21,( హైదరాబాద్ న్యూస్):** భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా నియమితులైన. కోటరాజబాబు ను ముస్లిం హక్కుల పోరాట సమితి జిల్లా ఉప అధ్యక్షులు ఎమ్ డి అమీన్.మహాదేవపూర్ మండల ఉప అధ్యక్షులు అహ్మద్ ఖాన్, కార్యదర్శి ఖమర్ పాషా, శాలువాతో సన్మానించారు అనంతరం వారు మాట్లాడుతూ మహాదేవపూర్ మండలం నుండి అంచలంచేలుగా ఎదుగుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టినందుకు వారు పడ్డ కష్టానికి ఫలితం దక్కిందని సంతోషం వ్యక్తం చేశారు వారి నియమానికి కృషిచేసిన ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అహ్మద్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## గుడ్డు- పాలు..ఇందులో ఆరోగ్యానికి ఏది ఎక్కువ ప్రయోజనకరం!

గుడ్డు, పాలు రెండూ ఎక్కువ పరిమాణంలో తీసుకుంటారు. అయితే ఎప్పుడూ చర్చకు వచ్చే ప్రశ్న ఒకటుంది. అదేంటంటే రెండు గుడ్లు లేదా పాలల్లో ఏది ఎక్కువ ప్రయోజనకరం. ఈ రెండింటిలోనూ శరీరానికి మేలు చేసే పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. గుడ్లు, పాలు రెండింటిలో ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. కండరాల పెరుగుదలను మెరుగుపరచాలనుకునే వ్యక్తులు గుడ్లు, పాలు తీసుకోవడం మంచిది. రెండింటిలో విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి. అయితే మరింత ప్రయోజనకరమైనది ఏమిటో తెలుసుకుందాం. ఒక గుడ్డులో ఎలాంటి పోషకాలు ఉంటాయి? హెల్త్‌లైన్ నివేదికల ప్రకారం, ఒక ఉడికించిన గుడ్డు (1 గుడ్డు)లో 6.3 గ్రాముల ప్రోటీన్, 77 కేలరీలు, 5.3 గ్రాముల మొత్తం కొవ్వు, 212 మిల్లీగ్రాముల కొలెస్ట్రాల్, 0.6 గ్రాముల కార్బోహైడ్రేట్లు, 25 మిల్లీగ్రాముల కాల్షియంతో పాటు విటమిన్ విటమిన్ 2, విటమిన్ 12, విటమిన్ బి5, ఫాస్పరస్, సెలీనియం వంటి అనేక పోషకాలు కూడా ఉన్నాయి. ఇంకో విషయం ఏంటంటే ఇది కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉంటుంది. అయితే ఇది రక్త కొలెస్ట్రాల్‌పై తక్కువ ప్రభావాన్ని చూపుతుంది. అలాగే గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచదు. అధిక కొలెస్ట్రాల్ ఉన్నవారు గుడ్లు తీసుకునే ముందు వారి వైద్యుడిని లేదా డైటీషియన్‌ను సంప్రదించాలి. ఒక కప్పు పాలలో ఎలాంటి పోషకాలు ఒక కప్పు పాలలో అంటే 250 గ్రాముల పాలు. 8.14 గ్రాముల అధిక నాణ్యత గల ప్రోటీన్, 152 కేలరీలు, 12 గ్రాముల పిండి పదార్థాలు, 12 గ్రాముల చక్కెర, 8 గ్రాముల కొవ్వు, 250 మిల్లీగ్రాముల కాల్షియం, విటమిన్ 12, రిబోఫ్లావిన్, ఫాస్పరస్, అనేక ఇతర పోషకాలు ఉన్నాయి. పాలలో 88 శాతం నీరు ఉంటుంది. ఇది శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచడంలో సహాయపడుతుంది. పాలలో కొంత వెయ్ ప్రోటీన్ కూడా ఉంటుంది. ప్రోటీన్‌తో పాటు, పాలు కాల్షియం అద్భుతమైన మూలంగా పరిగణించబడుతుంది. ముఖ్యంగా పాల నుండి లభించే కాల్షియం శరీరం సులభంగా గ్రహించబడుతుంది. రెండింటిలో ఏది ఎక్కువ ప్రయోజనకరం? ఇప్పుడు మనం పాలు, గుడ్లను పోల్చినట్లయితే రెండింటిలో మంచి మొత్తంలో ప్రోటీన్లు ఉంటాయి. కానీ పాలలో గుడ్లు కంటే ఎక్కువ కాల్షియం ఉంటుంది. గుడ్లలో కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉంటుంది. కానీ పాలలో ఉండదు. రెండూ చాలా ఎక్కువ కేలరీలు కలిగి ఉండవు. తినడానికి సురక్షితంగా పరిగణించబడతాయి. కానీ మీరు శాఖాహారులైతే పాలను సమృద్ధిగా తీసుకోండి. కానీ గుడ్లు తింటే వారానికి 4 నుంచి 5 గుడ్లు తినొచ్చు. మరోవైపు మీరు ప్రతిరోజూ పాలు తాగవచ్చు. ఎందుకంటే ప్రతిరోజూ పాలు తాగడం వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ రావు.

## మందుబాబులు ఇది మీకు తెలుసా..! ఆల్కహాల్.. మెదడుపై ఎంతసేపట్లో ఎఫెక్ట్ చూపుతుంది..?

సాధారణంగా చాలామంది మానసిక ఉల్లాసం కోసం మద్యం సేవిస్తుంటారు. మద్యం అలవాటు, ఆల్కహాల్ తాగడం అనేది కొందరికి హాబీ, కొందరికి అలవాటు. మద్యానికి అలవాటు పడిన చాలా మంది దానికి బానిసలయ్యారు. ఇప్పుడు చాలా పార్టీలలో ఆల్కహాల్ ప్రత్యేక విందుగా, స్టేటస్ సింబల్‌గా ఏర్పాటు చేస్తున్నారు. మద్యం అలవాటుతో మెదడు ఉత్తేజితమవుతుంది. ఆల్కహాల్ తాగిన వెంటనే శరీరంలో ఉత్సాహం పెరుగుతుంది. అయితే మద్యం మెదడుపై ప్రభావం చూపడానికి ఎంత సమయం పడుతుందో తెలుసా? మద్యానికి సంబంధించిన కొన్ని ఆసక్తికరమైన విషయాలు ఇక్కడ తెలుసుకుందాం.. మద్యం సేవించిన తర్వాత ఎంతకాలం అది మెదడుపై ప్రభావం చూపుతుందనే విషయంపై అధ్యయనం చేసిన పరిశోధకులు పలు విషయాలను వెల్లడించారు. ఒక పరిశోధన ప్రకారం, మద్యం తాగిన 6 నిమిషాల తర్వాత మెదడుపై ప్రభావం చూపుతుందని తేల్చారు. అప్పుడు శరీరంలో ఉత్పత్తయ్యే డోపమైన్, ఎండార్ఫిన్ లాంటి హార్మోన్లు మెదడును తాత్కాలికంగా ఉత్తేజపరుస్తాయి. అలాంటి ఆల్కహాల్ ఎఫెక్ట్ ప్రభావం పురుషులు, స్త్రీలపై సమానంగా ఉంటుందా అనే విషయానికి వస్తే.. మద్యం మత్తు పురుషులు, స్త్రీలను భిన్నంగా ప్రభావితం చేస్తుందని చెప్పారు. ప్రపంచంలోనే బలమైన బీర్‌లో ఆల్కహాల్ ఎంత శాతం ఉందనే దానిపై కూడా పరిశోధకులు విశ్లేషించారు. ప్రపంచంలోనే అత్యంత బలమైన బీర్‌లో 67.5 శాతం ఆల్కహాల్ ఉంటుందని వెల్లడించారు. ఇకపోతే, కొందరు మహిళలకు మద్యం అలవాటు ఉంటుంది. అలాంటి వారు గర్భధారణ సమయంలో మద్యపానం చేయటం వల్ల పుట్టబోయే శిశువుపై ఎలాంటి ప్రభావం చూపుతుందనే విషయంపై కూడా పరిశోధకలు విశ్లేషించారు..గర్భధారణ సమయంలో మద్యం సేవించడం వల్ల బిడ్డకు 428 రకాల వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని గుర్తించారు. అలాగే, మద్యం మత్తు ఎప్పుడు గరిష్ట స్థాయికి చేరుకుంటుందనే విషయాన్ని వారు వెల్లడించారు. ఖాళీ కడుపుతో ఆల్కహాల్ తాగడం వల్ల ఎక్కువ మత్తు వస్తుందని చెప్పారు. అయితే ఆహారంతో పాటు ఆల్కహాల్ తీసుకోవడం వల్ల మత్తుకు ఎక్కేందుకు ఆలస్యం అవుతుందని చెప్పారు. అంతేకాదు..ఆల్కహాల్ తాగడం వల్ల శరీర ఉష్ణోగ్రత పెరుగుతుందా..? అనే విషయంపై కూడా పరిశోదించగా, ఆల్కహాల్ తీసుకున్న తర్వాత శరీర ఉష్ణోగ్రత పెరుగుతుందని చాలా మంది అనుకుంటారు. కానీ అలా జరగదు. నిజానికి శరీర ఉష్ణోగ్రత తగ్గుతోందని గుర్తించారు. మద్యం అతిగా తాగటం వల్ల మెదడులో క్రియాశీలత తగ్గిపోతుంది. నాడులు దెబ్బతింటాయి. గుండె కొట్టుకునే వేగం తగ్గుతుంది. శ్వాస క్రియ కూడా నెమ్మదిస్తుంది. అది కొన్నిసార్లు మరణానికి కూడా దారితీయవచ్చునని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయితే, అత్యధికంగా బీరు తాగిన రికార్డుకెక్కిన వ్యక్తి కూడా ఒకరు ఉన్నారని పరిశోధకులు వెల్లడించారు. అతను రెజ్లర్ ఆండ్రీ ది జెయింట్ అత్యధికంగా బీర్ తాగిన రికార్డును సొంతం చేసుకున్నాడు. కానీ, ఆల్కహాల్ ప్రభావం వివిధ దశలుగా ఉంటుంది. ఆఖరి దశ మరణం. మద్యం ఎంత ఎక్కువగా తీసుకుంటే దుష్ప్రభావాల తీవ్రత అంతగా పెరుగుతుంది. గణాంకాల ప్రకారం, మద్యం సేవించడం వల్ల ప్రతి సెకనుకు ఒకరు మరణిస్తున్నారని చెప్పారు. ఇకపోతే, మద్యం సేవించడం వల్ల కొన్ని ప్రయోజనాలు కూడా ఉన్నాయని చెప్పారు. మానవులు జీవించడానికి 13 ఖనిజాలు అవసరం, ఈ ఖనిజాలన్నీ ఆల్కహాల్‌లో ఉంటాయని పరిశోధకులు చెబుతున్నారు.

## ఏసిపి గజ్జి కృష్ణ యాదవ్‌ను పరామర్శించిన టిఎస్ టిఎస్ మాజీ చైర్మన్ డా. చిరుమిల్ల రాకేష్



**పెద్దపల్లి ప్రతినిధి :** పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ యాదవ్ గారి తండ్రి గజ్జి ఐలయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా సోమవారం టీఎస్ టీఎస్ మాజీ చైర్మన్ బిఆర్ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చిరుమిళ్ళ రాకేష్ జైపూర్ రసూల్ పల్లి నందు వారి ఇంటికి వెళ్లి వారి తండ్రి గారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారిని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఏసీబీని పరామర్శించిన వారిలో సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ ఎడెల్లి శంకర్, ప్రముఖ సీనియర్ న్యాయవాది ఉప్పు రాజన్న, మేడుదుల రాజ్ కుమార్, ఉప్పు శివ, కూకట్ల నవీన్, సలీమ్, విద్యాసాగర్ తదితరులు ఉన్నారు.

## కేజీబీవీలో ఇంటర్మీడియట్ సీట్లకు దరఖాస్తుల ఆహ్వానం




**ముత్తారం.జులై.21.:** ముత్తారం మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల విద్యాలయంలో ఇంటర్మీడియట్ సీట్లు ఖాళీగా ఉన్నాయని ప్రిన్సిపాల్ స్వప్న ఒక ప్రకటనలో తెలిపారు.ఇంటర్మీడియట్ ఇంగ్లీష్ మీడియం మొదటి సంవత్సరంలో కోర్సులు సీఈసీ 16 సీట్లు,ఎంపీహెచ్డబ్ల్యు 19 సీట్లు ఖాళీగా ఉన్నాయని ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలిపారు.పదవ తరగతి ఉత్తీర్ణులు అయిన బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## జర్నలిస్ట్ అనిల్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**తిమ్మాపూర్, జూలై 21,:** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అలుగునూర్ కు చెందిన టియుడబ్ల్యూజే-ఐజేయు జర్నలిస్ట్ యూనియన్ జిల్లా ఈసీ మెంబర్, ప్రైమ్ 9 జర్నలిస్ట్ సిరిసిల్ల అనిల్ కుమార్ తండ్రి నర్సయ్య శనివారం మృతిచెందగా మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, గడ్డం నాగరాజు సోమవారం అనిల్ కుమార్, సోదరుడు రాములును పరామర్శించి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని నింపి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.సిరిసిల్ల మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, ఉల్లెంగుల ఏకానందం, మాజీ ఆత్మ కమిటీ అధ్యక్షుడు పాశం అశోక్ రెడ్డి, నాయకులు మాతంగి లక్ష్మణ్, పొన్నం అనిల్ గౌడ్, ఓదెలు యాదవ్ తదితరులు రసమయి వెంట జర్నలిస్ట్ అనిల్ కుమార్, రాములును పరామర్శించిన వారిలో ఉన్నారు.

## బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

### - మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్



**బెజ్జంకి, జూలై 21,:** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలకేంద్రంలోని సత్యార్జున ఫంక్షన్ హాల్ లో సోమవారం బిఆర్ఎస్ మండలాధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ..... నియోజకవర్గంలో 6ఎంపీపీ స్థానాలకు టీడీపీ-2, కాంగ్రెస్-1,బిఆర్ఎస్-3 కైవసం చేసుకోగా బిఆర్ఎస్ ముందుందని, స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ కు తగిన గుణపాఠం చెప్పేలా,ప్రతి పల్లెలో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిరిసిల్ల మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, తాజా మాజీ ఎంపీపీ లింగాల నిర్మల-లక్ష్మణ్,నాయకులు కనగండ్ల తిరుపతి, చింతకింది శ్రీనివాస్ గుప్తా, బోయినపల్లి శ్రీనివాస్ రావు, చింతలపల్లి సంజీవ రెడ్డి, జెల్ల అయిలయ్య, అన్నాడి సత్యనారాయణ రెడ్డి, కనగండ్ల రాజేశం, దుంబాల రాజా మహేంధర్ రెడ్డి, కోమీరే మల్లేశం, ముక్కిస తిరుపతి రెడ్డి, హన్మండ్ల లక్ష్మారెడ్డి,చెలుకల తిరుపతి రెడ్డి,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆషాడమాసం గోరింటాకు, గాజుల సంబరాలు



**పెద్దపల్లి ప్రతినిధి :** పెద్దపల్లి మున్సిపల్ రంగంపల్లి 10 వ వార్డు పరిదిలో కటికనపల్లి స్వరూప రవి కుమార్ ఆద్వర్యంలో సోమవారం ఆషాఢ మాసం గోరింటాకు, గాజుల వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథితులుగా పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప, మాజీ ఎంపీపీ సందనవేణ సునీత హాజరయ్యారు. మహిళలు గోరింటాకు వేడుకలకు ముందు గాజుల వేసుకున్నారు. అనాదిగా వస్తున్న సాంప్రదాయంలో భాగంగా గోరింటాకు, గాజుల పండుగ వేడుకలు జరిపినట్లు రవి కుమార్ తెలిపారు. ఉత్సాహంగా మహిళలు వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గాదె మాధవి, మాజీ సర్పంచులు పూదరి మహేందర్, కొండి కనుకయ్యతోపాటు తమ్మడబోయిన ఓదెల యాదవ్, అమీరిశెట్టి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# పనికిరాని నాయకులెందరో?

- ◆ వెనకబడుతున్న పొత్కాపల్లి ప్రాంతం ◆ ఒక్కటొక్కటిగా ప్రభుత్వ సేవలకు దూరం
- ◆ నాడు మండలం, నేడు కోర్టు ◆ మిగిలింది పోలీస్ స్టేషన్ ఒక్కటే ఆ క్రెడిట్ కూడా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ దే
- ◆ గట్స్ ఉన్న నాయకులు కరువు ◆ పేరుకే తప్ప పనికిరారు ◆ అన్ని రంగాల్లో వెనుకబాటుకు కారణం ఇదే
- ◆ పొత్కపల్లి ప్రాంతం వెనుకబాటుపై అందిస్తున్న స్పెషల్ స్టోరీ అందరికోసం......



**(హైదరాబాద్) బ్యూరో:** స్వర్గీయ నందమూరి తారక రామారావు సారధ్యంలో ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీ అధికార పగ్గాలు చేతపట్టిన తర్వాత 1985 మే నెలలో ప్రజల సౌకర్యం కొరకు తాలూకా, బ్లాకు స్థాయిని రద్దుచేసి మండలాలుగా విభజించడంతో పొత్కాపల్లి పేరు తెర మీదకు వచ్చింది. అంతా అనుకున్నట్టే అయింది అనే సమయంలో కోడి పిల్లను గద్ద తన్నుకు పోయిన విధంగా మండలం ఓదెలకు మారడంతో ఈ ప్రాంతం వెనుకబాటుకు పునాది రాయి పడ్డట్టయింది . మండలం ఎగిరిపోతుంటే గుడ్లప్పగించి కొందరు, పళ్లికిలించి కొందరు చూడడం మినహా ఏమి చేయలేకపోయారు. కాగితంపులుల్లాగా ఫైళ్లను మోసుకుంటూ తిరిగారే గానీ, ప్రజల్లో తిరుగుబాటు తీసుకురాలేకపోయారు. దీనికి గల కారణం అప్పటి నాయకులకు ప్రజలతో సంబంధాలు లేకపోవడమే. పొత్కాపల్లి పేరుతో ఏర్పాటైన మండలం రాత్రికి రాత్రి ఓదెలగా పేరు మారినా కూడా ప్రజలను ఉద్యమం వైపు నడిపే నాయకుడు కరువయ్యాడు. ఈ ప్రాంత నాయకులంతా కుడితిలో పడ్డ ఎలుకల్లాగా, గోతిలో ఉన్న కప్పల్లాగా ఇదే మా ప్రపంచం అనుకున్నారు తప్ప పక్కనున్న గ్రామాల ప్రజలను ప్రభావితం చేయలేకపోయారు. అగ్ర నాయకుల దగ్గర డబ్బాలు కొట్టడం భజన చేయడం సొంత ప్రయోజనాలు చూసుకోవడం తప్పితే ప్రజల్లోకి చొచ్చుకొని వెళ్లిన నాయకుడు ఒక్కరంటే ఒక్కరు కూడా లేరు. ఇదే ఇప్పుడు ఈ ప్రాంతం వెనుకబాటుతనానికి ప్రధాన కారణం. ఇక ఇప్పుడు ఈ ప్రాంతానికి చెప్పుకోవడానికి మిగిలింది కేవలం పోలీస్ స్టేషన్ మాత్రమే.

**ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ దే ఆ ఘనత:** నక్సలైట్ల ప్రభావం అధికంగా ఉన్న 90వ దశకంలో ఈ పోలీస్ స్టేషన్ ని పేల్చివేయడంతో తిరిగి నూతన భవన ఏర్పాటు విషయంలో ఈ ప్రాంత నాయకుల కంటే అప్పటి ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎస్పీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పట్టుదలే ఎక్కువ కనబరిచారు అన్నది అక్షర సత్యం. పోగొట్టుకున్న చోటనే వెతకాలి అన్నట్టు పేల్చిన చోటనే తిరిగి నిర్మించాలన్న పట్టుదల, నక్సలైట్లు పేల్చడం పోలీసులు భయపడి స్టేషన్ వేరే చోటికి మార్చారు అనే అపవాదుతో పోలీసుల మానసిక ధైర్యం దెబ్బతింటుంది అన్న కసితో ఆర్ఎస్పి ఉండడం వల్లనే తిరిగి 2003 లో పొత్కపల్లి పోలీస్ స్టేషన్ ఏర్పాటు అయింది. ఆనాటి ఎస్పీ ప్రవీణ్ కుమార్ పట్టుదలే ఈరోజు పోత్కాపల్లిని కాస్త తలెత్తుకుని నిలబడేలా చేసింది అనడంలో ఏ మాత్రం సందేహం లేదు. ప్రవీణ్ కుమార్ కాస్త అటు ఇటుగా ఉండి ఉంటే పోలీస్ స్టేషన్ కూడా అందరూ చూస్తుండగానే ఓదెల కు ఎగిరిపోయేది. ఈ విషయాన్ని అలా ఉంచితే గత రెండు సంవత్సరాల క్రితమే ఓదెలకు కోర్టు మంజూరి అంశం అందరి నోళ్ళల్లో నానింది. కనీసం ఈ అంశంలో నైనా ఈ ప్రాంత నాయకులు సంబంధిత ఉన్నతాధికారుల మీదనైనా, ఎమ్మెల్యేలు మంత్రుల మీదనైనా ఎలాంటి ఒత్తిడి తీసుకురాలేదు. అడగందే అమ్మయినా అన్నం పెట్టదు అన్నట్టు వీళ్ళు ఎవరినీ అడగలేదు... వాళ్ళు కూడా పెట్టలేదు. ప్రయత్నం పురుష లక్షణం అంటారు కదా... గెలుపోటముల సంగతి తర్వాత కనీస ప్రయత్నం చేయకపోగా ఓటమిని అంగీకరించడం దేనికి సంకేతం? కాల్వ రామచంద్రారెడ్డి శాసనసభ్యులుగా ఉన్నప్పటి కాలం నుండి నేటి విజయ రమణారావు కాలం వరకు ఎమ్మెల్యేలతో ధీటైన, సమాంతర రాజకీయం నడపగల సత్తా ( గట్స్ ) ఉన్న నాయకుడు ఈ ప్రాంతంలో నుండి ఎదగకపోవడమే. మండలాన్ని ఓదెలకు తరలించిన రామచంద్రారెడ్డిని బరిగీసి నిలబెట్టి ఆనాటి నాయకులు అడగలేకపోయారు. అదే ఆచారం ప్రకారం కనీసం కోర్టునైనా పొత్కపల్లికి తీసుకురావాలని ప్రస్తుత ఎమ్మెల్యేను కూడా నేటి నాయకుడు గట్టిగ అడగలేకపోయారు. ఇక ఈ ప్రాంత నాయకుల భయం ఎలా ఉందో చెప్పడానికి మొన్నటి రూపు నారాయణపేట వంతెన ప్రారంభోత్సవమే చక్కని ఉదాహరణ. రూపు నారాయణపేట నుండి విలాసాగర్ కు 80 కోట్లతో శంకుస్థాపన జరిగిన వంతెన విషయంలో కనీసం ప్రజల అభిప్రాయాన్ని కూడా గొంతెత్తి చెప్పలేకపోతున్నారు. లోలోపల గొనుక్కుంటున్నారు తప్ప పైకి నిర్భయంగా, నిర్మొహమాటంగా, ఘంటాపధం గా చెప్పలేకపోతున్నారంటే వీళ్ళ అసమర్ధతను, నిస్సహాయతను ఈ ప్రాంత ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. కానీ చిన్న చిన్న పదవులకు, నామినేటెడ్ పోస్టులకు మాత్రం పోటీపడుతూ ప్రజలకు ఉపయోగపడే పనులు చేయకుండా ప్రత్యర్థులను తొక్కడం లో మాత్రం చూపించే రాజకీయ నీతికి చాణక్యుడు సైతం ఆశ్చర్య పోవాల్సిందే. ఆనాటి నుండి ఈనాటి వరకు చెప్పింది వింటూ గంగిరెద్దుల్లా తలలూపే సోకాల్డ్ నాయకులు మాకు వద్దంటూ దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ఇకనైనా ఈ ప్రాంత అభివృద్ధి కోసం కొట్లాడే దమ్మున్న నాయకుడు రావాలంటూ ప్రజలు ఎదురుచూస్తున్నారు.

# జులై 23న విద్యాసంస్థల బంద్‌కు పిలుపునిచ్చిన వామపక్ష విద్యార్థి సంఘాలు

### - విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలి - ఎస్ఎఫ్ఐ ఏఐఎస్ఎఫ్ నాయకులు




**పెద్దపల్లి ప్రతినిధి :** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలకు దగ్గరవుతున్న ఇప్పటివరకు విద్యాశాఖకు మంత్రిని కేటాయించక పోవడంతో విద్యావ్యవస్థ గాడి తప్పుతున్నదని తెలంగాణ రాష్ట్రానికి వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించాలని పలు డిమాండ్లతో ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జూలై 23న విద్య సంస్థల బంద్‌కు పిలుపునిచ్చారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ , ఏఐఎస్ఎఫ్ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సోమవారం విలేకరుల సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్ల సందీప్, జిల్లాల ప్రశాంత్ , ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రేణిగుంట్ల ప్రీతం మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్నకొండ సాయిరాం, లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలని, ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల్లో లాభార్జన ధ్యేయంగా వేలకు వేలు లక్షలకు లక్షలు అక్రమంగా ఫీజుల దోపిడీ చేస్తున్నారని, అడ్డగోడు ఫీజుల దోపిడీని అరికట్టాలని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా విద్యాహక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, అద్దె భవనంలో నడుస్తున్న గురుకులాలు హాస్టల్స్ జూనియర్ కాలేజీలకు సొంత భవనాలను నిర్మించాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న మెస్ కాస్మోటిక్ చార్జీలను వెంటనే విడుదల చేయాలని, నూతన విద్యా విధానం 2020 ను వెంటనే తెలంగాణ రాష్ట్రంలో రద్దు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 23వ తేదీన జరగబోయే విద్యాసంస్థల బంద్ లో విద్యార్థిని విద్యార్థులు, విద్యా సంస్థల యాజమాన్యాలు అందరూ పాల్గొని బంద్ ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు మామిడిపల్లి అరవింద్, నాయకులు సాయి, మధుకర్, నితిన్, వినయ్, రాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు ప్రణయ్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యా సంస్థల బంద్‌ను విజయవంతం చేయండి



**ఇల్లంతకుంట, జూలై 21,(:** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆదివారం ఏఐఎస్ఎఫ్ మండల శాఖ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండలాద్యక్షుడు బండారి చందుగౌడ్ మాట్లాడుతూ.... రాష్ట్రంలో ప్రైవేట్ పాఠశాలల దోపిడీ అరికట్టి ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లోని విద్యార్థుల సమస్యలు పరిష్కరించేలా విద్యా శాఖకు మంత్రిని నియమించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 23న తలపెట్టిన విద్యాసంస్థల బంద్ ను మండలంలో విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు సావనపెల్లి విష్ణు, జుట్టు సురేందర్, ఏనుగుల అరవింద్, రాజు, అనిల్, అఖిల్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నీటిని మిగిల్చిన పిడుగుపాటు

### - పిడుగుపాటుతో 30 గొర్రెలు మృతి

**రామగిరి, జూలై 21:-** పిడుగుపాటు కన్నీటిని మిగిల్చిన సంఘటన మంథని మండలం సిరిపురం గ్రామంలో చోటుచేసుకుంది. సోమవారం సిరిపురం గ్రామానికి చెందిన పుట్ట పోచయ్య అనే గొర్ల కాపరి తన గొర్రెలను మేపడానికి గోదావరి తీర ప్రాంతాన్ని వెళ్ళాడు. హుటాహుటిన ఒకటేసారి పిడుగు వేయడంతో అక్కడికక్కడే ముప్పై గొర్రెలు మృతి చెందాయి. త్రుటిలో కాపరి పోచయ్య ప్రాణాలతో బయటపడ్డాడు. గోదావరి ఒడ్డుకు గొర్రెలను మేపాడానికి వెళ్లగా సాయంత్రం ఐదు గంటల సమయం లో ఒకే సారి పెద్ద శబ్దంతో గొర్ల మంద పైన పిడుగు పడటంతో ముప్పై గోర్లు అక్కడికి అక్కడే మృతి చెందాయి. అక్కడే ఉన్న గొర్ల కాపరి పుట్ట పోచయ్య కళ్ళు ఒకే సారి మూతలు పడి స్పృహ కొలిపోయారు. అక్కడే ఉన్న గొర్లు మేపుతున్న మరో గొర్ల కాపరి గంగయ్య వెంటనే వారి కుటుంబ సభ్యులకు గ్రామస్తులకు సమాచారం ఇవ్వడంతో కుటుంబ సభ్యులు వెళ్ళి వెంటనే పుట్ట పోచయ్యను హాస్పిటల్ కి తరలించారు. ప్రభుత్వం వెంటనే పిడుగు పాటుకు గురై ముప్పై గొర్రె ల మృతితో దాదాపు రూ. మూడు లక్షల పైగ నష్టం జరిగిందని, అ గొర్రెల కాపరి కుటుంబానికి ప్రభుత్వం ఆదుకొని నష్టం పరిహారం చెల్లించాలని గ్రామస్తులు, యాదవ సంఘం నాయకులు మోహన్ ప్రభుత్వాన్ని కోరారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి

## ◆ టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి

**తొర్రూరు, :** బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని హరిపిరాల ఎంపీటీసీ క్లస్టర్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఝాన్సీ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల మద్దతు ఉందని తెలిపారు. కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వం 18 నెలల్లోనే అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తోందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించి పాలకుర్తిని కాంగ్రెస్ కంచుకోటగా నిలపాలని కోరారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రజాప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై పార్టీ శ్రేణులు గ్రామాల్లో విస్తృత ప్రచారం చేయాలన్నారు. కర్కాల గ్రామ అభివృద్ధికి రూ. 20 లక్షలు మంజూరు చేశామని, హరిపిరాల గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ. 62 లక్షలు, ఎస్సీ కాలనీలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు రూ. 19 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. మొదటి విడతలో 33 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశామని, మళ్లీ మరో 14 ఇల్లు ఇస్తామన్నారు. అర్హులైన లబ్ధిదారులకు 2,3 విడతలలోఇండ్లు మంజూరు చేస్తామన్నారు. గ్రామానికి చెందిన యాదవుల 70 ఎకరాల భూమిని గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో మాజీ మంత్రి దయాకర్ రావు స్వాధీనం చేసుకొని ఫామ్ ఆయిల్ నర్సరీకి కేటాయించాడని అన్నారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన



కార్యకర్తలకు పదవులు వెతుక్కుంటూ వస్తాయని, కష్టపడ్డ నాయకులకు గుర్తింపు ఉంటుందన్నారు. పార్టీలో కోవర్టులను ఏరుతామన్నారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, మండల కోఆర్డినేటర్ జాటోత్ నెహ్రూ నాయక్, మండల ఇన్చార్జ్ చాపల బాపురెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పింగిలి ఉష, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, ఎంపీటీసీ క్లస్టర్ కర్కాల ఇంచార్జ్ పెద్ది ప్రవీణ్ గౌడ్, సీనియర్ నాయకులు డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు, చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్, చెవిటి సధాకర్, రాజేష్ నాయక్, పేరటి యాకుబ్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు రావుల మమతారెడ్డి, వల్లపు మల్లయ్య, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు తోట అశోక్, ఎర్ర వెంకటరెడ్డి, మహిళా అధ్యక్షులు చెవిటి లింగమ్మ, చంద్రకళ, యూత్ అధ్యక్షులు హరీష్ రెడ్డి, గద్దల మధు, కాంగ్రెస్ నాయకులు రమేందర్ రెడ్డి, రావుల కిషన్ రెడ్డి, వల్లపు నారాయణ, మల్లారెడ్డి, హైయీమ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా ప్రజా ప్రభుత్వం

## ◆ ప్రజా ప్రభుత్వంలోనే అర్హులకు నూతన రేషన్ కార్డులు ◆ పాలకుర్తి ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి

**తొర్రూరు,** ప్రజా ప్రభుత్వంలోనే రేషన్ కార్డుల కల నెరవేరిందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశశ్విని రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న కొత్త రేషన్ కార్డులను సోమవారం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు పేదల పట్ల తీవ్ర అన్యాయం చేశారని, 10 సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ రాష్ట్రంలో ఒక్క కొత్త రేషన్ కార్డు ఇవ్వలేదని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పేదల కష్టాలను అర్థం చేసుకొని వారి సమస్యల పరిష్కారానికి నడుం బిగించిందన్నారు. ఆహార భద్రతతో పాటు రేషన్ కార్డు ద్వారా పేదలకు అనేక ప్రయోజనాలు లభిస్తాయని అన్నారు. పల్లె ప్రజలకు అండగా నిలిచే విధంగా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆశీర్వాదంతో పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానన్నారు. ప్రజా ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, డిటి నర్సయ్య, ఏఎంసీ డైరెక్టర్ కందాడి అచ్చిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, మహిళా బ్లాక్ అధ్యక్షురాలు



పింగిలి ఉష, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, కాంగ్రెస్ నాయకులు తండ రవి, వెన్నెం సోమిరెడ్డి, నాగిరెడ్డి, ఇమ్మడి శ్రీనివాస్, నల్ల మాస మహేష్, వెంకన్న యాదవ్, ఉపేంద్ర, సురేందర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల విక్రయాలపై కఠిన చర్యలు తప్పవు..

## ◆ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం

**జమ్మికుంట జూలై 21 :** నిషేధిత మత్తు పదార్థాల విక్రయాలపై కఠిన చర్యలు తప్పవని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం హెచ్చరించారు. కమిషనరేట్ పరిధిలో నార్కోటిక్ సెల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. నార్కోటిక్ జాగిలం " రాంబో " తో జిల్లా కేంద్రంలో తనిఖీలను ముమ్మరం చేసినట్లు కమిషనర్ తెలిపారు. ఇందులో భాగంగా, కమిషనరేట్ పరిధిలో నిషేధిత గంజాయి, మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను నిరోధించడానికి జమ్మికుంట పట్టణ ఠాణా పోలీసులు సోమవారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. జమ్మికుంట ఇన్స్పెక్టర్ రామకృష్ణ ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్, బస్టాండ్, పార్సిల్ కార్యాలయాలు, కిరాణా షాపులు, పాన్ షాపులు వంటి ప్రాంతాల్లో ఈ తనిఖీలు జరిగాయి. నార్కోటిక్స్ విభాగంలో ప్రత్యేక శిక్షణ పొందిన పోలీస్ జాగిలం, డాగ్



హ్యాండ్లర్ కానిస్టేబుల్ కపిల్ కూడా ఈ తనిఖీల్లో పాల్గొన్నారు. ప్రజలు బాధ్యతా యుతంగా వ్యవహరించి, ఎవరైనా వ్యక్తుల వద్ద ప్రభుత్వం నిషేధించిన గంజాయి లేదా




ఇతర మత్తు పదార్థాలు ఉన్నా, వాటిని విక్రయిస్తున్నట్లు సమాచారం ఉన్నా వెంటనే డయల్ 100కు డయల్ చేయాలని లేదా స్థానిక పోలీసులకు తెలియజేయాలని కమిషనర్ గౌస్ ఆలం విజ్ఞప్తి చేశారు. కమిషనరేట్ వ్యాప్తంగా ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు.

# టీయూడబ్ల్యూజే ఎథిక్స్ కమిటీ జిల్లా కన్వీనర్‌గా పోతరాజు సమ్మయ్య



**రామగిరి,జులై 21** తెలంగాణ యూనియన్ అఫ్ వర్కింగ్ జర్నలిస్టు (టీయూడబ్ల్యూజే-ఐజేయూ) పెద్దపల్లి జిల్లా ఎథిక్స్ కమిటీ కన్వీనర్ గా మంథని కి చెందిన సీనియర్ జర్నలిస్ట్ పోతరాజు సమ్మయ్యను నియమిస్తూ టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు మల్లావర్జుల వంశీ, ప్రధాన కార్యదర్శి నారాయణదాసు అశోక్ కుమార్ లు సోమవారం ప్రకటించారు. జిల్లా కో-కన్వీనర్లుగా కేఎస్ వాసు, సిపెల్లి రాజేశం, మేకల మల్లేశం పందిళ్ల శాంసుందర్ లను నియమించారు. ఈ సందర్భంగా పోతరాజు సమ్మయ్య మాట్లాడుతూ.. జర్నలిజాన్ని, జిల్లా యూనియన్ ను బలోపేతం చేయడంతో పాటు సభ్యుల సంక్షేమం, అభివృద్ధి కోసం జిల్లా, రాష్ట్ర నాయకత్వంతో కలిసి కృషి చేస్తామన్నారు. యూనియన్ లో తన కృషిని గుర్తించి జిల్లా ఎథిక్స్ కమిటీ కన్వీనర్ గా నియమించినందుకు ఐజేయు ఈసీ మెంబర్ నగునూరి శేఖర్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుర్ర సంపత్ కుమార్, జిల్లా యూనియన్ అధ్యక్షుడు మల్లావర్జుల వంశీ, ప్రధాన కార్యదర్శి నారాయణదాసు అశోక్ కుమార్, జిల్లా కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలియజేశారు. పోతరాజు సమ్మయ్య నియామకం పట్ల మంథని ప్రెస్ క్లబ్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

# మది నిండుగా.. శ్రావణ బోనం

## - ఆర్ ఏస్ కే ఆపన్నహస్తం ఫౌండర్ రేండ్ల శారద-కుమారస్వామి



**రామగిరి,జూలై 21:-** రామగిరి మండలం కల్వచర్ల గ్రామం లో ఆర్ ఏస్ కే ఆపన్నహస్తం ఫౌండర్ రేండ్ల శారద-కుమారస్వామి ఆధ్వర్యంలో బోనాల జాతర నిర్వహించారు. పెద్ద సంఖ్యలో మహిళాలు బోనంతో బారి ఊరేగింపు చేపట్టారు. తోలుత గ్రామ దేవతల వద్ద కొబ్బరి కాయలను కొట్టి గ్రామ పుర విధుల గుండా ఊరేగింపుగా వెళ్లి పెద్దపోచమ్మ తల్లిని దర్శించుకున్నారు. అమ్మ వారికీ బోనాన్ని నైవేద్యంగా సమర్పించారు. గ్రామం పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని రేండ్ల శారద కుమారస్వామి దంపతులు అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్య లో మహిళలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. పెద్ద పోచమ్మ ఆలయం వద్ద వంటలు చేసి మహిళలందరూ భోజనాలు చేశారు.

# మంత్రిని కలిసిన మున్నూరు కాపు నూతన కార్యవర్గ సభ్యులు



**ధర్మపురి, జులై 21, :** మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ని మున్నూరు కాపు నూతన కార్యవర్గ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందించారు. ధర్మపురి పట్టణ మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గం ఇటీవల ఎన్నికైన సందర్భంగా కమిటీ చైర్మన్, సభ్యులు సోమవారం ధర్మపురి క్యాంపు కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడుగా ఎన్నికైన చిపిరిశెట్టి రాజేష్‌ని, కార్యవర్గ సభ్యులను మంత్రి అడ్లూరి అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భరత్ నగర్ వంతెన కింద అపస్మారక స్థితిలో వ్యక్తి మృతి



**హైదరాబాద్ :** 18 జులై 2025, సాయంత్రం 4:30 నిమిషాలకు భరత్ నగర్ వంతెన కింద 40 - 50 సంవత్సరాల గల వ్యక్తి అపస్మారక స్థితిలో పడి ఉండగా సనత్ నగర్ పోలీసులు గాంధీ ఆస్పత్రికి 108 అంబులెన్స్ ద్వారా తరలించచారు. చికిత్స పొందుతూ 19 జులై 2025 న ఆ వ్యక్తి మరణించారు. ఆ వ్యక్తి గురించి ఎవరికైన సమాచారం ఉంటే దయచేసి సనత్ నగర్ పోలీస్ స్టేషన్ కు తెలుపగలరు. 833013246, 8712663232.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్





**ధర్మపురి, జులై 21, :** ధర్మపురి మండలంలోని వివిధ కారణాలతో మృతి చెందిన వారి కుటుంబాలను ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా దమ్మన్నపేట గ్రామానికి చెందిన దూడ శైలజ రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి భర్త సతీష్ గాయాల పాలై చికిత్స పొంధి ఇంటికి రాగా వారిని పరామర్శించి 5వేల రూపాయలు ఆర్థిక సహాయన్నీ అందించారు. అదేవిధంగా దోనుర్ గ్రామానికి చెందిన గొల్లెన రవి కుటుంబానికి 5వేల రూపాయలు ఆర్థిక సహాయన్నీ వారికి అందజేశారు. ఈ పరామర్శిలో వారితో పాటు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## కలుషితమైన నీరు చేరి చేపలు మృత్యువాత

**రామగిరి, జూలై 21:-** మహెూన్నత చరిత్ర కలిగిన మంత్రపురిలో బొక్కల వాగు చెక్ డ్యామ్ నీరు కలుషితమై చేపలు మృత్యువాత పడ్డ సంఘటన సోమవారం చోటుచేసుకుంది. మంథని మున్సిపల్ పరిధిలోని కలుషిత నీరంతా బొక్కల వాగు చెక్ డ్యామ్ లో కలవడంతో బొక్కల వాగులో ఉన్నటువంటి చేపలు ఒక్కసారిగా మృత్యువాత పడ్డాయి. రైస్ మిల్లులో నుండి వచ్చిన కలుషిత నీరుతో పాటు సింగరేణి కలుషితనీరు బొక్కల వాగులో చేయడంతో భారీ ఎత్తున చేపలు మృత్యువాత పడడంతో మత్స్యకారులు, గంగపుత్ర, ముదిరాజ్ కుల సంఘం నాయకులు తమ ఆవేదన వ్యక్తం చేశారు.



# టీమిండియాకు గాయాల బెడద



ఇంగ్లాండ్ పర్యటనలో టీమిండియా ప్లేయర్లు గాయాల బెడద వెంటాడుతోంది. ఇప్పటికే టెస్ట్ సిరీస్‌లో 2-1 తేడాతో వెనుకబడిన భారత్‌కు స్టార్ ప్లేయర్ల గాయాలపాలు కావడం మరింత ఆందోళనకు గురిచేస్తోంది. టెస్ట్‌ల్లో అరంగేట్రం కోసం చూస్తున్న అర్ష్‌దీప్ సింగ్ ప్రాక్టీస్ సెషన్‌లో బౌలింగ్ చేస్తుండగా.. చేతికి గాయమైనట్లు తెలుస్తోంది. స్టార్ ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి కూడా గాయపడినట్లు సమాచారం. ఆదివారం జిమ్‌లో కసరత్తులు చేస్తున్న సమయంలో లిగమెంట్ దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. దీంతో అర్ధరాంతరంగా భారత్‌కు వస్తున్నట్లు చెబుతున్నారు. ఈ సిరీస్‌లో రెండు టెస్టులు ఆడిన నితీశ్ కుమార్ రెడ్డి.. బౌలింగ్‌లో మూడు వికెట్లు తీయగా, బ్యాటింగ్‌లో 45 పరుగులు చేశాడు. ముఖ్యంగా మూడో టెస్ట్‌లో మంచి ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. బౌలింగ్‌లో కీలక వికెట్లు తీయడంతోపాటు బ్యాటింగ్‌లో పర్వాలేదనిపించాడు. ఈ నేపథ్యంలోనే అన్షుల్ కాంబోజ్‌కు బీసీసీఐ పిలుపునిచ్చింది. మరోవైపు రెండో టెస్ట్‌లో అదరగొట్టిన ఆకాశ్‌దీప్ సైతం గాయపడినట్లు వార్తలు వస్తున్నాయి. దీంతో నాలుగో టెస్ట్‌లో అతడు ఆడేది అనుమానంగా మారింది. ఈ ముగ్గురి ప్లేయర్ల గాయాల గురించి బీసీసీఐ ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. పనిభారం కారణంగా జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్‌కు విశ్రాంతినివ్వాలని డిమాండ్లు వస్తున్న నేపథ్యంలో కీలక ఆటగాళ్ల గాయాలు తలనొప్పిగా మారాయి. ఇప్పటికే మూడో టెస్ట్‌లో గాయపడిన రిషభ్‌పంత్ ఇంకా పూర్తి కోలులేదని సమాచారం. నాలుగో టెస్ట్‌లో స్పెషలిస్ట్ బ్యాటర్‌గా దిగుతాడని చెబుతున్నారు. కరుణ్ నాయర్ వరుసగా మూడు టెస్ట్‌ల్లో విఫలం కావడంతో సాయిసుదర్శన్ లేదా అభిమాన్యు ఈశ్వరన్‌ను తుది జట్టులో తీసుకోవాలని మాజీలు సూచిస్తున్నారు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ లేకపోవడంతో ఈ సిరీస్ ప్రారంభానికి ముందు ఇంగ్లాండ్ ముందు భారత్ కనీసం నిలుస్తుందా..? అని అందరూ అనుమానం వ్యక్తం చేశారు. అయితే ఈ అనుమానాలన్ని పటాపంచల్ చేస్తూ తొలి టెస్ట్‌లోనే టీమిండియా అదరగొట్టింది. గెలుపు అవకాశాలను సృష్టించుకుని.. నాలుగు రోజులు ఆధిపత్యం చెలాయించి చివరి రోజూ అనూహ్యంగా ఓటమిపాలైంది. ఇక రెండో టెస్ట్‌లో ఇంగ్లాండ్‌కు చుక్కలు చూపిస్తూ.. భారీ తేడాతో విజయం సాధించింది.మూడోటెస్ట్‌లోనూ అద్భుతంగా పోరాడింది. గెలుపు అంచుల వరకు వచ్చి.. చివరకు 22 పరుగుల తేడాతో ఓడిపోయింది. దీంతో సిరీస్‌లో నిలవాలంటే నాలుగో టెస్ట్‌లో భారత్ కచ్చితంగా గెలిచి తీరాల్సిందే. ఇలాంటి తరుణంలో ఆటగాళ్ల గాయాలు కావడంతో తుది జట్టు ఎలా ఉంటుందని ఉత్కంఠ నెలకొంది. బ్యాటింగ్ వరకు పెద్దగా సమస్యలు లేకపోయినా.. బౌలింగ్‌లో ఎవరిని తీసుకుంటారనేది ఆసక్తికరంగా మారింది. మాంచెస్టర్ వేదికగా ఈ నెల 23వ తేదీ నుంచి నాలుగో టెస్ట్ మొదలుకానుంది.

## మరో ఆసక్తికర పోరుకు టీమిండియా సిద్ధం

### మాంచెస్టర్ వేదికగా నేటినుండి నాలుగో టెస్ట్

### ఇంగ్లండ్‌తో అమీతుమీ తేల్చుకోనున్న భారత్

ఇంగ్లండ్‌తో ఐదు టెస్ట్‌ల అండర్సన్-టెండూల్కర్ ట్రోఫీలో 1-2తో వెనుకంజలో నిలిచిన టీమిండియా.. మరో ఆసక్తికర పోరుకు సిద్ధమైంది. బుధవారం నుంచి మాంచెస్టర్ వేదికగా జరిగే నాలుగో టెస్ట్‌లో ఆతిథ్య ఇంగ్లండ్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. 11 ఏళ్ల తర్వాత మాంచెస్టర్ వేదికగా టీమిండియా టెస్ట్ మ్యాచ్ ఆడుతుంది. ఈ సిరీస్ ఆశలు సజీవంగా ఉండాలంటే ఈ మ్యాచ్‌లో టీమిండియా విజయం సాధించడం కీలకం. ఓడినా.. డ్రా అయినా సిరీస్ గెలిచే అవకాశాలను టీమిండియా కోల్పోతుంది. ఇంగ్లండ్ గడ్డపై టెస్ట్ సిరీస్ విజయం కోసం టీమిండియా గత 18 ఏళ్లుగా నిరీక్షిస్తోంది. 2007లో చివరిసారిగా భారత్.. ఇంగ్లండ్ గడ్డపై టెస్ట్ సిరీస్ గెలిచింది. అయితే మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రాఫోర్డ్ మైదానంలో భారత్‌కు మెరుగైన రికార్డ్స్ లేవు. ఈ మైదానంలో భారత్ ఇప్పటి వరకు ఒక్క మ్యాచ్ కూడా గెలవలేదు. మొత్తం 9 మ్యాచ్‌లు ఆడిన భారత్ ఐదు మ్యాచ్‌లు డ్రా చేసుకొని నాలుగింటిలో ఓడింది. ఈ మ్యాచ్‌లో టీమిండియా విజయం సాధిస్తే 89 ఏళ్ల నిరీక్షణకు తెరపడనుంది. 1936లో మహరాజ కెప్టెన్సీలో భారత్ మాంచెస్టర్‌లో టీమిండియా తొలి మ్యాచ్ ఆడింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఒక్కటి గెలవలేదు. నాలుగో టెస్ట్‌లోనూ టీమిండియా ఓటమిపాలైతే.. ఒకే వేదికగా 10 ప్లస్ మ్యాచ్‌లు ఆడి ఒక విజయం సాధించిన జట్టుగా అప్రతిష్టను మూటగట్టుకుంటుంది. ప్రస్తుతం భారత్ మాంచెస్టర్‌తో పాటు బార్బోడస్ వేదికగా తొమ్మిదేసి మ్యాచ్‌లు ఆడి ఒక్క విజయం సాధించలేదు. మరే జట్టు కూడా ఇలాంటి ఫీట్ నమోదు చేయలేదు. ఈ జాబితాలో ప్రస్తుతం ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, శ్రీలంక భారత్‌తో సమంగా ఉన్నాయి. ఆస్ట్రేలియా.. కరాచీ వేదికగా 9 మ్యాచ్‌లు ఆడి ఐదింటిలో ఓడి 4 డ్రా చేసుకుంది. బంగ్లాదేశ్ డాకా వేదికగా 9 మ్యాచ్‌లు ఆడి ఏడింటిలో ఓడి 2 డ్రా చేసుకుంది. బార్బోడస్‌లో భారత్ 9 మ్యాచ్‌లు ఆడి ఏడింటిలో ఓడి 2 డ్రా చేసుకుంది. మాంచెస్టర్‌లో భారత్ 9 మ్యాచ్‌లు ఆడి నాలుగింటిలో ఓడటంతో పాటు ఐదింటిలో ఓటమి తప్పించుకుంది. శ్రీలంక లండన్ వేదికగా 9 మ్యాచ్‌లు ఆడి మూడింటిలో ఓడి 6 డ్రా చేసుకుంది





## అఫ్రిది తన వంకర బుద్ధిని బయటపెట్టాడు

ప్రపంచ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ రెండవ సీజన్ జూలై 18న ప్రారంభమైంది. ఈ ప్రపంచ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ సిరీస్‌లో భారత్ పాకిస్తాన్ మధ్య మ్యాచ్ జూలై 20న జరగాల్సింది. కానీ ఈ ఏడాది ఏప్రిల్‌లో పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిని దృష్టిలో ఉంచుకుని భారత ఆటగాళ్ళు ఈ మ్యాచ్ ఆడటానికి నిరాకరించారు. అంతేకాదు ఈ మ్యాచ్‌ను బహిష్కరించాలని డిసైడ్ అయ్యారు. దీంతో యాజమాన్యం భారత జట్టు ముందు తలవంచాల్సి వచ్చింది. చివరికి మ్యాచ్‌ను రద్దు చేయాల్సి వచ్చింది. ఈ మ్యాచ్ రద్దుకు ప్రధాన కారణాల్లో ఒకటి పాకిస్తాన్ క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ షాహిద్ అఫ్రిది. కొంతకాలం క్రితం అఫ్రిది సోషల్ మీడియాలో భారత్ పై విషం కక్కాడు. ఈ ఛాంపియన్ జట్టులో అఫ్రిది కూడా ఉన్నారు. అయితే ఈ మ్యాచ్ రద్దైన తర్వాత మరోసారి స్పందించారు అఫ్రిది. భారత్, పాకిస్తాన్ మధ్య జరగనున్న ఈ మ్యాచ్ గురించి షాహిద్ విషం కక్కాడు. ఈ మ్యాచ్ రద్దుతో భారత జట్టులోని చాలా మంది ఆటగాళ్లు కూడా నిరాశ చెందారని, జట్టులోని ఒక ఆటగాడి కారణంగా వారు ఈ నిర్ణయం తీసుకున్నారంటూ ఆరోపణలు చేశారు. విలేకరుల సమావేశంలో భారత జట్టు కూడా ఈ మ్యాచ్ ఆడలేకపోవడం పట్ల నిరాశ చెందిందని.. దీనికి భారత మాజీ ఓపెనర్ శిఖర్ ధావన్ కారణమంటూ అఫ్రిది వ్యాఖ్యలు చేశారు. ఈ లీగ్‌లో పాకిస్థాన్‌తో జరిగే మ్యాచ్‌లో తాను పాల్గొనబోనని శిఖర్ జూలై 11న బహిరంగంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. షాహిద్ అఫ్రిది ధావన్‌ను కుళ్ళిన గుడ్డు అంటూ పిలిచాడు. అతను టీం ఇండియా ఆటగాళ్లను చెడగొట్టాడని కూడా అఫ్రిది ఆరోపించాడు. “క్రీడలు దేశాలను దగ్గర చేస్తాయి. మీరు క్రీడలలోకి రాజకీయాలను తీసుకువస్తే, మీరు ఎలా ముందుకు వెళతారు” అంటూ ప్రశ్నించారు. సంభాషణ లేకుండా ఏదీ సరైనది కాదని, విషయాలను సరిదిద్దడానికి ఇటువంటి మ్యాచ్‌లు నిర్వహిస్తాయని అన్నారు. కానీ ప్రతి అంశాన్ని పాడు చేసే విధంగా మాట్లాడకూడదు. ఇంతటితో అఫ్రిది ఊరుకోలేదు.. అగ్నికి ఆజ్యం పోస్తూ ధావన్ తన దేశానికి ఇబ్బంది కలిగించే వ్యక్తి అంటూ సంచలన ఆరోపణలు చేశాడు. భారత జట్టు ఆడాల్సిన అవసరం లేకపోతే వారు ఇక్కడికి ఎందుకు వచ్చారు. వారు ఇంట్లోనే ఉండి ఉండాలి కదా అంటూ ప్రశ్నించారు. చివరగా అఫ్రిది మాట్లాడుతూ.. దాదాపు అందరు భారత ఆటగాళ్లు మ్యాచ్ కు ముందు శిక్షణ పొందారని అన్నారు. కేవలం ఒకే ఒక్క ఆటగాడి కారణంగానే వారు మ్యాచ్ నుంచి వైదొలిగారని నేను భావిస్తున్నాను. దీనిపై భారత జట్టు కూడా చాలా కోపంగా ఉంది. వారందరూ ఇక్కడ ఆడటానికి వచ్చారు. మీరు దేశానికి మంచి రాయబారిగా ఉండాలని.. ఇబ్బందికి కారణం కాకూడదని నేను మీకు చెప్తున్నాను అంటూ చెప్పుకొచ్చాడు అఫ్రిది.



## రిషబ్ పంత్ అంటే ఇంగ్లండ్ జట్టుకు కూడా భయం

ఇండియా, ఇంగ్లండ్ జట్ల మధ్య సిరీస్‌లో నాలుగో మ్యాచ్ జులై 23 నుంచి మాంచెస్టర్‌లో జరగనుంది. ఈ మ్యాచ్‌లో టీమిండియా ప్లేయింగ్ ఎలెవన్ ఎలా ఉంటుందనేది పెద్ద ప్రశ్నగా మారింది. గత మ్యాచ్‌లో వికెట్ కీపర్, బ్యాటర్ రిషబ్ పంత్ వేలికి గాయం కావడంతో అతను వికెట్ కీపింగ్ చేయలేకపోయాడు. ఇప్పుడు మాంచెస్టర్‌లో రిషబ్ పంత్ ఆటపై ఎటువంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఈ సిరీస్‌లో ఇప్పటివరకు టీమిండియా కెప్టెన్ శుభమన్ గిల్, రవీంద్ర జడేజా, జస్‌ప్రీత్ బుమ్రా ప్రదర్శన చాలా అద్భుతంగా ఉంది. అయితే టీమిండియా మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్ మాట్లాడుతూ.. ఇంగ్లండ్ జట్టు ఈ ముగ్గురితో కాదు.. మరో భారత ఆటగాడికి భయపడుతుందని అన్నారు. స్టార్ స్పోర్ట్స్‌తో సంజయ్ మంజ్రేకర్ మాట్లాడుతూ.. “పరిస్థితి ఎలా ఉన్నా రిషబ్ పంత్ తన శైలితో ఆడతాడు. అతనికి ఆ స్వేచ్ఛ ఇవ్వాలి. ఐదో స్థానంలో రిషబ్ పంత్ ప్రస్తుతం అతిపెద్ద ఆటగాడు. ప్రస్తుతం రిషబ్ పంత్ ఇంగ్లండ్ జట్టుకు కూడా భయం కలిగించే ఆటగాడు. మరోవైపు బ్యాటర్లు మంచి ప్రదర్శన చేయాలి. యశస్వి జైస్వాల్ తన ఫామ్‌ను సద్వినియోగం చేసుకోవాలి. గత మ్యాచ్‌లో ఎలా ఔటయ్యాడో ఆలోచించాలి?” అని సంజయ్ మంజ్రేకర్ అన్నారు.కెప్టెన్ శుభమన్ గిల్ గురించి సంజయ్ మంజ్రేకర్ మాట్లాడుతూ.. “శుభమన్ గిల్ పాత్ర కూడా చాలా ముఖ్యమైనది. లార్డ్స్‌లో గిల్ విఫలమైనప్పటికీ టీమిండియా బ్యాటింగ్ బాగానే ఉంది. టీమిండియా బ్యాటింగ్ పూర్తిగా శుభమన్ గిల్‌పై ఆధారపడకపోవడం మంచి విషయం.” అని ఆయన అన్నారు.ఈ టెస్ట్ సిరీస్‌లో రిషబ్ పంత్ మంచి ఫామ్‌లో కనిపిస్తున్నాడు. ఇప్పటివరకు 6 ఇన్నింగ్స్‌లలో రిషబ్ పంత్ బ్యాట్ నుంచి 425 పరుగులు వచ్చాయి. లార్డ్స్ టెస్ట్ మొదటి ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేస్తూ రిషబ్ పంత్ 74 పరుగులు చేశాడు. అయితే రెండో ఇన్నింగ్స్‌లో రిషబ్ పంత్ త్వరగా ఔటయ్యాడు. మొదటి ఇన్నింగ్స్‌లో వికెట్ కీపింగ్ చేస్తున్నప్పుడు రిషబ్ పంత్ వేలికి గాయం అయింది. రెండో ఇన్నింగ్స్‌లో రిషబ్ పంత్ వికెట్ కీలకమని ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ కూడా పేర్కొన్నాడు. రిషబ్ పంత్‌కు మ్యాచ్ గమనాన్ని ఎప్పుడైనా మార్చగల సామర్థ్యం ఉంది. మొదటి టెస్ట్ మ్యాచ్‌లో రిషబ్ పంత్ బ్యాట్ నుంచి అద్భుతమైన సెంచరీ వచ్చింది. ఈ కీలక మ్యాచ్‌కు ముందు రిషబ్ పంత్ పూర్తిగా ఫిట్‌గా ఉండాలని టీమిండియా, అభిమానులు కోరుకుంటున్నారు. ఈ కీలక మ్యాచ్‌లో రిషబ్ పంత్ ఆడటం చాలా అవసరం, ఎందుకంటే నాలుగో టెస్ట్ మ్యాచ్‌ను గెలిచి టీమిండియా సిరీస్‌ను 2-2తో సమం చేయాలని చూస్తోంది.

## ఫిడే మహిళల వరల్డ్ కప్ సెమీఫైనల్లోకి కోనేరు హంపి

భారత చెస్ ప్లేయర్, ఇంటర్నేషన్ గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి ఫిడే మహిళల చెస్ వరల్డ్ కప్ సెమీఫైనల్ చేరిన తొలి భారత క్రీడాకారిణిగా నిలిచారు. క్వార్టర్ ఫైనల్లో 1.5-0.5 పాయింట్ల తేడాతో చైనా ప్లేయర్ యుక్సిన్ సాంగ్ పై తెలుగు తేజం కోనేరు హంపి విజయం సాధించి ఫిడే మహిళల చెస్ వరల్డ్ కప్ సెమీఫైనల్లోకి దూసెకెళ్లారు. శనివారం జరిగిన తొలి గేమ్ లో గెలిచిన కోనేరు హంపి, నిన్న జరిగిన రెండో గేమ్ డ్రా చేసుకున్నారు. సెమీఫైనల్లో కోనేరు హంపి చైనా ప్లేయర్, టాప్ సీడ్ లీ టింజీతో తలపడతారు. మరోవైపు మరో క్వార్టర్ ఫైనల్లో 2-0తో జార్జియాకు చెందిన ననా జాగ్నిజెపై లీ టింజీ విజయం సాధించింది. గత ఏడాది ప్రపంచ ర్యాపిడ్ చెస్ ఛాంపియన్‌గా హంపి నిలిచారు. ఫిడే మహిళల వరల్డ్ కప్ సెమీఫైనల్స్‌కు చేరుకున్న తొలి భారతీయురాలిగా నిలిచిన కోనేరు హంపిపై ప్రశంసల వర్షం కురుస్తోంది. ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తెలుగు తేజం కోనేరు హంపిని అభినందించారు. ఆమె సెమీఫైనల్లోనూ విజయం సాధించాలని ఆకాంక్షించారు. చెస్ వరల్డ్ కప్ విజేతగా అవతరించాలని, భవిష్యత్తులోనూ మరిన్ని విజయాలు సాధించి తెలుగు వారితో పాటు దేశానికి గర్వకారణంగా నిలవాలని తెలుగు రాష్ట్రాల సీఎంలు ఆకాంక్షించారు. ఫిడే ఉమెన్స్ వరల్డ్ కప్ సెమీ ఫైనల్ కు చేరిన గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపికి నా ప్రత్యేక అభినందనలు. ఈ వరల్డ్ కప్ లో సెమీఫైనల్స్ చేరిన తొలి భారతీయ మహిళ కోనేరు హంపి కావడం తెలుగు ప్రజలకు గర్వకారణం. హంపి విజయం సాధించాలని మనసారా కోరుకుంటున్నానని రేవంత్ రెడ్డి అన్నారు. ఇద్దరు భారత క్రీడాకారిణులు దివ్య దేశ్‌ముఖ్, ద్రోణవల్లి హారికల మధ్య క్వార్టర్ ఫైనల్స్ నేడు టైబ్రేక్ లో తేలనుంది. వీరి మధ్య జరిగిన రెండు గేమ్స్ డ్రాగా ముగియడంతో టై బ్రేక్ తో ఫలితం తేల్చనున్నారు. మరో భారత క్రీడాకారిణి వైశాలి టోర్నీ నుంచి ఇప్పటికే వైదొలిగింది.

# సొంతగడ్డపై అదరగొట్టిన బంగ్లాదేశ్

### 7 వికెట్ల తేడాతో పాకిస్థాన్‌ను మట్టికరిపించిన బంగ్లాదేశ్



సొంతగడ్డపై బంగ్లాదేశ్ అదరగొట్టింది. ఇటీవల శ్రీలంకతో టీ20 సిరీస్ నెగ్గిన బంగ్లా తాజాగా పాకిస్థాన్?తో సిరీస్?ను? కూడా ఘనంగా ఆరంభించింది. మూడు టీ20ల సిరీస్?లో భాగంగా జరిగిన తొలి మ్యాచ్?లో బంగ్లాదేశ్ 7 వికెట్ల తేడాతో పాకిస్థాన్?ను మట్టికరిపించింది. దీంతో బంగ్లాదేశ్ సిరీస్?లో లీడ్?లోకి దుసుకెళ్లగా, పాకిస్థాన్ ఖాతాలో అత్యంత చెత్త రికార్డు చేరింది.ఈ మ్యాచ్?లో తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ 19.3 ఓవర్లలో 109 పరుగులకే ఆలౌటైంది. బంగ్లా బౌలర్ల దెబ్బకు పాక్ బ్యాటర్లు విలవిల్లాడారు. ఓపెనర్ ఫకర్ జమాన్ (44 పరుగులు) టాప్ స్కోరర్. ఈ మ్యాచ్?లో పాకిస్థాన్?లో ముగ్గురు బ్యాటర్లే రెండంకెల స్కోర్ సాధించారు. మిగతా ప్లేయర్లంతా సింగిల్ డిజిట్ స్కోరుకే పరిమితమయ్యారు. ఈ క్రమంలోనే పాక్ చెత్త రికార్డు నమోదు చేసింది. టీ20 చరిత్రలో తొలిసారి బంగ్లాదేశ్ చేతిలో ఆలౌట్ అయ్యింది.గతంలో పాకిస్థాన్- బంగ్లాదేశ్ ఈ మ్యాచ్ కాకుండా 22సార్లు టీ20 ఫార్మాట్?లో తలపడ్డాయి. ఇందులో అత్యధికంగా పాక్ 19సార్లు నెగ్గగా, బంగ్లాదేశ్ 3 మ్యాచ్?ల్లో విజయం సాధించింది. కానీ గతంలో పాక్?ను బంగ్లాదేశ్ ఎప్పుడు కూడా ఆలౌట్ చేయలేదు. పాక్ జట్టులోని పదికి పది వికెట్లు నేలకూల్చడం బంగ్లాదేశ్?కు ఇదే తొలిసారి కావడం విశేషం.మ్యాచ్ విషయానికొస్తే, ఛేదనలో బంగ్లాకు కూడా పాక్ గట్టి షాక్ ఇచ్చింది. 7 పరుగులకే రెండు కీలక వికెట్లు పడగొట్టి మ్యాచ్?పై ఆసక్తి పెంచింది. బౌలర్ సల్మాన్ మిర్జా తంజీద్ హసన్ తమిమ్ (1), లిట్టన్ దాస్ (1)ను పెవిలియన్ పంపి పాక్?కు బ్రేక్ ఇచ్చాడు. కానీ, పర్వేజ్ హొసన్ (56 పరుగులు), తౌహిత్ హ్రిదయ్ (36) బంగ్లాను ఆదుకున్నారు. ఈ ఇద్దరూ మూడో వికెట్?కు 73 పరుగులు జోడించి మ్యాచ్?ను తమవైపునకు తిప్పుకున్నారు.12.3 ఓవర్ వద్ద హ్రిదయ్ ఔటైనా, జెకర్ అలీ (15)తో కలిసి పర్వేజ్ మ్యాచ్ పూర్తి చేశాడు. 110 పరుగుల లక్ష్యాన్ని బంగ్లాదేశ్ 15.3 ఓవర్లలోనే అందుకుంది. హాఫ్ సెంచరీతో అదరగొట్టి, నాటౌట్?గా నిలిచిన పర్వేజ్ హొసన్?కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. తాజా విజయంతో మూడు మ్యాచ్?ల సిరీస్?లో బంగ్లా 1-0తో లీడ్?లోకి దూసుకెళ్లింది. ఇరుజట్లు మధ్య రెండో టీ20 మ్యాచ్ మంగళవారం (జూలై 22)ఢాకా వేదికగా జరగనుంది.

# విశ్వజి



## మోకాలి నొప్పి వేధిస్తుందా? అయితే ఈ నివారణలు ట్రై చెయ్యండి

మోకాళ్ళ నొప్పి భారతదేశంలో అనేక మంది మోకాళ్ల నొప్పితో బాధ పడుతున్న వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతుంది. మోకాళ్ళ నొప్పి నివారణకు చాలామంది సాంప్రదాయ చికిత్సలపై ఆధారపడతారు. ఈ సహజ పద్ధతులు చాలా కాలంగా చాలామంది పాటిస్తున్నారు. ఔషధాల అవసరం లేకుండా కొన్ని సహజ పద్దతులు ఉపశమనం అందిస్తాయి. పసుపు మరియు అల్లం మోకాలి నొప్పికి కొన్ని సహజ నివారణలలో భాగంగా పసుపు మరియు అల్లం ఉపయోగిస్తున్నారు. పసుపు మరియు అల్లం వాటి వ్యాధినిరోధక లక్షణాలకు ప్రసిద్ధి చెందాయి. పసుపులో కర్కుమిన్ ఉంటుంది, ఇది వాపును తగ్గించడంలో సహాయపడుతుంది. పసుపు మరియు అల్లం రెండూ నొప్పిని తగ్గించడానికి ప్రసిద్ధి చెందింది. వీటిని టీ రూపంలో తీసుకోవటం మోకాలి నొప్పిని తగ్గిస్తుంది. ఆవాల నూనెతో మసాజ్ వేడి ఆవాల నూనెతో మోకాళ్లను మసాజ్ చేయడం వలన కూడా మోకాలి నొప్పి తగ్గుతుంది. ఆవాల నూనె రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది మరియు మోకాలు కీళ్ళు గట్టిపడటాన్ని తగ్గిస్తుంది. క్రమం తప్పకుండా మసాజ్ చేయడం అసౌకర్యం నుండి గణనీయమైన ఉపశమనాన్ని అందిస్తుంది. నీలగిరి నూనె, మెంతులు మోకాళ్ల నొప్పికి ఉపయోగించే మరో చికిత్స నీలగిరి నూనె. నీలగిరి నూనె యొక్క చల్లని ప్రభావం ప్రభావిత ప్రాంతాన్ని శాంతింపజేస్తుంది. నీలగిరి నూనె రాసుకోవడం నొప్పిని తగ్గించడంలో సహాయపడుతుంది. మోకాలి నొప్పిని తగ్గించటానికి మెంతులు ఉపయోగపడతాయి. మెంతుల గింజలు వ్యాధినిరోధక ప్రభావాలను కలిగి ఉన్నాయని చెప్తారు. వాటిని రాత్రిపూట నానబెట్టి ఉదయాన్నే తీసుకోవడం కాలక్రమేణా మోకాళ్ల నొప్పిని తగ్గించడంలో సహాయపడుతుంది. యోగ మరియు వ్యాయామం సాధారణ వ్యాయామాలు మరియు యోగ మోకాలి చుట్టూ ఉన్న కండరాలను బలపరుస్తాయి. వారియర్ పోజ్ వంటి ఆసనాలు కూడా మోకాలి సౌలభ్యాన్ని మెరుగుపరుస్తాయి. నొప్పిని తగ్గిస్తాయి. ఈ సాంప్రదాయ పద్ధతులు భారతదేశంలో సహజంగా మోకాళ్ల నొప్పిని నిర్వహించడానికి ఉపయోగపడతాయి. అవి సంప్రదాయ చికిత్సలకు ప్రత్యామ్నాయం అందిస్తాయి. మోకాలి నొప్పి నుండి కాస్త ఉపశమనం కలిగిస్తాయి.

## లో బీపీ" లక్షణాలు.. ఎప్పుడు ప్రమాదం - వెంటనే ఏం చేయాలి..!!

రక్తపోటు. అధికంగా ఉన్నా.. లో బీపీ వచ్చినా సమస్యలు తప్పవు. బీపీ బాధితుల సమస్య ప్రస్తుత కాలంలో బాగా పెరుగుతున్నారు. హైబీపీ కారణంగా వచ్చే ముప్పు గురించి చాలా మందికి అవగా హన ఉంది. అయితే, లో బీపీని నిర్లక్ష్యం చేయకూడదు. ప్రాణాంతకంగా మారే అవకాశం ఉంది. కాగా, లో బీపీ లక్షణాలు ఏంటి.. ఏ పరిస్థితుల్లో ప్రమాద కరం.. వెంటనే ఏం చేయాలనే దాని పైన వైద్యులు పలు సూచనలు చేస్తున్నారు. లో బీపీ ఏ మాత్రం నిర్లక్ష్యం చేయకూడదు. శరీరంలో రక్త ప్రసరణ సరిగా జరగకపోవడాన్ని సూచి స్తుంది. సాధారణంగా ఆరోగ్యంగా ఉండే వ్యక్తుల్లో రక్తపోటు అనేది 120/80 %ఎఎన్ర్త% ఉండాలని, 90/60 %ఎఎన్ర్త% లేదా అంతకంటే తక్కువగా ఉన్నప్పుడు దానిని లో బీపీగా భావిస్తారు. లో బీపీ కారణంగా తల తిరగడం, మూర్ఛపోవడం, అలసట, నీరసం, వికారం, వాంతులు, గుండె వేగంగా కొట్టుకోవడం, ఛాతీ నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, చర్మం పాలిపోవడం, మూత్రపిండాల సమస్యలు, మసక దృష్టి వంటివి ఉంటాయి. ఇవి కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. లో బీపీ ఉన్నప్పుడు రక్తపోటును సాధారణ స్థాయికి తీసుకురావడానికి ఎండుద్రాక్షలను రాత్రంతా నానబెట్టి, మరుసటి రోజు ఉదయం నీటితో కలిపి తీసుకుంటే మంచిదని చెబుతారు. బీట్‌రూట్ రసం లేదా కూరగా తీసుకున్న మంచి ఫలితం ఉంటుంది. రాత్రిపూట నానబెట్టిన బాదం పప్పులను ఉదయం మెత్తగా చేసి, పాలతో కలిపి తాగడం వల్ల బీపీ నార్మల్ స్థితి?కి వచ్చే అవకాశం ఉంటుంది.


## కాఫీలో నెయ్యి కలిపి రోజూ తాగితే ఇన్ని ప్రయోజనాలు ఉన్నాయా..?



రోజూ ఉదయం నిద్ర లేచింది మొదలు రాత్రి నిద్రించే వరకు చాలా మంది టీ, కాఫీలను అధికంగా సేవిస్తుంటారు. అయితే కొందరు టీ ప్రియులు ఉంటే కొందరు కాఫీ ప్రియులు ఉంటారు. కాఫీలో చాలా మంది బ్లాక్ కాఫీ కూడా సేవిస్తుంటారు. అయితే బ్లాక్ కాఫీలో కాస్త నెయ్యి కలిపి తాగితే ఇంకా ఎక్కువ ఫలితం ఉంటుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఇలా కాఫీలో నెయ్యి కలిపితే దాన్ని బుల్లెట్ ప్రూఫ్ కాఫీ అని కూడా పిలుస్తారు. ఈ కాఫీ అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. అనేక పోషకాలు కూడా ఈ కాఫీలో ఉంటాయి. కాఫీలో నెయ్యి కలిపి సేవించడం వల్ల శరీరానికి శక్తి నిరంతరం అందుతూనే ఉంటుంది. దీంతో రోజంతా శక్తి స్థాయిలు అలాగే ఉంటాయి. ఉత్సాహంగా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు. సాయంత్రం అయ్యే సరికి వచ్చే నీరసం, అలసట ఉండవు. బరువు తగ్గేందుకు.. బుల్లెట్ ప్రూఫ్ కాఫీని సేవించడం వల్ల ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. కడుపు నిండిన భావనతో ఉంటారు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. అధికంగా బరువు ఉన్నవారు ఈ కాఫీని రోజూ తాగుతుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. బుల్లెట్ ప్రూఫ్ కాఫీని సేవించడం వల్ల జీర్ణ శక్తి మెరుగు పడుతుంది. జీర్ణాశయంలో ఆమ్లాలు అధికంగా ఉత్పత్తి కాకుండా అడ్డుకోవచ్చు. దీంతో అసిడిటీ తగ్గిపోతుంది. గుండెల్లో మంట నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది. ఈ కాఫీని సేవిస్తే మెదడు చురుగ్గా పనిచేస్తుంది. ఉత్సాహంగా ఉంటారు. యాక్టివ్‌గా మారుతారు. ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతాయి. మానసికంగా నిరంతరాయంగా అప్రమత్తంగా ఉంటారు. పోషకాల శోషణకు.. ఈ కాఫీని తాగితే శరీర మెటబాలిజం మెరుగు పడుతుంది. దీంతో క్యాలరీలు ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. అధిక బరువు సమస్య ఉన్నవారు రోజూ బుల్లెట్ ప్రూఫ్ కాఫీని తాగుతుంటే ప్రయోజనం ఉంటుంది. అయితే ఇందులో చక్కెర కలపకుండా తాగాల్సి ఉంటుంది. ఈ కాఫీని తాగడం వల్ల మనం తినే ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. ముఖ్యంగా నెయ్యిలో ఉండే విటమిన్లు ఎ, డి, ఇ, కెలను శరీరం శోషించుకుంటుంది. దీంతో మనకు ఎంతగానో ప్రయోజనం కలుగుతుంది. విటమిన్ ఎ వల్ల కంటి చూపు మెరుగు పడుతుంది. విటమిన్ డి రోగ నిరోధక శక్తిని మెరుగు పరిచి ఎముకలను బలంగా మారుస్తుంది. చర్మ సంరక్షణకు.. నెయ్యిలో ఉండే విటమిన్ ఇ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. చర్మం ముడతలు పడకుండా చూస్తుంది. దీంతో చర్మానికి సహజసిద్ధమైన నిగారింపు వస్తుంది. ముఖం కాంతివంతంగా కనిపిస్తుంది. యవ్వనంగా కనిపిస్తారు. నెయ్యిలో ఉండే విటమిన్ కె ఎముకలను బలంగా మార్చడంతోపాటు గాయాలు అయినప్పుడు రక్తం త్వరగా గడ్డకట్టేలా చేస్తుంది. దీంతో తీవ్ర రక్త స్రావం తగ్గుతుంది. ఇలా కాఫీలో నెయ్యి కలిపి తాగడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. అయితే కొందరికి ఈ కాంబినేషన్ పడకపోవచ్చు. ఇది అలర్జీలను కలిగించే అవకాశం ఉంటుంది. కనుక ఫుడ్ అలర్జీలు ఉన్నవారు డాక్టర్ సూచన మేరకు ఈ మిశ్రమాన్ని తీసుకోవాల్సి ఉంటుంది.

## ఇవి తింటున్నారా? మీ కిడ్నీలు జాగ్రత్త!

మన శరీరంలో ముఖ్యమైన అవయవాలు కిడ్నీలు. అటువంటి కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటేనే మనం ఏ పనైనా చేయగలుగుతాం. కిడ్నీల ఆరోగ్యం పైన ప్రతి ఒక్కరు దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. ఇక కిడ్నీల ఆరోగ్యం కోసం ఏం తినాలి? ఏం తినకూడదు? అనేది కూడా ప్రతి ఒక్కరికి తెలియాలి. ప్రస్తుతం మనం కిడ్నీలు ఆరోగ్యంగా ఉండాలంటే ఏం తినకూడదు అనే అంశాలను తెలుసుకుందాం. కిడ్నీల ఆరోగ్యం కోసం ఇవి తినొద్దు కిడ్నీలు ఆరోగ్యంగా ఉండాలని భావించేవారు ప్రతిరోజు మనం తీసుకునే ఆహారంలో కచ్చితంగా జాగ్రత్తలు పాటించాలి. ముఖ్యంగా కిడ్నీల ఆరోగ్యం కోసం ప్రాసెస్ చేసిన ఆహారాలను తినకుండా ఉండాలి. ప్రాసెస్ చేసిన ఆహారాలలో అధిక స్థాయిలో సోడియం ఉండడం వల్ల అవి తినడం వల్ల అవి మూత్రపిండాలపై అదనపు ఒత్తిడిని తీసుకువస్తాయి. కాబట్టి కిడ్నీల ఆరోగ్యం కోసం ప్రాసెస్ చేసిన మాంసాన్ని, ప్రాసెస్ చేసిన ఆహారాలను తినకుండా ఉండాలని సూచన. ఇవి తింటున్నారా.. కిడ్నీలకు డేంజర్ జాగ్రత్త అంతేకాదు కిడ్నీలు ఆరోగ్యంగా ఉండాలని భావించేవారు మయనీస్ కు దూరంగా ఉండాలి. చాలామంది సలాడ్లు, శాండ్విచ్ లలో మయనీస్ ను వాడుతూ ఉంటారు. మయనీస్ అధికంగా తీసుకోవడం వల్ల మూత్రపిండాల సమస్య వస్తుంది. చాలామంది బంగాళదుంపలతో చేసిన ఆహారాన్ని ఎక్కువగా తింటూ ఉంటారు. డీప్ ఫ్రై లు, ఫ్రెంచ్ ఫ్రైస్, చిప్స్ వంటి వాటిని ఎక్కువ తింటారు. ఇవి కిడ్నీల ఆరోగ్యాన్ని పాడు చేస్తాయి అధికంగా తీసుకోకుండా ఉంటే మంచిది. ఇవి తాగితే కిడ్నీల ఆరోగ్యం పాడవుతుంది



కొంతమంది సోడాలను ఎక్కువ తాగుతారు సోడా తాగడం ఆరోగ్యానికి ఏ రకంగాను మంచిది కాదు. సోడా లలో చెక్కర ఎక్కువగా ఉంటుంది. ఇవి తాగడం వల్ల మూత్రపిండాలు దెబ్బ తినే పరిస్థితి ఉంది. ఎక్కువగా చూడాలి తాగే వారిలో ఎముకలు బలహీనపడతాయి. ఇది మూత్రపిండాల వ్యాధికి కూడా దోహదం చేస్తుంది. కాబట్టి తాగకుండా ఉంటేనే మంచిది. మునక్కాయల ఆరోగ్య అద్భుతాలు చూస్తే వదిలిపెట్టరు! ఈ ఆహారాలను తినకండి ఇక మూత్రపిండాల ఆరోగ్యం కోసం ఉప్పు ఎక్కువగా ఉండే ఆహారాలను తినకూడదు. ఊరగాయలు, రెడీ టు ఈట్ మీల్స్ వంటి వాటిని తినకుండా ఉంటే మంచిది. ఇవి కిడ్నీల పైన ఒత్తిడి పెంచి అనవసరపు అనారోగ్యాలను కలిగిస్తాయి. కనుక కిడ్నీల ఆరోగ్యం కోసం పైన పేర్కొన్న ఆహారాలను తినకుండా జాగ్రత్తలు తీసుకోండి.

# మార్కెట్

## బీఎండబ్ల్యూ 2 సిరీస్ గ్రాన్ కూపే గరిష్ఠ ధర రూ.49 లక్షలు


న్యూఢిల్లీ : దేశీయ మార్కెట్లోకి మరో మాడల్‌ను అందుబాటులోకి బీఎండబ్ల్యూ తీసుకొచ్చింది. చెన్నై ప్లాంట్లో తయారైన బీఎండబ్ల్యూ 2 సిరీస్ గ్రాన్ కూపే దేశవ్యాప్తంగా ఉన్న డీలర్ల వద్ద ముందస్తు బుకింగ్ చేసుకోవాల్సి వుంటుందని సూచించింది. రెండు రకాల్లో లభించనున్న ఈ కారు ధర రూ.46.90 లక్షల నుంచి రూ.48.90 లక్షల లోపు లభించనున్నది. ఈ ధరలు న్యూఢిల్లీ షోరూంనకు సంబంధించినవి. ఈ కారుపై మూడేండ్లు లేదా 40 వేల కిలోమీటర్ల వరకు మెయింటెనెన్స్ వర్క్ ప్యాకేజీని అందిస్తున్నది.




## డిజిటల్‌లో చెల్లింపుల్లో దూసుకుపోతున్న భారత్..

### నెలలోనే 18.39 బిలియన్స్ లావాదేవీలు..!

డిజిటల్ చెల్లింపుల్లో భారత్ దూసుకుపోతున్నది. యూపీఐ పేమెంట్స్‌లో భారత్ ప్రపంచ అగ్రగామిగా నిలిచిందని అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ విడుదల చేసిన నివేదికలో పేర్కొంది. భారత్‌లో ప్రతినెలా రూ.1800 కోట్లకుపైగా యూపీఐ లావాదేవీలు జరుగుతున్నాయని పేర్కొంది. 'ది రైజ్ ఆఫ్ రిటైల్ డిజిటల్ పేమెంట్స్: ది ఇంపార్టెన్స్ ఆఫ్ ఇంటర్‌ఆపరబిలిటీ' పేరుతో ఐఎంఎఫ్ ఈ నివేదికను విడుదల చేసింది. యూపీఐ ద్వారా ఈ ఏడాది జూన్‌లో రూ.24.03 లక్షల కోట్ల సొత్తు ట్రాన్సాక్షన్స్ జరిగాయి. మొత్తం 18.39 బిలియన్ లావాదేవీలు నమోదైనట్లుగా నివేదిక పేర్కొంది. గతేడాది ఇదే నెలలో 13.88 బిలియన్ లావాదేవీలు జరగ్గా.. 32శాతం వృద్ధి నమోదైంది. ప్రస్తుతం 49.1 కోట్ల మంది సామాన్య ప్రజలు, 6.5 కోట్ల మంది వ్యాపారులు ఈ యూపీఐ సేవలను వినియోగిస్తున్నారు. 675 బ్యాంకులు యూపీఐతో కలిసి పని చేస్తున్నాయి. అయితే, మొత్తం డిజిటల్ చెల్లింపుల్లో 85శాతం యూపీఐ ద్వారా భారత్‌లో జరుగుతున్నాయి. రియల్ టైమ్ డిజిటల్ చెల్లింపుల్లో 50 శాతం ఒక్క భారతదేశంలోనే జరుగుతున్నాయి. ఈ




యూపీఐ సేవలు భారత్‌తో పాటు యూఏఈ, సింగపూర్, భూటాన్, నేపాల్, శ్రీలంక, ఫ్రాన్స్, మారిషస్ దేశాల్లోనూ కొనసాగుతున్నాయి. అయితే, బ్రిక్స్ సభ్యత్వ దేశాలకు యూపీఐని విస్తరించాలని రిజర్వ్ బ్యాంక్ యోచిస్తున్నది. సురక్షితమైన, వేగవంతమైన లావాదేవీలతో యూపీఐ చెల్లింపులు ప్రజల్లో భారీగా పెరిగింది. 2016లో నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రారంభించిన యూపీఐ సర్వీసులకు మంచి స్పందన లభిస్తున్నది. అప్పటి నుంచి ఏటా యూపీఐ లావాదేవీలు పెరుగుతూ వచ్చాయి. యూపీఐ ద్వారా ఎన్ని బ్యాంక్ అకౌంట్స్ ఉన్నా ఆయా అకౌంట్లను ఒకే మొబైల్ యాప్‌లో లింక్ చేసుకునేందుకు అవకాశం ఉంది. ఎవరు ఎవరికైనా డబ్బులు పంపడం, దుకాణంలో బిల్లులు చెల్లించేందుకు సైతం అవకాశం ఉన్నది.




## హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 1:1 బోనస్ షేరు

### రూ.5 ప్రత్యేక డివిడెండ్‌ను ప్రకటించిన బ్యాంక్

ముంబై : ప్రైవేట్ బ్యాంకింగ్ దిగ్గజం హెచ్‌డీఎఫ్‌సీ నిరాశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. జూన్‌తో ముగిసిన మూడు నెలల కాలానికిగాను బ్యాంక్ కన్సాలిడేటెడ్ నికర లాభం 1.31 శాతం తగ్గి రూ.16,258 కోట్లుగా నమోదైంది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో బ్యాంక్ రూ.16,475 కోట్ల లాభాన్ని గడించింది. సమీక్షకాలంలో బ్యాంక్ ఆదాయం రూ.83,701 కోట్ల నుంచి రూ.99,200 కోట్లకు ఎగబాకింది. మొండి బకాయిలను పూడ్చుకోవడానికి రూ.14,442 కోట్ల నిధులను వెచ్చించడంతో లాభాల్లో గండిపడిందని బ్యాంక్ వర్గాలు వెల్లడించాయి. బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తుల విలువ 1.33 శాతం నుంచి 1.4 శాతానికి పెరిగాయి. మరోవైపు, వాటాదారులకు బ్యాంక్ శుభవార్తను అందించింది. 1:1 బోనస్ షేరును ప్రకటించింది. ఆర్థిక ఫలితాల విడుదల సందర్భంగా శనివారం సమావేశమైన బ్యాంక్ బోర్డు ఈ నిర్ణయం తీసుకున్నది. దీంతోపాటు రూ.5 ప్రత్యేక డివిడెండ్ చెల్లింపులు జరపనున్నట్లు వెల్లడించింది.

# అధికారంలో ఉన్నా.. లేకున్నా టిడిపి ప్రజలపక్షం

## ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వం మాది

## ఇంటింటికి తెలుగుదేశంలో మంత్రి అచ్చన్నాయుడు



విశాఖపట్నం,జూలై21 : తెలుగుదేశం అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా నిరంతరం ప్రజల పక్షాన పనిచేస్తోందని మంత్రి అచ్చెన్నాయుడు చెప్పారు. టీడీపీ అధికారంలో ఉంటే ప్రజల కోసం పని చేస్తామని.. ప్రతిపక్షంలో ఉంటే సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడానికి పోరాడుతామని పేర్కొన్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై అచ్చెన్నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక దుర్మార్గుడైన జగన్మోహన్ రెడ్డి పాలనను ప్రజలు తిరస్కరించి కూటమి ప్రభుత్వానికి ప్రజలు విజయం అందించారని తెలిపారు. 2019లో 151 సీట్లు గెలవడంతో జగన్ ప్రభుత్వానికి అడ్డూ అదుపు లేకుండా పోయిందని ధ్వజమెత్తారు. జగన్ రెడ్డి ఇప్పటికైనా నీ పద్ధతి మార్చుకో అని వార్నింగ్ ఇచ్చారు. సోమవారం పెందుర్తి మండలం గుర్రంపాలెం గ్రామంలో పెందుర్తి ఇన్‌చార్జ్ గండి బాబ్జి ఆధ్వర్యంలో 'ఇంటింటికీ తెలుగుదేశం, సుపరిపాలనలో ముందడుగు' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి అచ్చెన్నాయుడు హాజరయ్యారు. గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పాలన ఎలా ఉంది..?, సంక్షేమ పథకాలు సరిగ్గా అందుతున్నాయా లేదా..? అని మంత్రి ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కార్యక్రమం 'సుపరిపాలనలో ముందడుగు' అని ఉద్ఘాటించారు. 2019 తర్వాత తెలుగుదేశం చాలా ఇబ్బందులకు గురైందని చెప్పుకొచ్చారు. ఒక సమయంలో టీ-డీపీ ఏమవుతుందోనని ఆవేదన చెందానని తెలిపారు. తెలుగుదేశం పార్టీ వైసీపీ పార్టీ లాగా గాలికి పుట్టలేదని.. ఎన్టీ రామారావు స్థాపించిన పార్టీ ఇదని ఉద్ఘాటించారు. 2019 తర్వాత ఏపీ పేరు చెబితే.. ఇతర రాష్ట్రాల వారు భయపడే పరిస్థితి ఉండేదని మంత్రి అచ్చెన్నాయుడు గుర్తుచేశారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు లాంటి ఒక అనుభవం ఉన్న ముఖ్యమంత్రి ఉండటం ఏపీ ప్రజలు చేసుకున్న అదృష్టమని అభివర్ణించారు. రాష్ట్రం వెంటిలేటర్‌పై ఉన్న సమయంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 200 అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభించామని చెప్పారు. చంద్రబాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం తల్లికి వందనంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి ఇచ్చి మాట నిలబెట్టుకున్నారని ఉద్ఘాటించారు. ఏపీలో 67 లక్షల మంది పిల్లలకు తల్లికి వందనం పథకం అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు మూడు వాయిదాల్లో రూ. 20000లు ఇస్తున్నామని చెప్పారు. ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తామని మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు.

# ఆధారాలతోనే ఎంపి మిధున్ రెడ్డి అరెస్ట్

## జిల్లాకో సైబర్ క్రైమ్ స్టేషన్ ఏర్పాటుకు చర్యలు

## లక్ష సిసి కెమరాలు ఏర్పాటు చేసే యోచన

## హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడి

శ్రీసత్యసాయి,జూలై21 : అవనీతిపై ఆధారాలు ఉంటేనే ఎవరినైనా అరెస్టు చేస్తారని హోం మంత్రి అనిత స్పష్టం చేశారు. ఎంపి మిధున్ రెడ్డి అరెస్ట్ విషయంలో అన్ని ఆధారలతోనే ముందుకు వెళ్లామని అన్నారు. సోమవారం ఆమె శ్రీసత్యసాయి జిల్లా మడకశిరలో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో వైసిపి ఎంపి మిథున్‌రెడ్డి అరెస్టు, రిమాండ్ గురించి మాట్లాడారు. ఏమైనా ఉంటే కోర్టులో తేల్చుకోవాలని చెప్పారు. కోర్టు రిమాండ్ విధించిందంటే మనం గౌరవించాలని అన్నారు. న్యాయస్థానానికి సరైన ఆధారాలు ఇవ్వకపోతే రిమాండ్‌కు ఇవ్వరు కదా అని అన్నారు. ప్రొసీజర్ యథావిధిగా సాగుతుందని స్పష్టం చేశారు. ప్రస్తుతం మూడు సైబర్ క్రైమ్ పోలీసు స్టేషన్లు పనిచేస్తున్నాయని చెప్పారు. జిల్లాకు ఒక సైబర్ క్రైమ్ పీఎస్ ఏర్పాటుకు సిఎం చంద్రబాబు ఆదేశాలిచ్చారని తెలిపారు. రాష్ట్రంలో లక్ష సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు వెల్లడించారు. ప్రతి నియోజకవర్గం, గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు-కు చర్యలు తీసుకుంటున్నట్లు- వివరించారు. ప్రతి పోలీసు స్టేషన్‌కు రెండు డ్రోన్లు ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని మంత్రి అనిత తెలిపారు. ఒక ఎంపీని అరెస్ట్ చేయాలంటే అన్ని ఆధారాలు ఉంటే తప్ప అరెస్టు చేయమన్నారు. పక్కా ఆధారాలతోనే ఎంపీ మిథున్ రెడ్డిని అరెస్ట్ చేశామన్నారు. అక్రమ అరెస్ట్ అంటే.. సీఎం చంద్రబాబును అరెస్ట్ చేసిందని ఆమె వ్యాఖ్యానించారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి సంబంధించి ఫైళ్ల దహనం కేసు, అటవీ భూముల్లో అక్రమ నిర్మాణాలపై కేసులో ఇంకా విచారణ కొనసాగు తూనే ఉందని.. ఇంకా ముగిసిపోలేదని ఆమె అన్నారు. గండికోటలో బాలిక హత్య కేసుకు సంబంధించి ఒకటి, రెండు రోజుల్లో నిందితుడి పై క్లారిటీ వస్తుందని హోం మంత్రి తెలిపారు. ఇక గుహ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ అని చెప్పి సాక్షి క్యాలెండర్ విడుదల చేసారు అన్నారు. అలాగే డిఫెన్స్ పరిశ్రమ మడకశిరలో రాబోతుందని ఆమె తెలిపారు. ఒక్క ఛాన్స్ అన్న పాపానికి 20 సంవత్సరాలు రాష్ట్రం వెనక్కి వెళ్లనుందని ఆమె గత ప్రభుత్వాన్ని ఉద్దేశించి మాట్లాడారు. నాడు- నేడు కార్యక్రమం అంతా పైన పటారం.. లోన లోటారంలా ఉందని ఆమె వ్యాఖ్యానించారు. ఆ కార్యక్రమంపై విచారణ చేస్తే అన్ని విషయాలు బయటకు వస్తాయని ఆమె అన్నారు. భార్యలు భర్తలను హత్య చేసే విషయంలో టీవీ సీరియల్స్ , సినిమాల ప్రభావం ఎక్కువగా ఉందని మాట్లాడారు. వీటిపైనా ఆలోచన చేయల్సి ఉందన్నారు.



# సిట్ విచారణకు మాజీమంత్రి నారాయణస్వామి గైర్హాజరు

## అనారోగ్యంతో రాలేక పోతున్నట్లు సమాచారం

విజయవాడ,జూలై21 : లిక్కర్ కేసులో సిట్ విచారణకు రాలేనని అధికారులకు మాజీ మంత్రి నారాయణస్వామి సమాచారమిచ్చారు. అనారోగ్యం, వ్యక్తిగత కారణాలతో రాలేకపోతున్నట్లు- ఆయన తెలిపారు. మూడు రోజుల క్రితమే ఆయనకు మద్యం కేసులో విచారణకు రావాలని సిట్ అధికారులు నోటీసులు ఇచ్చారు. ఈక్రమంలో సోమవారం ఉదయం 10 గంటలకు నారాయణస్వామి విజయవాడలోని కార్యాలయానికి రావాల్సి ఉంది. మద్యం కుంభకోణం కేసులో మాజీ ఎక్సైజ్ మంత్రి కె. నారాయణ స్వామికి మూడు రోజుల క్రితం స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ నోటీసులు జారీ చేసింది. సోమవారంఉదయం 10 గంటలకు సిట్ కార్యాలయంలో విచారణకు హాజరు కావాల్సిందిగా నోటీసుల్లో పేర్కొంది. అయితే, అనారోగ్యం, వ్యక్తిగత కారణాల వల్ల విచారణకు రాలేకపోతున్నానని మాజీ మంత్రి నారాయణ స్వామి సిట్ అధికారులకు సమాచారం అందజేశారు. వాస్తవానికి సోమవారం మాజీ మంత్రి నారాయణస్వామి సిట్ కార్యాలయానికి హాజరు కావాల్సి ఉంది. కానీ, అనూహ్యంగా ఆయన విచారణకు రానని సిట్ అధికారులకు సమాచారమిచ్చారు. మంత్రిగా తన ప్రమేయం లేకుండానే నూతన మద్యం పాలసీని రూపొందించినట్లు- సిట్ అధికారులు భావిస్తున్నారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆయన పాత్ర ఏమీ లేదని దర్యాప్తులో తేలడమే కారణం. అందుకే మద్యం కుంభకోణం కేసులో సాక్షిగా స్టేట్ మెంట్ ఇవ్వాలని మాజీ మంత్రి కె.నారాయణ స్వామికి సిట్ నోటీ-సులు జారీ చేసింది. లిక్కర్ స్కాం కేసు దర్యాప్తు ముమ్మరంగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ భారీ కుంభకోణంలో 49 మందిని నిందితులుగా చేర్చారు. ఈ కేసులో రాజ్ కసిరెడ్డి(ఎ1) ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. తాజాగా వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి (ఎ4)ని అరెస్టు చేసిన విషయం విదితమే. ఈ కేసులో పలువురు కీలక నిందితులపై విచారణ కొనసాగుతోంది. నూతన మద్యం పాలసీ పేరుతో గత జగన్ ప్రభుత్వం సుమారు రూ.3500 కోట్ల వరకూ కొల్లగొట్టినట్లు సిట్ అంచనా వేస్తోంది. ప్రతి నెలా రాజ్ కసిరెడ్డి రూ.50-60 కోట్ల వరకూ వసూలు ఎంపీ మిథున్ రెడ్డి, నాటి వైకాపా నేత విజయసాయిరెడ్డి (ఆ5), జగన్ సతీమణి, భారతి సిమెంట్స్ డైరెక్టర్ ఆర్థిక వ్యవహారాలు చూసే గోవిందప్ప బాలాజీకి (ఆ33) అందజేసేవాడని వెల్లడించింది. మొత్తంగా ఈ కేసులో జగన్ మోహన్‌రెడ్డి అంతిమ లబ్దిదారుగా ఉన్నాడని సిట్ ఆదివారం విడుదల చేసిన 305 పేజీల ప్రాథమిక అభియోగపత్రంలో పేర్కొంది. త్వరలోనే సిట్ ఈ కేసుకు సంబంధించిన బ్యాంకు లావాదేవీలు, స్టేట్‌మెంట్లు-, ఫోరెన్సిక్ రిపోర్ట్‌లు కోర్టుకు సమర్పించేందుకు సన్నాహాలు చేస్తోంది.

# పీఎమ్‌ఎస్‌హెచ్‌ఆర్‌ఐ పథకం 953 పాఠశాలల ఎంపిక

## జాబితాలో ఎన్టీఆర్ జిల్లాలో 29 పాఠశాలలు

## విజయవాడ ఎంపి కేశినేని చిన్ని ప్రశ్నకు మంత్రి జయంత్ సమాధానం

న్యూఢిల్లీ,జూలై21 : ప్రధాన మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా పీఎమ్ఎస్‌హెచ్‌ఆర్‌ఐ పథకం కింద ఆంధ్రప్రదేశ్‌లో మరిన్ని పాఠశాలలు చేర్చే అవకాశముందని కేంద్ర విద్యా శాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి వెల్లడించారు. ఈ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 953 పాఠశాలలను ఎంపిక చేసినట్లు- వివరించారు. ఆ జాబితాలో ఎన్టీఆర్ జిల్లాలో 29 పాఠశాలలు ఉన్నాయని తెలిపారు. అందుకోసం రూ. 1620.6 లక్షలు వినియోగిస్తామన్నారు. ఛాలెంజింగ్ మెథడ్‌లో భాగంగా ఏడు దశల్లో 935 పాఠశాలలు ఎంపిక చేసినట్లు- కేంద్ర మంత్రి జయంత్ చౌదరి చెప్పారు. రాష్ట్రంలో పీఎమ్ఎస్ఆర్ఐ పథకం కింద జిల్లాల వారీగా అభివృద్ధి కోసం ఎంపిక చేసిన పాఠశాలల సంఖ్య, నిర్మించాల్సిన సదుపాయాలు, నిధుల కేటాయింపుతోపాటు- ఈ పథకంలో మరిన్ని పాఠశాలలు చేర్చే అవకాశం ఉందా? అనే అంశాలు తెలియజేయాలంటూ విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ లోక్‌సభలో అడిగిన ప్రశ్నలకు కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి రాత పూర్వకంగా సమాధానమిచ్చారు. ఈ పాఠశాలలు.. విద్యార్థులకు కేవలం పాఠాలు బోధించడం మాత్రమే కాకుండా సమగ్ర వ్యక్తిత్వ అభివృద్ధితో పాటు- నైపుణ్యాలను పెంపొందించేందుకు కృషి చేస్తాయని స్పష్టం చేశారు. ఈ పాఠశాలల్లో స్మార్ట్ క్లాస్ రూములు, సైన్స్ ల్యాబ్స్, డిజిటల్ లైబ్రరీలు, ఎల్.ఈ.డి లైటింగ్, ఔషధ తోటలు, గ్రీన్ కంపోస్టింగ్ యూనిట్లు- ఏర్పాటు- చేయడం ద్వారా విద్యార్థులకు ఆధునిక విద్యను అందించేందుకు చర్యలు చేపట్టినట్లు- వివరించారు. పారదర్శక పోటీ- పద్ధతిలో ఈ పాఠశాలల ఎంపిక జరిగినట్లు- తెలిపారు. ఈ పాఠశాలలకు అవసరమైన సదుపాయాలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు సమర్పిస్తుందని.. ఆ ప్రతిపాదనలను ప్రాజెక్ట్ అప్రూవల్ బోర్డు ఆమోదిస్తుందన్నారు.

# ఎపిలో నాలుగు రోజులపాటు భారీ వర్షాలు

## హెచ్చరించిన వాతావరణ శాఖ

## వర్షాలతో రైతుల్లో చిగురించిన ఆశలు

విశాఖపట్నం,జూలై21 : ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా రాబోయే నాలుగు రోజులపాటు- పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనంతోపాటు ద్రోణి ప్రభావం కొనసాగుతోందని, దీని వల్ల భారీ వానలు పడే అవకాశం ఉందని విశాఖ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. ఆదివారం వరకూ ఉన్న ఉపరితల ఆవర్తనం దక్షిణ ఒడిశా పరిసర ప్రాంతాల్లో సముద్ర మట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తులో విస్తరించి నైరుతి దిశగా ప్రయాణిస్తోందని వెల్లడించారు. కర్ణాటక నుంచి దక్షిణ ఆంధప్రదేశ్ వరకూ ద్రోణి ప్రభావం కొనసాగుతోందని చెప్పుకొచ్చారు. ఏపీలోని కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే జులై 24వ తేదీన ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావణ శాఖ అధికారులు వెల్లడించారు. అలాగే కాకినాడ, ఈస్ట్ గోదావరి, కోనసీమ, వెస్ట్ గోదావరి, ఏలూరు, కృష్ణా, అల్లూరి, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లోనూ వానలు పడతాయని చెప్పారు. దక్షిణ కోస్తా తీరం వెంబడి బలమైన గాలులు ఉంటాయని.. మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. ఇదిలావుంటే రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తుండటంతో ఖరీఫ్ పంటలు ఊపిరి పోసుకుంటున్నాయి. నైరుతి రుతుపవనాలు వచ్చాక.. జూన్‌లో తొలకరి వర్షాలకు చాలా మంది రైతులు విత్తనాలు నాటారు. ఇప్పటి వరకు 10లక్షల హెక్టార్లలో వివిధ పంటలు సాగులోకి వచ్చాయి. కానీ మొన్నటి దాకా రుతుపవనాలు మందగించడంతో మెట్ట పంటలకు నీటి తడులు అందక పైర్లు ఎండుముఖం పట్టి రైతులు సతమతమవుతున్నారు. ఈ తరుణంలో ఉపరితల ద్రోణి, ఆవర్తనాల ప్రభావంతో రుతుపవనాల్లో కదలిక వచ్చి.. గత నాలుగైదు రోజులుగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, అక్కడక్కడ భారీవర్షాలు పడుతున్నాయి. దీంతో పైర్లన్నీ జీవం



పోసుకునేందుకు అవకాశం ఏర్పడింది. ముఖ్యంగా పత్తి, వేరుశనగ, కంది, మినుము, పెసర, చిరుధాన్యాల పంటలకు ఈ వర్షాలు మేలు చేస్తాయని రైతులు చెప్తున్నారు. చాలా రోజుల తర్వాత వర్షాలు పడటంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ సీజన్‌లో సాగు చేయాల్సిన మిగిలిన విస్తీర్ణంలో పంటలు వేసేందుకు రైతులు సిద్ధమవుతున్నారు. ఎగువ రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసి, రాష్ట్రంలోని జలాశయాలకు నీరు చేరడంతో కృష్ణా, గోదావరి డెల్టాలోని ఆయకట్టుకు ఇరిగేషన్‌శాఖ కాలువల ద్వారా నీరు విడుదల చేసింది. దీంతో వరి సాగు ముమ్మరంగా జరుగుతోంది.

# అజ్ఞాతంలోకి మాజీమంత్రి పేర్నినాని

## పోలీసుల ముమ్మర గాలింపు

అమరావతి,జూలై21 : హైకోర్టులోనూ ముందస్తు బెయిల్ కోసం ప్రయత్నించినా చుక్కెదురు కావడంతో పేర్ని నాని ప్రస్తుతం అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ఆయన కోసం గాలిస్తున్న ప్రత్యేక పోలీసు బృందాలు గాలిస్తున్నాయి. రప్పా.. రప్పా.. అంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన పేర్ని నానిపై కృష్ణా జిల్లా పామర్రు పీఎస్ లో టీ-డీపీ నేతలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వివిధ పోలీస్టేషన్లలో ఆయనపై కేసులు నమోదయ్యాయి. దీంతో ఆయన ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు. ఈ నెల 8న పామర్రులో మాజీ మంత్రి, వైసీపీ నేత పేర్ని నాని రప్పా రప్పా అంటూ కొట్టిన డైలాగులు ఇంకా ఆయనను వెంటాడుతూనే ఉన్నాయి. ఓ కల్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. రప్పా రప్పా అని చెప్పడం కాదు.. రాత్రికి రాత్రి చేసేయాలంటూ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. పామర్రు కేసును కొట్టివేయాలంటూ రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. అయితే, హైకోర్టు పేర్ని నాని విజ్ఞప్తిని తోసిపుచ్చుతూ తదుపరి విచారణను ఈ నెల 22కు వాయిదా వేసింది. అరెస్టు నుంచి ముందస్తు రక్షణ దక్కలేదని ఖంగుతిన్న పేర్ని నాని సైలెంట్‌గా అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు. ఈనెల 22న హైకోర్టు విచారణ తరువాత పేర్ని నాని వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాల సమాచారం.

# వివేకా హత్య కేసులో విచారణ

## సిబిఐ అభిప్రాయం కోరిన సుప్రీం

న్యూఢిల్లీ,జూలై21 : మాజీ మంత్రి వివేకా హత్య కేసు నిందితుల బెయిల్ రద్దు పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఈ కేసులో మూడు అంశాలపై సీబీఐ అభిప్రాయాన్ని సుప్రీం ధర్మాసనం కోరింది. తెలంగాణ హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సీబీఐ, సునీత సవాల్ చేశారు.సీబీఐ అభిప్రాయం చెప్పాక అవినాష్ రెడ్డి బెయిల్ రద్దుపై విచారిస్తామని పేర్కొంది. తదుపరి విచారణను సుప్రీంకోర్టు వాయిదా వేసింది. తదుపరి దర్యాప్తు అవసరమని సీబీఐ భావిస్తుందా? లేదా? కోర్టుకు చెప్పాలని ధర్మాసనం ఆదేశించింది. ఏపీ ప్రభుత్వం కడప సెషన్స్ కోర్టులో వేసిన క్లోజర్ రిపోర్టుపైనా సీబీఐ అభిప్రాయాన్ని సుప్రీం ధర్మాసనం కోరింది. కేసు ట్రయల్, తదుపరి దర్యాప్తు ఏక కాలంలో కొనసాగించే అవకాశం ఉందా? అని సీబీఐ అభిప్రాయాన్ని న్యాయస్థానం అడిగింది. ఈ కేసులో నిందితులుగా ఉన్న అవినాష్ రెడ్డి సహా పలువురి బెయిల్ రద్దు కోరుతూ సుప్రీంకోర్టులో వివేకా కుమార్తె సునీత, సీబీఐ పిటిషన్ దాఖలు చేశారు. అవినాష్ రెడ్డితో పాటు- పలువురు నిందితులకు గతంలో తెలంగాణ హైకోర్టు బెయిల్ ఇచ్చింది.

# గడికోట బాలిక హత్యకేసును ఛేదించిన పోలీసులు

## ప్రేమకారణంగా సోదరులే హత్యకు పాల్పడినట్లు గుర్తింపు

కడప,జూలై21 : జిల్లాలోని గండికోటలో మైనర్ బాలిక హత్య కేసును పోలీసులు ఛేదించారు. హత్య జరిగి వారం రోజులు అవుతోంది. పోలీసులు అన్ని కోణాల్లో విచారణ చేపట్టి కేసును కొలిక్కి తెచ్చారు. బాలిక హత్య కేసులో సంచలన విషయాలు వెలుగుచూశాయి. బాలిక సోదరులే హంతుకులని నిర్ధారించారు. ప్రేమ వ్యవహారం.. కుటుంబ పరవువుతీస్తోందనే బాలికను ఆమె అన్నలు హతమార్చినట్లు- తెలిపారు. బాలిక, బాలిక లవర్ లోకేష్ వేర్వేరు కులాలు కావడం.. ఆస్థిపాస్తుల్లోనూ తమతో సరితూగరనే భావనలో బాలిక బంధువులు ఉండడం.. ఇవే హత్యకు కారణంగా భావిస్తున్నారు. సెల్ ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా నిందితులను గుర్తించారు పోలీసులు.. ఇన్‌స్టాగ్రాం చాటింగ్ లోనూ హత్య వ్యవహారాన్ని గుర్తించారు. మరిన్ని సాంకేతిక ఆధారాలకోసం దర్యాప్తు కొనసాగుతున్నట్లు- తెలిపారు. వారం రోజుల కిందట గండికోటలో మైనర్ బాలిక వైష్ణవి శవంగా కనిపించిన విషయం తెలిసిందే. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని ముందు ప్రియుడిని అనుమానించి విచారించారు. తర్వాత ప్రియుడి పాత్ర లేదని గుర్తించారు. అన్ని కోణాల్లో దర్యాప్తు చేయగా అసలు నిందితులు దొరికిపోయారు.

# స్మార్ట్ మీటర్ల బిగింపు దుష్ప్రచారం: గొట్టిపాటి

ఒంగోలు,జూలై21 : వైకాపా హయాంలో నాసిరకం మద్యం తయారు చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడిన అందరికీ శిక్ష పడుతుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మద్యం కుంభకోణం కేసులో చట్టం తన పని తాను చేస్తోందని చెప్పారు. వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగించడం లేదని మంత్రి స్పష్టం చేశారు. రైతుల వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగించబోమని గతంలో చెప్పాం. వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగించడం లేదు. ఎక్కువ విద్యుత్ బిల్లులు వస్తున్నాయని వైకాపా నేతలు దుష్ప్రచారం చేస్తున్నారు. వైకాపా హయాంలో 9 సార్లు విద్యుత్ బిల్లులు పెంచారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా 'తల్లికి వందనం' ద్వారా రూ.10వేల కోట్లు- అందజేశాం. విద్యార్థులకు కావాల్సిన వస్తువులన్నీ మంచి క్వాలిటీ-తో ఇచ్చాం. రాజకీయ నాయకుల ఫొటోలు వేయకుండా విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేశాం. కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది.' అని గొట్టిపాటి రవికుమార్ తెలిపారు.






## లక్కీ భాస్కర్ అనుకున్న విజయం సాధించలేదు

### నిర్మాత నాగవంశీ వెల్లడి

విజయ్ దేవరకొండ ప్రధాన పాత్రలో నటించిన 'కింగ్‌డమ్' సినిమా జూలై 31న విడుదల కానుంది. ఈ చిత్రాన్ని గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మించారు. ప్రస్తుతం ప్రమోషన్లలో బిజీగా ఉన్న నిర్మాత నాగవంశీ, తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన గత చిత్రాల ఫ్లాప్‌ల గురించి ఓపెన్ అయ్యారు. నాగ వంశీ మాట్లాడుతూ.. ' 'లక్కీ భాస్కర్' సినిమాకు నేను ఊహించినంత వసూళ్లు రాలేదు. అలాగే 'గుంటూరు కారం'పై వచ్చిన ట్రోలింగ్ నాకు ఇంకా అర్థం కావడం లేదు. కానీ నేను తెలిసి చేసిన తప్పు 'రణరంగం'. శర్వానంద్ లవర్ బాయ్ ఇమేజ్ ఉన్న సమయంలో వయసున్న పాత్ర చేయించడం అంత మంచిదేం కాదు అని బాబాయ్ గారు హెచ్చరించారు. అయినా మేము కొత్తగా ప్రయత్నించాలనుకున్నాం. అది వర్కౌట్ కాలేదు. కానీ అది పూర్తిగా ఫెయిల్ అయింది. బహుశా ఆ పాత్రను రవితేజ వంటి వాళ్లు చేసిన, హిట్ అయ్యేదేమో. అలాగే 'ఆదికేశవ' సినిమా విషయంలో కూడా పెద్ద తప్పు చేశా. రిపేర్ చేయాలని ప్రయత్నించిన కుదర్లేదు. ఈ రెండు సినిమాలు నా కెరీర్‌లో చాలా ఖరీదైన తప్పులుగా మిగిలిపోయాయి' అని ఆయన గుర్తు చేసుకున్నారు. తన తప్పులను నిస్సందేహంగా అంగీకరించి, తద్వారా భవిష్యత్తులో మంచి నిర్ణయాలు తీసుకోవాలన్న ప్రయత్నం చేస్తున్న నాగవంశీ మాటలు ఇప్పుడు ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారాయి. అభిమానులు, సినీ వర్గాలు ఆయన నిజాయతీని మెచ్చుకుంటు-న్నారు.



## కోట మృతి సినీరంగానికి తీరని లోటు

### కుటుంబ సభ్యులను పరామర్శించిన మోహన్ బాబు

ఇటీవల కోట శ్రీనివాసరావు అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఆయన మరణవార్త విని తీవ్ర దిగ్భ్రాం÷-రతికి గురయ్యానని నటు-డు మంచు మోహన్‌బాబు తెలిపారు. తన బ్యానర్‌లో వచ్చిన చాలా సినిమాల్లో కోటతో కలిసి నటించానన్నారు. ఆయన విలన్‌గా, కామెడియన్‌గా ఏ డైలాగ్ అయినా అవలీలగా చెప్పే గొప్ప నటు-డు కోట అని మంచు మోహన్‌బాబు అన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలిగించాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నట్లు- చెప్పారు. అప్పటి, ఇప్పటి హీరోలతో కలిసి పని చేసిన కోట శ్రీనివాసరావు మరణం సినీ పరిశ్రమని విషాదంలో ముంచెత్తింది. ఇక కోట మృతి చెందిన సమయంలో చాలా మంది ప్రముఖులు ఆయన భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. అయితే ఆ రోజు మోహన్ బాబు రాలేదు. ఈ సందర్భంగా సోమవారం కోట కుటుంబాన్ని పరామర్శించారు మంచు మోహన్ బాబు. ఈ సందర్భంగా ఆయన కోటతో తన సన్నిహిత అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. కోట శ్రీనివాసరావు మా కుటుంబానికి అత్యంత ఆప్తులు. ఆయన మరణం నాకు వ్యక్తిగతంగా, మా కుటుంబానికి, అలాగే తెలుగు సినీ పరిశ్రమకు తీరనిలోటు- అని మోహన్ బాబు ఎమోషనల్‌గా మాట్లాడారు. ఆయన మరణించిన రోజు తాను హైదరాబాద్‌లో లేకపోవడం బాధాకరమని, ఆ వార్త తనను ఎంతో కలచివేసిందని చెప్పారు. కోట శ్రీనివాసరావు లేని లోటు- తీర్చలేనిది. ఆయన నటన, సంభాషణల శైలి తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందని మోహన్ బాబు భావోద్వేగంగా మాట్లాడారు.

## పెద్ది మూవీ కోసం రామ్ చరణ్ కసరత్తులు

రామ్‌చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'పెద్ది' సినిమా కోసం అభిమానులతో పాటు సినీ ప్రియులంతా ఎదురుచూస్తున్నారు. ఇందులో చరణ్ డిఫరెంట్ లుక్‌లో కనిపించనున్నారు. ఇప్పటికే రిలీజైన పోస్టర్స్ అందరినీ ఆకట్టుకున్నాయి. తాజాగా ఈ సినిమా కోసం తాను వర్క్‌వుట్స్ చేస్తున్నట్లు- తెలుపుతూ రామ్ చరణ్ ఓ ఫొటో షేర్ చేశారు. ప్రస్తుతం అది వైరల్ అవుతోంది. జిమ్‌లో వర్క్‌వుట్స్ చేస్తోన్న ఫొటోను షేర్ చేసిన ఆయన ..'పెద్ది కోసం మారుతున్నాను ఇలా.. దృఢమైన సంకల్పం.. గొప్ప ఆనందం' అనే క్యాప్షన్ పెట్టారు. దీంతో ఆయన న్యూలుక్ ఫొటోను అభిమానులు షేర్ చేస్తున్నారు. ఇప్పటికే ఈ 'పెద్ది' గ్లింప్స్‌లోని కొన్ని సన్నివేశాలతోనే పాన్ ఇండియా స్థాయిలో సినిమాపై ప్రత్యేకమైన ఉత్సుకతని రేకెత్తించింది చిత్రబృందం. అందుకు దీటు-గానే బుచ్చిబాబు సినిమాని రూపొందిస్తున్నారు. తాజాగా చెర్రీ లుక్‌తో ఆ అంచనాలు మరింత పెరిగాయి.






## కోహినూర్ వజ్రం చుట్టూ తిరిగే కథ


### నటుడు పవన్ కళ్యాణ్ వెల్లడి

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులతో పాటు- సినీ ప్రియులంతా ఎంతగానో ఎదురుచూస్తున్న చిత్రం 'హరి హర వీరమల్లు'. ధర్మం కోసం పోరాడే యోధుడి పాత్రలో పవన్ కళ్యాణ్ కనువిందు చేయనున్నారు. ఈ పీరియాడికల్ డ్రామాకు ఎ.ఎం. జ్యోతి కృష్ణ, క్రిష్ జాగర్లమూడి దర్శకులు. నిధి అగర్వాల్, బాబీ డియోల్ ముఖ్య పాత్రలు పోషించారు. జూలై 24న విడుదల కానున్న 'హరి హర వీరమల్లు' సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. తాజాగా చిత్రం బృందం ఘనంగా పాత్రికేయుల సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ ' సినిమా గురించి క్లుప్తంగా చెప్పాలంటే 'కృష్ణా నది తీరంలో కొల్లూరులో దొరికిన కోహినూర్ వజ్రం హైదరాబాద్ సుల్తాన్ల దగ్గరకు ఎలా వచ్చింది? ఆ తర్వాత ప్రయాణం ఎలా జరిగింది? ఈ నేపథ్యంలో జరిగే కథ ఇది. దీనికి పునాది వేసింది క్రిష్ జాగర్లమూడి. ఒక మంచి కాన్సెప్ట్ తో వచ్చారు. ఆయన, రత్నం వచ్చి ఈ కథ చెప్పినప్పుడు నచ్చి వెంటనే ఓకే చేశాను. అయితే కరోనా అనేది సినిమాపై తీవ్ర ప్రభావం చూపించింది. నేను ఎ.ఎం. రత్నంని దగ్గరనుండి చూశాను. ఒకప్పుడు ఆయన వెంట నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు, హీరోలు, దర్శకులు తిరిగేవారు. ఖుషి సినిమా సమయంలో మాకు ఒక నెల ముందే ప్రీ ప్రొడక్షన్ అయిపోయింది. మాకు అంత సౌకర్యాన్ని ఇచ్చారు. అలాంటి వ్యక్తి నలిగిపోతుంటే నాకు బాధేసింది. ఇది డబ్బు గురించో, విజయం గురించో కాదు మన వాళ్ళ కోసం, సినీ పరిశ్రమ కోసం నమ్మి నిలబడటం. కొన్ని కారణాల వల్ల క్రిష్ గారు ఈ సినిమా పూర్తి చేయలేకపోయినప్పటికీ ఒక మంచి కాన్సెప్ట్ తో ఈ సినిమాకి పునాది వేసిన ఆయనకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు' అని అన్నారు.

## మండుటెండల్లో 53రోజులు క్లైమాక్స్ షూటింగ్

మెగా సూర్య ప్రొడక్షన్ బ్యానర్‌పై ఏఎం రత్నం నిర్మాణంలో తెరకెక్కిన పీరియాడికల్ యాక్షన్ మూవీ 'హరిహర వీరమల్లు' చిత్రం జులై 24న విడుదల కానున్నది. ఐదేళ్లుగా షూటింగ్ జరుపుకుంది. ఇక సినిమా రిలీజ్ అవుతున్న నేపథ్యంలో హీరోయిన్ నిధి అగర్వాల్ , నిర్మాత ఏఎం రత్నం వరుస ప్రమోషన్లు చేసారు. అయితే తనకెంతో ఇష్టమైన నిర్మాత ఏఎం రత్నం కోసం పవన్ కళ్యాణ్ తన పాత పంథాని పక్కన పెట్టుకుని చాన్నాళ్ల తర్వాత మీడియా ముందుకు రావడం విశేషం. ప్రెస్‌మీట్‌లో తన మనసులోని భావాలను పంచుకున్నారు. హరిహర వీరమల్లు సినిమాకు సంబంధించిన అనేక అంశాలను ప్రస్తావించిన ఆయన, ఈ ప్రాజెక్ట్ పట్ల తన కమిట్‌మెంట్, ఇండస్ట్రీపై తన ప్రేమను మరోసారి చాటారు. సినిమా బతకాలి' అన్న ఒక్క ఉద్దేశంతోనే ఈ ప్రెస్‌మీట్ ఏర్పాటు- చేశానని పవన్ స్పష్టం చేశారు. ప్రీ-రిలీజ్ తర్వాత ఈ అవకాశం దక్కుతుందో లేదో తెలియక, తన మనసులోని భావాలను పంచుకోవాలని అనిపించిందన్నారు. ఈ సినిమా ఎంతో క్లిష్ట పరిస్థితుల్లో సాగిందని పవన్ తెలిపారు. కరోనా విజృంభించిన సమయంలో, షూటింగ్ స్తంభించడంతో పాటు- పలు సాంకేతిక, ఆర్థిక సమస్యలు ఎదురయ్యాయన్నారు. దర్శకుడు క్రిష్, రచయిత సాయిమాధవ్ బుర్రా తపన చూసి, రాజకీయాల్లో బిజీగా ఉన్నప్పటికీ, సినిమా పూర్తి చేయాలని నిర్ణయించుకున్నానన్నారు. మండుటెండల్లో 57 రోజులు క్లైమామామాక్స్ షూట్ చేశాం. చాలా కాలం తర్వాత మళ్లీ మార్షల్ ఆర్ట్స్ ప్రాక్టీస్ చేశా. ఈ సినిమా -ల్గ÷కె-మాక్స్ సీన్లు అందరికీ ప్రేరణ కలిగిస్తాయి అని పవన్ చెప్పుకొచ్చారు. ఈ సినిమా కోసం నిర్మాత ఎదుర్కొన్న కష్టాలను చూసి, తన వంతు బాధ్యతగా ఈ సినిమాను చేయాలని భావించానని పవన్ తెలిపారు. నిర్మాత కనుమరుగు కాకూడదు అనే ఉద్దేశంతో నాపై నాకున్న గౌరవంతో, ఇండస్ట్రీపై ప్రేమతో ఈ సినిమాను చేశా అన్నారు. మూవీకి కీరవాణిగారి సంగీతమే ప్రాణం పోసింది,' అంటూ పవన్ కృతజ్ఞతలు తెలిపారు. నన్ను చాలా మంది విమర్శిస్తున్నారు. కానీ నన్ను అన్నం పెట్టిన ఇండస్ట్రీని మర్చిపోలేను. సినిమాపై గౌరవం గల వ్యక్తిగా, ఈ సినిమా కోసం మీ ముందుకు వచ్చాను అని పవన్ కళ్యాణ్ భావోద్వేగంగా చెప్పారు. ఇక నిధి ఈ సినిమా కోసం పడ్డ కష్టం చూసి నాకే సిగ్గుగా అనిపించిందని పవన్ అన్నారు.



## వీరమల్లు మూవీ కోసం చాలా కష్టపడ్డాం

### మీడియా సమావేశంలో పవన్ కళ్యాణ్ వెల్లడి

పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ ఫిల్మ్ 'హరి హర వీరమల్లు' మూవీ జులై 24న పాన్‌ఇండియా స్థాయిలో విడుదల కానుంది. ఈసందర్భంగా టీమ్ స్పెషల్ ప్రెస్‌మీట్ నిర్వహించింది. ఇందులో పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. పోడియం లేకుండా మాట్లాడటం కష్టంగా ఉందని నవ్వుతూ పవన్ తన స్పీచ్‌ను ప్రారంభించారు. నా జీవితంలో సినిమాపరంగా మీడియాతో మాట్లాడడం ఇదే తొలిసారి. సినిమాను ఎలా ప్రమోట్ చేసుకోవాలో నాకు తెలియదు. దీనికోసం ఇంత కష్టపడ్డాం అని చెప్పడం నాకు మొహమాటంగా ఉంటుంది. నేను ఇండస్ట్రీకి వచ్చిన కొత్తలో నా ఫొటోలు కూడా పేపర్లో వేయలేదు. దీంతో పబ్లిసిటీ లేకుండానే నా సినిమాలు రిలీజ్ అయ్యాయి. సినిమా గురించి నాకు ఏం మాట్లాడాలో తెలియదు. . సినిమాను తెరకెక్కించాలంటే ఎన్నో యుద్ధాలు చేయాలి. మన చిత్ర పరిశ్రమని పాన్‌ఇండియా స్థాయికి తీసుకువెళ్లిన వ్యక్తి రత్నం. ఈ సినిమా చాలా ఒడుదొడుకులు ఎదుర్కొంది. నేను పాలిటిక్స్‌కు వెళ్లిపోయిన తర్వాత సినిమాకు -టైం ఇవ్వలేకపోయాను. అయినప్పటికీ నా బెస్ట్ ఇచ్చాను. గతంలో నేను నేర్చుకున్న మార్షల్‌ఆర్ట్స్ ఈ సినిమాకు ఎంతో పనికి వచ్చిందని పవన్ వివరించారు. ఈ సినిమాకు క్లైమాక్స్ ఆయువుపట్టు-. కోహినూర్ వజ్రం చుట్టూ కథ తిరుగుతుంది. క్రిష్ చాలా మంచి కాన్సెప్ట్‌తో ముందుకు వచ్చారు. ఆయనకు మా టీమ్ అందరి తరఫున కృతజ్ఞతలు. ఒక్కోసారి ఇండస్ట్రీ చాలా కఠినంగా ఉంటుంది. రత్నం ఎంతో ముందుచూపు ఉన్న నిర్మాత. ఆయన ఈ సినిమా కోసం ఎంతో నలిగిపోయారు. ఈ సినిమా పూర్తవుతుందా, లేదా? అని అనుకున్నప్పుడు దీనికి కీరవాణి ప్రాణం పోశారు. ఒక్కోసారి డబ్బులు, సక్సెస్ కోసం కాదు ఇండస్ట్రీ బాగుకోరే వ్యక్తుల వెంట నిలవడం ఎంతో ముఖ్యం. అందుకే ప్రత్యర్థులు తిడుతున్నా ఈ మీటింగ్‌కు వచ్చాను. ఫిల్మ్‌డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు ఛైర్మన్‌గా రత్నం పేరును ప్రతిపాదించాను. నాకు సినిమా అన్నం పెట్టింది. సినిమా అంటే నాకు ప్రాణవాయువుతో సమానం అని పవన్ తెలిపారు. మన ప్రభుత్వం చిత్రపరిశ్రమను ఎంతో ఆదరిస్తోంది. అందుకే ఈ సినిమా ప్రచారంలో భాగం కావాలని వచ్చాను.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com